# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

శుక్రవారం 18-4-2025

పేజీలు: 21


## అవిశ్వాసంపై ఏర్పాట్లు



**విశాఖపట్నం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** జీవీఎంసీ మేయర్‌పై శనివారం ప్రతిపాదించనున్న అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నిర్వహించుచున్న కార్పొరేషన్ సమావేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులకు తగు సూచనలపై విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం జీవీఎంసీ అధికారులతో జీవీఎంసీ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై శనివారం జరగనున్న జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నియమించబడిన అధికారులు. ఐడెంటిఫికేషన్ అధికారులకు విశాఖ జిల్లా కలెక్టర్ సంబంధించిన సూచనలను చేశారు. కౌన్సిల్ సమావేశానికి హాజరవుతున్న ఎక్స్ అఫీషియో మెంబర్, వార్డు మెంబర్లకు కౌన్సిల్ హాల్ ప్రాగణంలోనికి ప్రవేశించిన తరువాత తమ తమ మొబైల్ ఫోన్‌లను ఫ్లైట్ మోడ్‌లో పెట్టుకోవలసినదిగా (తరువాయి 2వ పేజీలో)



## 'మహా' ఉత్కంఠ

- వేసవి వేడికి మించి హీటెక్కిస్తున్న 'గ్రేటర్' రాజకీయం
- కూటమి వ్యూహాలు తిప్పికొట్టేందుకు వైసీపీ ప్రతివ్యూహం
- తమ పార్టీకి చెందిన 58 మంది కార్పొరేటర్లపై విప్ అస్త్రం
- పార్టీ నుంచి వెళ్లిన ముగ్గురు సభ్యులతో తెర వెనుక మంతనాలు
- అవిశ్వాసంలో నెగ్గుతామన్న ధీమాలో కూటమి నేతలు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

'గ్రేటర్' రాజకీయం రసకందాయంగా మారింది. వేసవి వేడిని మించి హీటు పుట్టిస్తోంది. కూటమి, వైసీపీల మధ్య వ్యూహ ప్రతివ్యూహాలు ఉత్కంఠ రేపుతున్నాయి. మేయర్‌పై అవిశ్వాస తీర్మాన ఓటింగ్‌కు సమయం సమీపిస్తుండడంతో నరాలు తెగే టెన్షన్ కలిగిస్తోంది. అవిశ్వాసం వీగిపోతుందని వైసీపీ ధీమా వ్యక్తం చేస్తుంటే.. మ్యాజిక్ ఫిగర్ మించిన బలం తమకుందని కూటమి కుండ బద్దలుకొడుతోంది. ఈ క్రమంలో వైసీపీ ఒక అడుగు ముందుకేసి.. తమ పార్టీకి చెందిన 58 మంది కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే అవిశ్వాస తీర్మానాన్ని బహిష్కరిస్తున్నట్లు తేల్చి చెప్పింది. ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నానికి జీవీఎంసీలో ఎవరి బలమెంతా తేలిపోనుంది.

### క్యాంపుల్లో 'ఛిల్'

ఒకవైపు అవిశ్వాస రాజకీయాలు పార్టీల్లో మంటలు పుట్టిస్తుంటే.. కార్పొరేటర్లు మాత్రం విదేశాల్లో ఛిల్ అవుతున్నారు. ప్రజా సమస్యలు పట్టకుండా, నగరాభివృద్ధిపై ధ్యాస లేకుండా కుటుంబాలతో ఎంజాయ్ చేస్తున్నారు. పాలకవర్గం పదవీ కాలంలో 11 నెలల్లో ముగుస్తున్న సమయంలో అవిశ్వాసం పుణ్యమా అంటూ విదేశీయానంతో పాటు తాయిళాల వర్షం కురుస్తోంది. దీంతో కార్పొరేటర్ల ఆనందాలకు అవధుల్లేకుండా పోయింది. కూటమి కార్పొరేటర్లు మలేషియాలో చక్కర్లు కొడుతుంటే.. వైసీపీ కార్పొరేటర్ శ్రీలంకను చుట్టేస్తున్నారు. కూటమి కార్పొరేటర్లు 18వ తేదీన విశాఖకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడకు వచ్చినప్పటికీ.. వారిని నేరుగా ఒక రిసార్టుకి తరలిస్తున్నట్లు సమాచారం. 19వ తేదీ ఉదయం అక్కడి నుంచి నేరుగా జీవీఎంసీకి 11 గంటలకు చేరుకునేలా కూటమి నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. కూటమి కార్పొరేటర్లు ఎవరూ వైసీపీతో టచ్‌లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.అవిశ్వాసం తరువాతే వారిని ఇళ్లకు పంపించనున్నారు. అప్పటి వరకు కార్పొరేటర్లకు సంబంధించిన పూర్తి ఖర్చులను మేయర్ రేసులో ఉన్న వారు భరిస్తున్నట్లు (తరువాయి 2వ పేజీలో)

## బీసీలపై కపట ప్రేమ

### ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ



(సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బీసీలపై కపట ప్రేమను కనబరుస్తోందని, శాసన మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వాపోయారు. గురువారం విశాఖలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. బీసీ కులానికి చెందిన విశాఖ మేయర్‌పై కూటమి ప్రభుత్వం అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టడం అన్యాయమన్నారు. బీసీ మహిళపై ఎందుకంత అక్కసు అని నిలదీశారు. కార్పొరేటర్లలో అధికులు యాదవ కులానికి చెందిన వారని, అందుచేతనే గత తమ ప్రభుత్వ పెద్దలు మేయర్‌గా ఆకులానికి చెందిన మహిళను మేయర్ పీఠంపై కూర్చోబెట్టామన్నారు. తిరుపతి గోశాలలో ఆవుల మృతి తదితర వ్యవహారంపై టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పరుష పదజాలం వాడవలసిన అవసరం ఏముందన్నారు. ఈ విషయంలో అధికార పార్టీ సహనంతో ఉండాలని, పోలీసులను అడ్డం పెట్టుకుని ఎన్నాళ్ళు హింసా రాజకీయాలు చేస్తారని నిలదీశారు. విశాఖ రైల్వే జోన్‌కు తమ ప్రభుత్వంలో స్థలం కేటాయింపులు (తరువాయి 2వ పేజీలో)

## చక్రం తిప్పిన విశ్వనాధ్...!

- 19న డీఎస్పీ మ్యూజికల్ నైట్
- అనుమతులు లేవన్న నగర పోలీసులు
- డీజీపీ కార్యాలయం నుంచి ఆదేశాలు
- ప్రభుత్వ పెద్దల అండదండలతో షో షురూ
- నోరు మెదపని నార్త్ ఎమ్మెల్యే



**విశాఖపట్నం, ఏప్రిల్ 17, మేజర్‌న్యూస్ :** విశ్వనాధ్ స్పోర్ట్స్ క్లబ్‌లో పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. మొన్నటి వరకూ ప్రశాంతంగా ఉన్న ఆ ప్రాంగణం ఇప్పుడు మళ్లీ కళకళలాడుతోంది. బాలుని మృతి తర్వాత నిర్మానుష్యంగా కనిపించిన ఈ క్లబ్ లో ఈ నెల 19న జరిగే ప్రముఖ సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. గురువారం మధ్యాహ్నం వరకూ ఈ కార్యక్రమానికి అనుమతి లేదన్న నగర పోలీసులు రాత్రికి రాత్రే మాట మార్చేసి అనుమతులున్నాయంటూ ప్రకటిస్తున్నారంటే పరిస్థితులు ఎంత వేగంగా మారిపోయాయో ఊహించుకోవచ్చు. నిన్న మొన్నటి వరకూ ఆ క్లబ్‌లో ఎలాంటి కార్యక్రమం నిర్వహించకూడదని కరాఖండిగా చెప్పేసిన నగర పోలీసులు ఇప్పుడు మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి అనుగుణంగా (తరువాయి 2వ పేజీలో)

## వాట్సాప్‌తో ప్రభుత్వ సేవలు




**విశాఖపట్నం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన 9552300009 వాట్సాప్ నంబర్ ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు సులభంగా పొందవచ్చుని విశాఖ ఎంపీ శ్రీభరత్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని, సులభతర రీతిలో సేవలు పొందాలని సూచించారు.

## మేయర్‌కు యాదవులు గుర్తొచ్చారా

### పీతల మూర్తి యాదవ్



2వ పేజీలో

సూర్య
www.suryaa.com
శుక్రవారం 18 ఏప్రిల్ 2025

# మేయర్‌కు యాదవులు గుర్తొచ్చారా

**విశాఖపట్నం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** మేయర్ తన సామాజిక వర్గం నేతలే తనను గద్దె దించేందుకు కుట్ర చేస్తున్నారని నిన్న జరిగిన పాత్రికేయుల సమావేశంలో చెప్పడం హాస్యాస్పదంగా ఉందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవుల పట్ల ప్రేమ ఉంటే ఆ సామాజిక వర్గానికి చెందిన 22 మంది కార్పొరేటర్లు వార్డుల్లో ఏ రకమైన అభివృద్ధి కార్యక్రమాలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాలుగా మేయర్ కి వారు కనబడలేదా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్సీపి పెద్దలు ఒక బీసీ మహిళలను అడ్డం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారని స్పష్టం చేశారు. నగర ప్రజలకు అధికారులకు చివరికి కార్పొరేటర్లకి కూడా ఆమె ఫోన్ నెంబర్ తెలియదంటే ఎవరికీ అందుబాటులో లేరని పేర్కొన్నారు వైసీపీ అధికారంలో ఉండగా ప్రధాన నరేంద్ర మోడీ వైజాగ్ సమావేశానికి వచ్చినప్పుడు ఆ సమావేశంలో కనీసం ఆమెను వేదిక మీదకు కూడా పిలవలేదని గుర్తు చేశారు మరి అప్పుడిది యాదవులకి అవమానం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ సీనియర్ లీడర్ బొత్స కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ మేయర్ పదవి కావాలని కోరగా మేయర్ ను 9 నెలలు సెలవు మీద పంపిస్తాను ఆ సమయంలో నువ్వు ఇన్చార్జి మేయర్ గా ఉండొచ్చని హామీ ఇచ్చినప్పుడు యాదవులు పట్ల అన్యాయం చేసినట్టు కాదా అని స్పష్టం చేశారు. వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ 21 వ వార్డు కార్పొరేటర్ గా గెలిచి తన వార్డులో రహదారులు నిర్మించాలని కోరగా మేయర్ స్పందించలేదని అప్పుడు గుర్తుకులేని సామాజిక వర్గం ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ ఏద్దేవా చేశారు. కార్పొరేటర్లు ఎవరు భయపడాల్సిన పనిలేదని, కూటం ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు మరో 48 గంటల్లో కూటమి నెగ్గబోతుందని వైసిపి కుట్రలు కుతంత్రాలు సమర్థవంతంగా తిప్పికొడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మక్కువ మండలంలో గ్రామ సచివాలయాలు రేషనలైజేషన్




**మక్కువ , ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ సచివాలయాల సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా సచివాలయాల రేషనలైజేషన్ చేపట్టింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ మూడు ప్రకారం రాష్ట్రంలో సచివాలయాల రేషనలైజేషన్ పనులు దాదాపు పూర్తి కానున్నాయి . ఇందులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం లో కూడా సచివాలయాల రేషనలైజేషన్ పనులు అధికారులు దాదాపు చేపట్టారు . ఇందులో భాగంగా మండలంలో గల 17 గ్రామ సచివాలయాలు , జనాభా ప్రాతిపదికన రేషనలైజేషన్ చేపట్టి తొమ్మిది సచివాలయాలుగా రేషనలైజేషన్ అయ్యాయి. ఇందులో భాగంగా ఎనిమిది వేల , 781 మంది జనాభా కలిగిన మండల కేంద్రంమైన మక్కువలో ఇంత వరకు మక్కువ -1 , మక్కువ - 2 గ్రామ సచివాలయాలు ద్వారా ప్రజలకు సేవలు అందించేవారు. ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చిన రేషనలైజేషన్ ద్వారా మక్కువ - 2 సచివాలయం , మక్కువ -1 సచివాలయములో రేషనలైజేషన్ చేశారు . అలాగే 18 వందల 76 మంది జనాభా కలిగిన మండలంలో చప్పబుచ్చంపేట గ్రామ సచివాలయాన్ని , రెండు వేల 875 జనాభా కలిగిన ఎ వెంకంపేట సచివాలయంలో రేషనలైజేషన్ చేశారు . 1819 మంది జనాభా కలిగి ఉన్న వెంకటభైరపురం గ్రామ సచివాలయాన్ని , నాలుగు వేల 415 మంది జనాభా కలిగి ఉన్న కాశీపట్నం గ్రామ సచివాలయం లో రేషనలైజేషన్ చేశారు . రెండు వేల 308 జనాభా కలిగి ఉన్న శీబిల్లిపెద్దవలస గ్రామ సచివాలయాన్ని , నాలుగు వేల 165 మంది జనాభా కలిగిన శంబర గ్రామ సచివాలయంలో రేషనలైజేషన్ చేశారు. రెండు వేల 20 మంది జనాభా కలిగి ఉన్న డి శిర్లాం గ్రామ సచివాలయాన్ని , రెండు వేల 323 మంది జనాభా కలిగి ఉన్న దబ్బగడ్డ గ్రామ సచివాలయంలో రేషనలైజేషన్ చేశారు . రెండు వేల 134 మంది జనాభా కలిగిన కోన గ్రామ సచివాలయాన్ని , రెండు వేల, 754 మంది జనాభా కలిగివున్న తూరుమామిడి గ్రామ సచివాలయంలో రేషనలైజేషన్ చేశారు . 17 వందల 55 మంది జనాభా కలిగి ఉన్న చెముడు గ్రామ సచివాలయాన్ని , మూడు వేల 148 మంది జనాభా కలిగి ఉన్న కవిరిపల్లి గ్రామ సచివాలయంలో రేషనలైజేషన్ చేశారు. రెండు వేల , 331 మంది జనాభా కలిగి ఉన్న సరాయివలస గ్రామ సచివాలయాన్ని , మూడు వేల 12 మంది జనాభా కలిగి ఉన్న మార్కొండ పుట్టి గ్రామ సచివాలయంలో రేషనలైజేషన్ చేశారు. నాలుగు వేల , 840 జనాభా కలిగి ఉన్న పనసభద్ర గ్రామపంచాయతీ లో గ్రామ సచివాలయం గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేశారు .

(మొదటి పేజీ తరువాయి)

# 'మహా' ఉత్కంఠ

తెలుస్తోంది. జీవీఎంసీ ఎన్నికల్లో 58 స్థానాలతో గ్రేటర్ మేయర్ సీటు చేజిక్కించుకున్న వైసీపీ ఇపుడు పూర్తిగా చతికిల పడిపోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఒక్కొక్కరుగా పార్టీని వీడి టీడీపీ, జనసేన పార్టీల్లోకి చేరిపోయారు. దీంతో ప్రస్తుతం కౌన్సిల్‌లో వీరి బలం 30కి పడిపోయింది. ఎక్స్ ఆఫీషియా సభ్యులతో కలిపి కూటమికి 75 మంది సభ్యులు ఉన్నాయి. దీని ప్రకారం వైసీపీ అవిశ్వాస ఓటింగ్‌ను బహిష్కరించినప్పటికీ.. కోరం ఉండడంతో ఓటింగ్‌కు ఎటువంటి ఆటంకం ఉండదు. ఓటింగ్ జరిగితే మాత్రం కూటమి విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఓటింగ్‌ను అడ్డుకోడానికి వైసీపీ ఎత్తులు వేస్తోంది. ఇందుకోసం తమ పార్టీ నుంచి గెలిచిన 58 మంది కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తోంది. వీరు పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటింగ్‌లో పాల్గొన్నా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తోంది. నిబంధనల ప్రకారం వీరిపై కౌన్సిల్ నుంచి వేటు వేసేలా చూస్తామంటోంది.

**వైసీపీలో టచ్‌లోకి ముగ్గురు..**

ఒకవైపు అవిశ్వాసంలో నెగ్గుతామని కూటమి ధీమాతో ఉన్నప్పటికీ.. పరిస్థితులు అంత ఆశాజనకంగా లేవన్న టాక్ కూడా వినిపిస్తోంది. స్థాయి సంఘం ఎన్నికల్లో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన ముగ్గురు కార్పొరేటర్లు ద్వంద్వ వైఖరితో ఉన్నట్లు సమాచారం. టీడీపీలో వారికి సముచిత స్థానం లేదని కొంత అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా స్థాయి సంఘం సమావేశాల్లో వారి వార్డులకు అత్యధిక పనులు, వాటాలు ఇస్తామని చెప్పి.. ఇపుడు మాట తప్పడంతో మళ్లీ వైసీపీలోకి గోడ దూకాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకొని వైసీపీ పెద్దలు ఆ ముగ్గురు కార్పొరేటర్లతో రహస్యంగా మంతనాలు జరుపుతున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఇదిలా ఉంటే.. టీడీపీలోనే ఇద్దరు కార్పొరేటర్లు కూడా ఆ పార్టీ ఎమ్మెల్యేపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. వీరు అవిశ్వాస సమయంలో ఎటు వైపు ఉంటారన్న భయం టీడీపీని కూడా నెలకొంది. వీరు టీడీపీకి వ్యతిరేకంగా ఓటు వేయనప్పటికీ.. ఓటింగ్‌కు దూరంగా ఉన్నా.. కోరం లేక అవిశ్వాస తీర్మాన ప్రక్రియ నిలిచిపోతోంది. దీంతో టీడీపీ ఎమ్మెల్యేలు ఆ ఇద్దరి కార్పొరేటర్లను బుజ్జగించే పనిలో ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అవిశ్వాసంపై ఎవరి లెక్కలు వారు చెబుతున్నప్పటికీ.. ఈ నెల 19వ తేదీతో ఈ టెన్షన్‌కు తెరపడనుంది.

**వచ్చే వారంలో డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం**

ఈ నెల 19న మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ఒక కొలిక్కి రానుంది. వచ్చే వారంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై కూడా అవిశ్వాస తీర్మాన నోటీసు అందజేశారు. ఈ నెల 26న డిప్యూటీ మేయర్‌పై కూడా అవిశ్వాస ఓటింగ్ జరగనుంది. ఈ పోస్టును జనసేనలోని ఒక మహిళా కార్పొరేటర్‌కు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ పోస్టు కోసం జనసేనలో నలుగురు కార్పొరేటర్లు పోటీ పడుతున్నారు. జనసేన నుంచి గెలిచిన ఇద్దరితో పాటు వైసీపీ నుంచి జంప్ చేసిన ఇద్దరు కార్పొరేటర్లు, ఒక స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి జనసేనలో చేరిన కార్పొరేటర్ కూడా రేసులో ఉన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుమారుడు తిప్పల వంశీరెడ్డి కూడా డిప్యూటీ మేయర్ కోసం పట్టుబడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఆ హామీతోనే వైసీపీ నుంచి జన సేనలోకి అడుగుపెట్టారన్న చర్చ జరుగుతోంది. కానీ మేయర్‌గా పీలా శ్రీనివాసరావు పేరును దాదాపుగా ఖరారవడంతో జనసేన నుంచి ఒక మహిళా కార్పొరేటర్‌కు డిప్యూటీ మేయర్‌గా చేయాలని కూటమి భావిస్తున్నట్లు సమాచారం.

# అవిశ్వాసంపై ఏర్పాట్లు

సూచించామని, ఎక్స్ అఫీషియో మెంబర్ వార్డ్ మెంబర్లతో పాటు ఇతరులను ఎవరిని కూడా కౌన్సిల్ హాల్ ప్రాంగణంలోనికి అనుమతించబడదని మరియు వార్డు మెంబర్లు తమ ఐడెంటి కార్డు తో హాజరు కాగలరని కోరడమైనదని కలెక్టర్ తెలిపారు.

# బీసీలపై కపట ప్రేమ

బీసీ కులానికి చెందిన విశాఖ మేయర్‌పై కూటమి ప్రభుత్వం అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టడం అన్యాయమన్నారు. బీసీ మహిళపై ఎందుకంత అక్కసు అని నిలదీశారు. కార్పొరేటర్లలో అధికులు యాదవ కులానికి చెందిన వారని, అందుచేతనే గత తమ ప్రభుత్వ పెద్దలు మేయర్‌గా ఆకులానికి చెందిన మహిళను మేయర్ పీఠంపై కూర్చోబెట్టామన్నారు. తిరుపతి గోశాలలో ఆవుల మృతి తదితర వ్యవహారంపై టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పరుష పదజాలం వాడవలసిన అవసరం ఏముందన్నారు. ఈ విషయంలో అధికార పార్టీ సహనంతో ఉండాలని, పోలీసులను అడ్డం పెట్టుకుని ఎన్నాళ్ళు హింసా రాజకీయాలు చేస్తారని నిలదీశారు. విశాఖ రైల్వే జోన్‌కు తమ ప్రభుత్వంలో స్థలం కేటాయింపులు జరిగినా కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ దాని గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా సంపద సృష్టి లేదని ఎద్దేవా చేశారు. చేతగాని అమ్మ మద్దెల సరిగా మోగలేదన్న చందంగా పాలకులు సాకులు చెప్తున్నారని విమర్శించారు. మిర్చి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రభుత్వ తరపున ఒక్క కేజీ అయినా గిట్టుబాటు ధర కు కొనుగోలు చేశారని ఆయన నిలదీశారు. పొగాకు రైతుల పరిస్థితి ఇలాగే ఉందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని దద్దమ్మ ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. గ్రామాల్లో రైతు కూలీల పరిస్థితి దైనీయంగా ఉన్నారు. సంపద సృష్టి మాట ఎలా ఉన్నా ప్రభుత్వం అప్పు చేయడంలో రికార్డు సృష్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎక్కడా ప్రభుత్వ జవాబుదారీతనం కనిపించడం లేదన్నారు. పది నెలలుగా వితంతు పించన్లు విడుదల చేయలేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల విడుదల విషయమై స్థానిక నాయకులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాల్సిన భాద్యత వారి మీద లేదా అని నిలదీశారు. కూలీలకు 80 రోజులుగా చెల్లింపులు లేవని వివరించారు.

# చక్రం తిప్పిన విశ్వనాధ్...!

వ్యవహారాలను చక్కబెట్టేస్తున్నారు. రాక్ స్టార్ డీఎస్పీ మ్యూజికల్ నైట్ పేరిట రూ.499 నుంచి రూ. 11999 వరకూ ధర పెట్టి ఆన్‌లైన్‌లో టికెట్లు అమ్మారు. టికెట్లన్నీ దాదాపుగా అమ్ముడయ్యాయి. కానీ పోలీసుల నుంచి అనుమతి రాకపోవడంతో విశ్వనాధ్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పైరవీ చేసినట్టు పుకార్లు రేగుతున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హెూం మంత్రి అనిత తదితరుల నుంచి అనుమతికి పచ్చ జెండా ఊపడంతో డీజీపీ కార్యాలయం నుంచి అనుమతులకు గ్రీన్ సిగ్నల్ పడిరది. దీంతో చేసేది లేక నగర పోలీసులు అనుమతిచ్చారు. మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి అనుమతిచ్చేది తమ చేతుల్లో లేదంటూ ప్రకటించిన నగర పోలీసులు ఇప్పుడు కిమ్మనలేక పోతున్నారు. నెల రోజుల ముందు నుంచే ఈ కార్యక్రమానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకున్నారు. పోలీసు అనుమతులు ఇచ్చే సమయంలోనే సరిగ్గా ఏడేళ్ల బాలుడు మృతి ఘటన తెరమీదకి వచ్చింది. ఆ ఘటనతో ఉలిక్కిపడ్డ విశ్వనాధ్ స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యం మృతుని బంధువులకు రూ. లక్షల్లో నజరానా ఇచ్చి ఫిర్యాదు వెనక్కి తీసుకునే యత్నం చేశారు. అయినా సంఘటన బయటకు పొక్కడంతో పోలీసులు అనుమతులకు నట్టు బిగించారు. ఎట్టకేలకు డీజీపీ కార్యాలయం జోక్యంతో మ్యూజికల్ నైట్ ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. అయితే నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాత్రం తాజాగా నోరు మెదపడం లేదు. గత వారంలో ఈ క్లబ్‌పై ఒంటి కాలిపై లేచిన విష్ణుకుమార్ రాజు ఇప్పుడు చల్లబడిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# తాగునీటి కొరత ఉండరాదు

**పార్వతీపురం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :** తాగునీటి కొరత ఎక్కడా తలెత్తరాదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. తాగునీరు, ఇసుక, ప్రజల స్పందన, ఎంఎస్ ఎంఇ సర్వే, స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ ఆంధ్రా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ప్రధాన కార్యదర్శి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి అంశంపై రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రతి రోజూ తాగునీటి అంశాలపై దృష్టి సారించి ఎక్కడ సమస్య తలెత్తినా తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నిధులకు కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా పశువుల తాగునీటిపైనా శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. పిఎం సూర్య ఘర్ క్రింద సౌర విద్యుత్ ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించాలని ఆయన అన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ముందుకు వస్తే ఏడాదికి ఒక ఎకరాకు రూ.31 వేలను అద్దెగా చెల్లించడం




జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కోడా చలపతిరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీరరాజు, పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఇన్ ఛార్జ జిల్లా పరిశ్రమల అధికారి పి సీతారాము తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా పేలుళ్లలో 9కి చేరిన మృతుల సంఖ్య

**విశాఖపట్నం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** కోటవురట్ల మండలం కైలాస పట్నం గ్రామంలో ఇటీవల జరిగిన బాణాసంచా పేలుళ్లు లో మరొకరు మృతి చెందారు. దీంతో మొదల సంఖ్య 9కి చేరుకుంది. కేజీహెచ్ సిఎస్ఆర్ బ్లాక్‌లో చికిత్స పొందుతున్న జె నాగరాజు ఈరోజు మృతి చెందారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గత రెండు రోజుల నుంచి నాగరాజు వెంటేనేటర్ పై చికిత్స పొందుతున్న సంగతి విధితమే. ఎంవిపి కాలనీ మేడి కవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మరొక రోగి పరిస్థితి విషమంగా ఉంది.




# శ్రీరామ అయోధ్య రథయాత్ర



మునగపాక ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ శ్రీరామరక్ష రథయాత్ర 5వ రోజు గురువారం తిమ్మరాజుపేట, హరిపాలెం,గ్రామాలు రథయాత్ర కొనసాగింది. ప్రతి గ్రామాలను రామలక్ష్య రథయాత్రకు గ్రామాల్లో ప్రజలు హారతులు పట్టి శోభాయాత్రగా గ్రామాల్లో రామనామ స్మరణతో యాత్ర కొనసాగించారు. అధిక సంఖ్యలో భక్తులు అయోధ్య రామన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆచరించారు. అయోధ్య నుండి వచ్చిన పండితులు భక్తులకు ఆశీర్వచనాలు ఇచ్చారు. పండితులు ఇచ్చిన నక్షత్ర హారతులతో భక్తులను ప్రతి గ్రామంలో ఆకట్టుకుంటుంది. ఈ కార్యక్రమంలోవిశాఖ డైరీ చైర్మన్ ఆనంద్ కుమార్ ,ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి,బడే రవి, కలిదిండి శివాజీ బహదూర్, దాట్ల వర్మ, బోరవెల్లి ప్రమోద్ కుమార్, ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, సమరసత సేవ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర జోన్ ధర్మ ప్రచారక్ ఆడారిగంగాధర్, విశాఖ డైరీ జీవో ఎస్ రమణ, డైరీ ఇంజనీర్ వెలగా సురేష్ కుమార్ ,కోలాటం బృందాలు, స్వామి గరిడీలు, చెట్టు భజనలు, హరి భజనలు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చలించిన ఉప ముఖ్యమంత్రి

## పేటీజీ గిరిజనులకు పాదరక్షల పంపిణీ

డుంబ్రిగుడ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:-

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదారత భావాన్ని చాటుకున్నారు. ఈనెల 7న పోతంగి పంచాయతీ పీటీజీ గ్రామం పెదపాడులో ఆయన పర్యటించారు. ఆ గ్రామ స్థులతో ముఖాముఖీ కార్యక్రమంతో మమేకమయ్యారు. సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన పాదరక్షలు లేకుండా అక్కడి గిరిజనులు ఉండడంపై చలించి పోయారు. ఆ కార్యక్రమంలో ఘనంగా స్వాగతించి చెప్పులు లేకుండా నేరుగా ఆయనతో పొంగి మిత్తు అనే గిరిజన వృద్ధురాలు పాదరక్షలు లేకుండా నడుస్తూ మమేకమయ్యారు. గిరిజనుల వినతితో గ్రామాభివృద్ధికి అన్ని పరిష్కరిస్తామని హామినిచ్చారు. దీనిలో భాగంగానే ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్ఆర్జీఎస్ ఉన్నత యంత్రాంగం నుంచి చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎంతమంది ఉన్నారు. ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. వారికి ఏ సైజులో చెప్పులు ఆవరసమో సర్వేను చేయించారు. సర్వేను పూర్తి చేసిన యంత్రాంగం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆ యన



కార్యాలయ సిబ్బందితో గురువారం పాదరక్షలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు, వార్డు సభ్యుడు రామునాయుడు సమక్షంలో పాదరక్షులు పంపిణీ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదారతకు ఆ గ్రామ గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. 87 కుటుంబాలు నుంచి 345 మంది గిరిజనులకు పాదరక్షులు పంపిణీ చేశారు. ఏపీఎం దొరబాబు, షీల్డ్ అసిస్టెంట్ శాంతకుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు

### సంగీతంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన

# నర్సీపట్నం సీడీపీవో మేరీ సువార్త ఘనసత్కారం



నర్సీపట్నం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: . నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిఓ మేరీ సువార్త సంగీతంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. హైదరాబాద్ హెూలెల్ మ్యూజిక్ స్కూల్ నిర్వాహకుల చేతుల మీదుగా ఆమె సోమవారం మెడల్ అందుకున్న సంగతి తెలిసిందే. గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన సిడిపిఓ మేరీ సువార్తను నర్సీపట్నం జడ్పిటిసి సుకల రమణమ్మ ఎంపీడీవో కె ఉషశ్రీ . డాక్టర్ యశోద కార్యాలయ సిబ్బంది అంగన్వాడీ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడుతూ సంగీతంలో మరి ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని మంచి విజయాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ప్రసాద్ సూపర్వైజర్లు టీచర్లు పాల్గొన్నారు . నన్ను గౌరవించి సత్కరించిన అందరికీ రుణపడి ఉంటాను అని సిడిపిఓ మేరీ సువార్త తెలిపారుల

## అంగన్వడీ భవనం ప్రారంభం



డుంబ్రిగుడ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:-మండలంలోని కించుమండ పంచాయతీ కొసాం గుడలో అంగన్వడీ భవనాన్ని ఆ పంచాయతీ సర్పంచి చెల్లమ్మ గురువారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు భవన కష్టాలు తీరిందని ఆమె అన్నారు. సంపూర్ణంగా పోషకాహారం అమలయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆమె కోరారు. ఉప సర్పంచి సంజీవ్, పంచాయతీ కార్యదర్శి విజయ్కుమార్, వార్డు సభ్యులు కెసుబో, అప్పన్న, చంద్రమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపాతోనే గ్రామాల అభివృద్ధి



డుంబ్రిగుడ,ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:- తెదేపాతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆ పార్టీ అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు అన్నారు. కితలంగి, కొర్రా, కించుమండ పంచాయతీ కేంద్రాల్లో తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు ఆధ్వర్యాన సంస్థాగత ఎన్నికలను నిర్వహించారు. గ్రామ, బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ నిర్మాణానికి కృషి చేయడమే కమిటీ ప్రధాన లక్ష్యమని వారన్నారు. పార్టీ కష్టపడిన వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలు అమలుచేసే విధంగా కమిటీలు పని చేసి పార్టీ పూర్వ వైభావాన్ని తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ దన్నేరావు, టీఎన్టీయూసీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, యూనిట్ ఇన్ఛార్జి ధనుంజయ్, రాంబాబు, బీమరాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ శాంతిని కోరుతూ

# క్రైస్తవులు శనివారం భారీ ర్యాలీ.




నర్సీపట్నం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: ప్రపంచ శాంతిని కోరుతూ క్రైస్తవ ఐక్యవేదిక శనివారం 19 ఏప్రిల్ 2025 శనివారము ఉదయం 10 గంటలకునర్సీపట్నం సిబిఎం. కాంపౌండ్ నుండి స్టేట్ బ్యాంక్ సెంటర్ వరక కార్యక్రమం జరుగుతుందని రన్ ఫర్ జీసస్ ఐక్యవేదిక సభ్యులు . బ్రదర్ ఎం కృపారావు. డా.పి బెంజిమెన్. రేవ, సిహెచ్. యోహాను బ్రదర్. యస్. ఆర్. నవీన్ కుమార్ బ్రదర్. పిల్లి దేవానంద్ బ్రదర్. శివలంక కెనడీ బ్రదర్. కిషోర్ కుమార్ కోరారు. ర్యాలీ అనంతరం అందరికీ అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో క్రైస్తవ సంఘాలు దైవ సేవకులు పెద్దలు అన్ని సంఘాల విశ్వాసులు సహాయ సహకారాలతో జరుగుతుందని తెలిపారు.

## భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



నర్సీపట్నం ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ : భర్త వేధింపులు తాళలేక ఒక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సీపట్నం మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. నర్సీపట్నం రూరల్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం చెట్టుపల్లి గ్రామానికి చెందిన మృతురాలు అధికారి కృష్ణవేణి (32) ఉరఫ్ సరోజినికి అదే గ్రామానికి చెందిన అధికారి రాజేష్ తో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు. గత మూడు సంవత్సరాలుగా తన భర్త వేధిస్తున్న కారణంగా గురువారం ఉదయం 8 గంటల సమయంలో పిల్లలు స్కూల్ కి వెళ్ళిన తర్వాత ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని మరణించింది. సంఘటన సమాచారం తెలిసిన వెంటనే రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై పి రాజారావు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు చేసి , శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### నర్సీపట్నంలో ఒకే రోజు

# మూడు దొంగతనాలు

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు..



నర్సీపట్నం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ : మున్సిపాలిటీలోని పెద్దబొడ్డేపల్లి పరిసర ప్రాంతంలో మూడు ఇండ్లలో మంగళవారం రాత్రి గుర్తుతె లియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. బంగారం, వెండి దోచుకుపోయారు. పట్టణ సీఐ జి గోవిందరావు అందించిన వివరాల ప్రకారం పెద్ద బొడ్డేపల్లి చుట్టుపక్కల ప్రాంతంలో మూడుచోట్ల మంగళవారం రాత్రి దొంగతనం జరిగిందని తెలిపారు. అడిగర్ల శ్రీరామ్మూర్తి ఇంటిలో 10 తులాల వెండి, బత్తిన రామకృష్ణ ఇంటిలో రెండున్నరబంగారం దొంగిలించబడిందని తెలిపారు. బుధవారం బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని , ఉన్నతాధికారులకు సమాచారం అందించామని తెలిపారు. అనకాపల్లి నుండి క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించామన్నారు. ఇప్పటికే సీసీ ఫుటేజ్ సేకరించామని, దర్యాప్తు కొనసాగుతుందని త్వరలోనే దోషులను పట్టుకుంటామని ఆయన తెలిపారు. పట్టణ పరిధిలో ప్రజలు ఎవరైనా కొన్ని రోజులు బయట ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు పోలీసులకు సమాచారం అందిస్తే ఆ ప్రాంతంలో సిబ్బందితో బీట్ ఏర్పాటు చేస్తామని ఆయన ప్రజలకు సూచించారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన



**బాడంగి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:** బాడంగి జడ్పీ పాఠశాలలో జాతీయ అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా గురువారం నాలుగవ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ బాడంగి మరియు శ్రీ రేణు ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ రామభద్రపురం వారు సంయుక్తంగా పాఠశాల ఉపాధ్యా యులు కు, సిబ్బందికి మరియు విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ డ్రిల్ ను స్టేషన్ ఫైర్ ఆఫీసర్,రామ సూర్యారావు,లీడింగి ఫైర్ మాన్ త్రినాథరావు నీటిలో ప్రమాదాలు నివారణ, ఫ్యాక్టరీ, గృహాలు,వ్యాపార సముదాయాలు, గోదాములలలో అగ్ని ప్రమాదాలు జరగటానికి కారణాలు వాటిని ఎలా నివారించాలో ప్రాక్టికల్ గా వివరించారు.శ్రీ రేణు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ఓనర్ శాంతి కుమారి ఇల్లు,వంటగదిలో గ్యాస్ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రయోగ పూర్వకంగా చూపించారు ఈ కార్యక్రమం లో వారి తో పాటు హెచ్ ఎం సత్యన్నారాయణ ఫైర్ సిబ్బంది శ్రీను, సునీల్, రవి, రమణ, ఇండేన్ గ్యాస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే చిన్నారులు ఎదుగుదల



**బాడంగి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారమును అందిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా చిన్నారులు ఎదుగుదల ఉంటుందని రామచంద్రపురం క్లస్టర్ సూపర్వైజర్ వై.వి నాగమణి అన్నారు గురువారం ఆమె ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పిఓ కె రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు కోడూరు గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడి కార్యక్రమమును నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహారం తీసుకోవడం ద్వారా చిన్నారులు బరువు ఎత్తు పెరుగుతారని అన్నారు మహిళలు తమ కడుపులో ఉన్న బిడ్డ నుంచి రెండు సంవత్సరాలు వయస్సు వరకు ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు తల్లులకు 1000 డేస్ కేర్ గురించి అంటే తల్లి గర్భం దాల్చిన నుంచి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారము గురించి ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు ఏఎన్ఎం మహిళా పోలీస్ తల్లులు అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్‌గా తారక్ నాథ్ బాధ్యతల స్వీకరణ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్ గా ఎ తారక్ నాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అమలాపురం మునిసిపల్ రెవెన్యూ అధికారిగా పనిచేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంతవరకూ ఇక్కడ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న అప్పలరాజు ఇటీవల విజయనగరం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు. విధుల్లో చేరిన తారక్ నాథ్ ను అప్పలరాజు, సిబ్బంది అభినందించారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**బొబ్బిలి ఏప్రిల్ 17: మేజర్ న్యూస్:** బొబ్బిలి లో ఉన్న సబ్ ట్రెజరీ, తహసీల్దార్ కార్యాలయం, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో, ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన ప్రజలు దాహార్తిని తీర్చేందుకు చలివేందరం ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణ సిఐ కె సతీష్ కుమార్ తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ చలివేందరం ఏర్పాటు చేసి 25 రోజులు అయ్యిందని చెప్పారు. అలాగే వేసవి కాలం ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు తనవంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చిత్రకళ ప్రదర్శనలు పూసపాటి రేగ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల భళా



**పూసపాటిరేగ, ఏప్రిల్ 17,మేజర్ న్యూస్:** విజయవాడలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో పూసపాటిరేగ జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన చిత్రలేఖన ఉపాధ్యాయుడు సత్యనారాయణతో పాటు విద్యార్థులకు జాతీయస్థాయి పురస్కారాలు వరించాయి. ఈ నెల 5న విజయవాడ డ్రీమ్ యంగ్ &చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమీ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ & ఆర్కిటెక్చర్ సంయుక్తంగా జాతీయ స్థాయి పోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు పూసపాటిరేగ జక్కి ఉన్నత పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులతో పాటు చిత్రలేఖన ఉపాధ్యాయుడు చిన్న సత్య నారాయణ కూడా పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో జాతీయ స్థాయి పురస్కారం చిత్రలేఖను ఉపాధ్యాయుడు సత్యనారాయణకు వరించగా, పాఠశాలకు చెందిన ఆరుగురికి స్వర్ణ పతకాలు దక్కాయి. మరో 8మందికి కాంస్య పతకాలు దక్కగా మిగిలిన వారికి మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. చిత్రలేఖన ఉపాధ్యాయుడు సత్యనారాయణ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు శంకర్రావు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.




## మండలాల్లో ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలతోపాటు అన్ని మండలాల్లో కూడా ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నాటికి ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలతో కలెక్టర్ తమ ఛాంబర్‌నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నిర్వహించాల్సిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై సమీక్షించారు. ఈ వారం ఈ-చెక్ అన్న అంశాన్ని ప్రభుత్వం నిర్ధేశించిందని, దానికి అనుగుణంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 13 శాఖలు భాగస్వాములు కావాలని, ఆయా శాఖలపరంగా చేయాల్సిన విధులను, అంశాలను వివరించారు. గ్రామ, వార్డు స్థాయిల్లో జరిగిన కార్యక్రమాలను సైతం యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. చేసిన కార్యక్రమాలను బట్టే జిల్లాకు ర్యాంకింగ్ వస్తుందని, దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా ఈ వారం ఈ-చెక్ అంశంతోపాటుగా, చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ఆసుపత్రులు, మార్కెట్లు, పట్టణ కేంద్రాలను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎన్‌జీఓలు, యువత, సామాన్య ప్రజలను సైతం పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని సూచించారు. పట్టణాల్లో, మండలాల్లో ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలను మహిళా స్వయం సహాయక సంఘాలే నిర్వహిస్తాయని, దీనికోసం సంఘ సభ్యులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ చెత్త సేకరణలో భాగంగా ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీ సైకిల్, రీ యూజ్)పై దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వాట్సాప్ గవర్నస్‌పై దృష్టి పెట్టి, ప్రాచుర్యం కల్పించాలని కోరారు. పిజిఆర్ఎస్ వినతులను సంపూర్ణంగా, అర్జీదారుడు సంతృప్తి పడే విధంగా పరిష్కరించాలని చెప్పారు. అప్పుడే వారి నుంచి ప్రభుత్వానికి సరైన ఫీడ్‌బ్యాక్ వస్తుందని స్పష్టం చేశారు. పింఛన్లను పంపిణీ చేసే సమయంలో ప్రజలు తెలియజేసే సమస్యలను కూడా విని, వాటిని పరిష్కరించేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ కోరారు.

## పోషణ పక్వాడ్ పక్షోత్సవ అవగాహనా ర్యాలీ



**కొత్తవలస. ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** మండలంలోని వియ్యంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల ముసిరామ్ హెల్త్ & వెల్నెస్ సెంటర్ లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్. ఉమాదేవి, అడిషనల్ పి ఓ. లక్ష్మిభాయి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ పై అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు సూపర్ వైజర్స్ రమణమ్మ, స్వర్ణలత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ నీలం శెట్టి గోపమ్మ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం తోనే పిల్లలు కి, గర్భిణీ లకి మంచి ఆరోగ్యం అని తెలిపారు. 1000 రోజులు పిల్లలు సంరక్షణ ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు కి అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందిస్తున్న సేవలు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిహారం పై అవగాహనా కల్పించారు.మండలం లో 305 మంది గర్భిణీ లకు, 337 మంది బాలింతలకి, 7నెలలు నుండి 3 సంవత్సరాల పిల్లలు 1839 మందికి, 3 సంవత్సరాలనుండి 6 సంవత్సరాలవరకు గల పిల్లలు 1504 మందికి అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికహారం అందించినట్లు పి. ఓ. ఆర్ ఉమాదేవి తెలిపారు. పిల్లలు కి వయస్సు కి తగ్గ బరువు, ఎత్తు ఉండాలని, ప్రతీ నెలా బరువులు, ఎత్తులు చూసి గ్రోత్ చార్ట్ లో నమోదు చేస్తామని, SAM, MAM అండర్ వెయిట్ ఉన్న పిల్లలు ని గుర్తించి జిల్లాలో రెహబిలిటేషన్ సెంటర్ కి రిఫర్రల్ చేస్తామని తెలిపారు. వైద్యాధికారి డా " బోని సింహాద్రి నాయుడు మాట్లాడుతూ పిల్లలు లో ఉబకాయం తగ్గించడానికి ఆరోగ్య కరమైన జీవన శై లి, అలవాట్లు చేస్తే శరీరక, మానసిక పెరుగుదల ఉంటుందని తెలిపారు. అనంతరం పౌష్టికాహార స్టాల్ ఏర్పాటు చేసి 12 మంది గర్భిణీ లకు సీమంతం చేశారు . ఈ కార్యక్రమం లో సర్పంచ్ చింతల పైడినాయుడు, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎన్. ప్రసాద్, పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. వి. పద్మావతి, ఎమ్. ఎల్. హెచ్. పి. ధనలక్ష్మి, ఏ. ఎన్. ఎమ్. గౌరీ, క్లస్టర్ అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ ఏర్పాటు స్థల పరిశీలన



నరసన్నపేట, ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: పేదవారి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు అని నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట రోడ్లు ,భవనాల అతిథి గృహంలో రెవిన్యూ డివిజనల్ అధికారిణి సాయి ప్రత్యూష, సంబంధిత మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా రాజుల చెరువు అభివృద్ధి, సుందరీ కరణ, అన్నా క్యాంటీన్ స్థల సేకరణ కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక మహిళా మార్ట్ వద్ద ఖాళీ ప్రదేశంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు సూచనప్రాయ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు ,మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు , రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి జామి వెంకట్రావు , పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు ,ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు ,మండల తహాశీల్దార్ సత్యనారాయణ ,ఎంపీడీవో మధుసూదన రావు , పంచాయతీ ఈఓ ద్రాక్షాయిని , సర్వేయర్ , అన్ని శాఖల అధికారులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీరు ప్రతి ట్యాంకర్ ద్వారా సక్రమంగా జరగాలి.



పలాస,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్.

మంచినీరు ప్రతి ట్యాంకర్ ద్వారా సక్రమంగా జరగాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఏర్పడిన మంచినీటి ఎద్దడి తీవ్రత దృష్ట్యా పురపాలక సంఘంలో ట్యాంకర్ల ద్వారా జరుగుతున్న నీటి సరఫరా పై గురువారం ఇంజనీరింగ్ అధికారులు,సిబ్బంది మరియు కాంట్రాక్టర్ తో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రామారావు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్ రామారావు మాట్లాడుతూ ట్యాంకర్ల ద్వారా పంపిణీ జరుగుతున్న మంచినీరు ప్రతి ఒక్క ఇంటికి సక్రమంగా అందేటట్లు చూడాలని ఇందులో ఎలాంటి అవకతవకలు,పొరపాట్లు జరిగినా సహించేది లేదని పేర్కొన్నారు.ఇంకనూ ట్యాంకర్ ద్వారా నీటిని ఇచ్చే సమయాన్ని ప్రతి ఉద్యోగి కూడా ఖచ్చితంగా పాటించాలని తెలియజేశారు.సమావేశంలో మంచినీటి సరఫరా కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృంద పర్యవేక్షణ అధికారులు,లైజనింగ్ అధికారులు,ఔట్సోర్సింగ్ సిబ్బంది, ట్యాంకర్ల డ్రైవర్లు,మంచినీటి సరఫరా కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ఆమదాలవలసలో టీ20 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

ఆమదాలవలస, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్

ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో టీ 20 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సీఎంసీసీ క్రికెట్ ఆసోసియేషన్ అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ (తంబి) గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ టోర్నమెంట్‌ను ఈ నెల 24వ తేదీ నుంచి మే నెల 25వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. టోర్నమెంట్ నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చురుగ్గా నిర్వహిస్తున్నారు. క్రీడాకారులు ఆడుకునేందుకు వీలుగా మైదానాన్ని, పిచ్‌ను చదును చేస్తున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలను ప్రతీ ఏడాది నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ ఏడాది జిల్లాస్థాయిలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆసోసియేషన్ తెలియజేసింది.

## పారిశుధ్యం మెరుగుకు చర్యలు



ఆమదాలవలస, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్

ఆమదాలవలస మున్సిపాల్టీ పరిదిలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీప్రసాద్ తెలిపారు. మున్సిపాల్టీలో 2వ వార్డు కృష్ణాపురం ఏరియాలో చేపడుతున్న పారిశుధ్య పనులను గురువారం పరిశీలించారు. స్వచ్ఛ ఆమదాలవలసగా తయారుచేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. తడి, పొడి చెత్తలను వేరుగా నిల్వ చేసి చెత్త వాహానాలు ఇంటి వద్దకు వచ్చే సమయంలో వాటిని అందజేయాలని తెలిపారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన పూడికలను తొలగించి పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. నివాసితులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని, మురుగు కాలువల్లో చెత్తలు వేయడం వలన పూడిక పోతుందని తెలియజేశారు. పారిశుధ్యం మెరుగుకు ప్రజల నుంచి తగిన సహకారం అందజేయాలన్నారు. ఈ పరిశీలనలో శానిటరీ సెక్రయిటరీ బమ్మిడి సింహాచలం ఉన్నారు.

## వంజంగి సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలని ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు తెలిపారు. ఆమదాలవలస మండలం వంజంగి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. వర్ ఫ్రమ్ హెూమ్, హౌస్ హెూల్డ్ జియోకో ఆర్డినేట్స్‌ను ఇంటింటా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రైస్ కార్డు ఈకేవైసీ చేయించుకోవాని లబ్ధిదారుల జాబితా ఆధారంగా వారిని గుర్తించి వేయించే చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మన మిత్ర వాట్సప్ సర్వేసెస్ గురించి ప్రభుత్వం విశేష సేవలను సులభంగా అందజేస్తుందని, దీనిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.




# సమస్యలు పరిష్కారానికి ఐక్య పోరాటాలే శరణ్యం

## సీఐటీయూ సధస్సు లో పలువురు వక్తలు.



పలాస,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్.

ప్రభుత్వ విధానాలతో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కార్మిక వర్గ ఐక్య పోరాటాలే శరణ్యం అని పలువురు వక్తలు అన్నారు. కాశీబుగ్గ అక్షర కళాశాల ఆవరణలో సీఐటీయూ పలాస మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కార్మిక సదస్సు నిర్వహించారు.ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి,వివిధ కార్మిక సంఘాల నాయకులు యం లావణ్య, బి నిర్మల,పి భూదేవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కనీస హక్కులు కాలరాస్తూ కార్పొరేట్లకు దోచి పెడుతున్నాయని అన్నారు. కార్పొరేట్ల లాభాలకు కార్మిక చట్టాలే ఆటంకం అని వాటిని రద్దు చేసి లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికుల నెత్తిన బండ మోపారని అన్నారు.కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని,పి యఫ్,ఇ యస్ ఐ వంటి కనీస భద్రతా చట్టాలు కల్పించకుండా వెట్టి చాకిరీకి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని దినం స్థానంలో పది గంటలు, పన్నెండు గంటలు పని చెయ్యాలని కార్పొరేట్లు కొత్త నినాదం తో ..ప్రభుత్వాలు వంతపాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు.కార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మే 20 వ తేదీన దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సిద్ధం అవుతున్నారని,కార్మిక వర్గం ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమ్మె ద్వారా ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు.కార్యక్రమంలో కాష్యూ యూనియన్ నాయకులు అంబటి ఆనందరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పి పద్మావతి ,భవాని,యస్ నిర్మల,మధ్యాహ్నం భోజన పథకం కార్మిక సంఘం నాయకులు వై మనమ్మ,పుణ్యావతి,ఆశ యూనియన్ నాయకులు పి పార్వతి,ఐ యజ్ఞ ,యస్ లలిత,ఎన్ ద్రౌపది,యల్ పుణ్యావతి,స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకులు బి స్వాతి,తదితరులు తో పాటు ఆయా సంఘాల కార్మికులు పాల్గొన్నారు.సదస్సు అనంతరం సీఐటీయూ మండల కన్వీనింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కన్వీనర్ గా యం లావణ్య,కమిటీ సభ్యులుగా ఎ ఆనందరావు, బి శశిరేఖ,ఐ యజ్ఞ,బి నిర్మల,యస్ లలిత,బి తిరుపతి,కె వెంకటి,టి సింహాద్రి,బి స్వాతి తదితరులుతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తెదేపా నేతలు భూ ఆక్రమణలు పై సమగ్ర విచారణ జరిపించాలి.

## పలాస తహాశీల్దార్ ను కోరిన స్థానిక వైసీపీ నాయకులు.



పలాస,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్.

గడచిన కాలంలో స్థానిక తెదేపా నేతలు అనేక భూ ఆక్రమణలకు పాల్పడ్డారని వాటిపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని వైసిపి నేతలు పలువురు కోరారు. ఈ మేరకు పలాస లో గల తహాశీల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ టీ కళ్యాణ చక్రవర్తికి గురువారం వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూ అక్రమణలు చేసి ఉన్నారని స్థానిక తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నేతలు ఇటీవల ఫిర్యాదు చేసియున్నారని,దీనిని తాము చాలా శుభ పరిణామంగా భావిస్తూ ఉన్నామని అన్నారు.దీనికి కొనసాగింపుగా పట్టణ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ తరఫున పట్టణంలో జరుగుతున్న టిడిపి నాయకుల భూ ఆక్రమణలను రెవెన్యూశాఖ అధికారులు ముందు ఉంచుతున్నామని ,వీటిపైన సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు.పలాస పరిధి పురుషోత్తపురం రెవిన్యూ గ్రామ పరిధి సర్వేనెంబర్ 51 లో సుమారు నాలుగు ఎకరాలు భూమిని పట్టణ టిడిపి నాయకులు పద్మనాభపురం సర్వేనెంబర్ 395/1, 362/2%దీ , 362/7ూా% నంబర్లలో తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసి ఉన్నారని,అలాగే కాశీబుగ్గ సర్వేనెంబర్ 234/1 తప్పుడు రిజిస్ట్రేషన్ చేసి పురుషోత్తపురం సర్వేనెంబర్ 51 యొక్క ప్రభుత్వ భూమిని ఫ్లాట్లుగా మార్చి అమ్మేసి ఉన్నారని అన్నారు.పలాస పరిధి అనంతపురం గ్రామ పరిధి సర్వే నంబర్ 253 లో ఉన్న సుమారు 40 సెంట్లు శనీశ్వరుడు కొండ భాగాన్ని కిడ్నీ ఆసుపత్రి దగ్గర సత్యసాయి భవనం కు ఎదురుగా సుమారు 45 సెంట్లు కొండ భాగాన్ని కంకర తవ్వి చదును చేసి టిడిపి నాయకుడు తన బంధువులు,మిత్రులు పేరున పక్కన ఉన్న సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకున్నారని,సదరు భూమి పైన రెవెన్యూశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పలాస పరిధి పద్మనాభపురం రెవిన్యూ సర్వేనెంబర్ 362/5 సూది కొండ నుండి పద్మనాభపురం సమీపం గుండా ఏఎంసి గోడౌన్ వెనుక భాగం నుండి పద్మనాభపురం తాళ్ళ చెరువుకు వెళ్లే వరద కాలువ సుమారు 2 ఎకరాల 31 సెంట్లు ప్రభుత్వ భూమిని కొంతమంది టిడిపి నాయకులు ఆక్రమణ చేసి ఫ్లాట్లుగా మార్చి చాలామందికి అమ్మివేసి కోట్లాది రూపాయలు దండుకొన్నారని,ఇదివరకు నాటి టెక్కలి సబ్ కలెక్టర్ వికాస్ మర్మత్ స్వాధీనం చేసుకుని అది ప్రభుత్వ భూమని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.అయినను సదరు భూములో హెచ్చరిక బోర్డులను తొలగించి మరల వారి ఆధీనంలో ఉంచుకొని ఉన్నారని సదరు భూమిపైన సమగ్ర విచారణ జరిపి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుతున్నామని అన్నారు.వినతి పత్రాన్ని అందజేసిన వారిలో వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి,వైసిపి నాయకులు బత్తిన హేమేశ్వరరావు,అంబటి ఆనంద్,బమ్మిడి సంతోష్ కుమార్,తూముల శ్రీనివాసరావు,బమ్మిడి దుర్యోధనరావు, దువ్వాడ రవి,కంచరాన భాస్కరరావు,గొండు మోహనరావు,గుజ్జు జోగారావు,వాయలపల్లి లక్ష్మణ్,బోనెల రవి,నర్తు వెంకటరమణ, నెయ్యల శివ తదితరులు ఉన్నారు.

# నిధులు కాజేసేందుకు టీడీపీ కుట్ర



**పూసపాటిరేగ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :** తాము నిర్మించిన గ్రావెల్ రహదారికి ఇంకా ఎటువంటి బిల్లు అవలేదని, అటువంటి రహదారిని సొమ్ము చేసుకునేందుకు తెదేపా నాయకులు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారు అంటూ వైకాపా నాయకులు ఆరోపించారు. మండలంలోని చౌడువాడ పంచాయతీ కోనయపాలెం గ్రామం నుంచి చింతపల్లి వరకు వేసిన గ్రావెల్ రహదారి నిర్మాణంపై తెదేపా నాయకులు చేస్తున్న మాయాజాలంపై వైకాపా నాయకులు విలేకరుల సమావేశాన్ని కోనాయిపాలెం గ్రామంలో గురువారం నిర్వహించారు.వైకాపా నాయకుడు మంగం నాగబాబు నాయకులు పబ్బిరెడ్డి అప్పడుదొర, శ్రావణ్, రామస్వామి, నారాయణ అప్పారావులతో కలిసి మాట్లాడుతూ తెదేపా నాయకుల తీరు డబ్బుకు దాసోహంగా మారి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు అంటూ మండిపడ్డారు. చింతపల్లిలో సామలమ్మ గ్రామదేవత పండుగను దృష్టిలో ఉంచుకొని కోనయపాలెం నుంచి చింతపల్లి వరకు రెండుంపావు కిలో మీటర్ల మేర గ్రావెల్ రహదారిని వైకాపా నాయకుడు పబ్బిరెడ్డి అప్ప డు దొరతో పాటు తాను కూడా భాగస్వాములై గ్రావెల్ రహదారిని ఏడాదిన్నర కిందట నిర్మించినట్లు వైకాపా నాయకులు నాగబాబు వివరించారు. తాము భాగస్వాములై నిర్మించిన రహదారికి ఇంకా ఎటువంటి బిల్లు కూడా కాలేదని,బిల్లు ఆలస్యం కావడంతో కల్వర్టులు కూడా నిర్మించేందుకు పైపులు సిద్ధం చేసినట్లు నాగబాబు తెలిపారు. పైపులు సిద్ధం చేసిన తరువాత తెదేపా నాయకులైన పసుపులేటి శ్రీనివాసరావు,గోపి బ్రదర్స్ తనను ఆశ్రయించి రహదారిని మీరు నిర్మించుకున్నారని, మాకు కల్వర్టుల పని ఇస్తే ఎంపీ కలిసి అప్పలనాయుడు గ్రాంట్ లో బిల్లు చేసుకుంటామని నమ్మబలికే ప్రయత్నం చేశారంటూ నాగబాబు అన్నారు. అందుకు తాము కూడా సమ్మతించి గ్రావెల్ రోడ్డు కాకుండా కల్వర్టుల వర్క్ కు సమతించామని, పైపులు కయ్యే ఖర్చును కూడా ఇచ్చేస్తామంటూ తెదేపా నాయకులు చెప్పడంతో అందుకు కూడా అంగీకరించిన విషయాన్ని నాగబాబు గుర్తు చేశారు. ఇంత జరిగాక తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసరావు అన్న మాటను నిలబెట్టుకోకుండా ఎంపీ గ్రాంట్ లో కాకుండా అరకుందో ఫార్మా పరిశ్రమ సి ఎస్ ఆర్ నిధులతో పైకి కల్వర్టు పనులను కాకుండా ఏకంగా రహదారినే నిర్మించినట్లు పరిశ్రమ ఇంజనీర్లతో కొలతలు వేయించి తాము వేసిన రహదారిని తెదేపా నాయకులు వేసినట్లు నిధులు దిగమింగే ప్రయత్నం చేస్తున్నారంటూ వైకాపా నాయకులు నాగబాబు తో పాటు శ్రావణ్, అప్పడు రెడ్డి, రామ స్వాములు ఆరోపిస్తూ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై పరిశ్రమ యాజమాన్యాన్ని కూడా కలుస్తామని, వాస్తవాలను పరిశ్రమ యాజమాన్యానికి వివరించే ప్రయత్నం చేస్తామంటూ ఈ సందర్భంగా విలేకరుల వద్ద తమ గూడును వైకాపా నాయకులు వెల్లబోసుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో రహదారికి భూములు ఇచ్చిన రైతులు కూడా పలువురు పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగుతో లాభాలు



**బలిజిపేట:** బలిజిపేట పేట మండలం వెంగళరాయపురం గ్రామంలో జరిగిన వ్యవసాయ,వెలుగు మరియు ప్రకృతి వ్యవసాయ శాఖల గ్రామస్థాయి సమన్వయ సమావేశం మరియు ర్యాలీలో మూడడ్ల శ్రావణ్ కుమార్ ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాలు సాగు వలన రైతుకి,భూమికి, పర్యావరణానికి మరియు ప్రధాన పంట వినియోగదారానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ రకాల విత్తనాలను వేయడం వలన ఎకరాకు సుమారు ఎనిమిది మెట్రిక్ టన్నుల పచ్చిరొట్ట ఎరువు లభించడంతోజీవ వైవిధ్యముతో పాటు భూమిలో సేంద్రీయ కర్బన శాతము పెరుగుతుందని, వివిధ రకాల వేర్లు వివిధ లోతుల్లో భూములోనికి చొచ్చుకు పోవడం వలన భూమి గుల్లబారి నీటిని పట్టి ఉంచే గుణం పెరగడం వలన తేమ శాతం పెరుగుతుందని తద్వారా తర్వాత వేసిన పంటలు నీటి ఎద్దడి నుండి తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయని, ప్రధాన పంటకు అన్ని రకాల సూక్ష్మ మరియు స్థూల పోషకాలు లభించడంతో పంటకు ప్రకృతి వైపరీత్యాలను, తెగుళ్ల మరియు పురుగులను తట్టుకునే శక్తి వస్తుందని వివరించారు. భూమిని పచ్చదనంతో కప్పి ఉంచడం వలన భూతాపము తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందని వివరించారు. ఈ రకమైన అన్ని ప్రయోజనాల వలన రైతుకు రసాయన ఎరువులు పెట్టుబడి తగ్గి నాణ్యమైన ఆరోగ్యకరమైన అధిక దిగుబడి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో%వాూూ, ూూ%, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, లక్ష్మి తిరుపతి రావు తోపాటు గ్రామ సర్పంచ్ మరియు పెద్దలు రైతులు పాల్గొన్నారు

## గ్రామ సభలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన




**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 17 (మేజర్** గుమ్మలక్ష్మీపురం మండలం, చెముడుగూడ పంచాయతీ కేంద్రంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ప్రకృతి వ్యవసాయంపై గిరిజనులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం మండల యూనిట్ ఇన్చార్జి కె.భూషణ్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ సంబంధించిన నవధాన్యాలు పి ఎం డి ఎస్ విత్తనాలను రైతులకు, అధికారులకు వాటి వల్ల ఉపయోగము లాభాలను గురించి వివరించారు. ఒక ఎకరాకు 18 నుండి 30 రకాలు విత్తనాలు, అలాగే ఒక ఎకరాకు 12 కేజీల నుండి 25 కేజీలు విత్తనాలు అవసరం పై వివరిస్తూ ఇందులో పప్పు దినుసులు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, తీగజాతులు, సుగంధ ద్రవ్యాలు కొన్ని రకాల కూరగాయలు విత్తనాలు మరియు ఆర్ ఎస్ కె సహకారంతో పిల్లి పెసర, కట్టె జనము, జిలుగులు కలిపి రైతులు పొలంలో వేసుకుంటే అధిక లాభాలను ఆశించవచ్చు అని అన్నారు. దీంతో భూమికి కావలసిన భూసారం మొక్కకు కావాలని, పోషకాలు పుష్కలముగా నించి వానపాములని ఉత్పత్తి చేసి దానివలన వేసుకున్న పంటలను మంచి దిగుబడులు సాధించి ఎటువంటి ఎరువులు, పురుగుమందులు లేకుండా మంచి దిగుబడితో సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, మాజీ సర్పంచ్ ఎన్. నాగేశ్వరరావు, పిసా ప్రెసిడెంట్, సెక్రటరీ, హెల్త్ సిబ్బంది, ఆశా వర్కర్లు, సిహెచ్ డబ్ల్యూ, అగ్రికల్చర్ అసిస్టెంట్ చైతన్య, ఐసిఆర్పిఎస్ పద్మ, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## పెదబోగిలిలో గ్రామసభ



**సీతానగరం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** మండలంలో పెదభొగిలి పంచాయతీ కార్యాలయం వద్ద ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి శశిభూషణ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు పైన సమీక్షించారు అలాగే వివిధ అంశాల పైన ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సేకరించి ప్రధానంగా సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడంతో వివిధ రకాల సేవాలు ఆగుతున్నాయని విద్యుత్ బిల్లులు కట్టేందుకు వెళ్ళ లేకపోతున్నామని విద్యుత్ శాఖ అధికారులు బిల్లు కలెక్టర్ రాకపోవడంతో మీసేవ కేంద్రాలతో ద్వారా కట్టడంతో ఐదు రూపాయల అదనంగా చెల్లించవలసి వస్తుందని వారు ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమస్యలతోపాటు పలు రకాల సమస్య దృష్టికి తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో కేకే కుమార్ వర్మ వైస్ ప్రెసిడెంట్ కే అరవింద్ కుమార్ గ్రామ పెద్దలు ఎస్ హరి గోపాలరావు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పాఠశాల ఆకస్మిక తనిఖీ



**పూసపాటిరేగ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఉండడంతో పిల్లల సంఖ్య పాఠశాలలో మరింత చేరువయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి పాపి నాయుడు అన్నారు.మండలంలోని కందివలస ప్రాథమికోన్నత పాఠశాల ను మండల విద్యాధికారి పాపి నాయుడు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ గణేష్, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావులతో కలిసి మధ్యాహ్నం భోజన వంటకాలను రుచి చూశారు.వంటకాలలో నాణ్యత పెరగడంతో పాటు సుచి శుభ్రత ఉండే విధంగా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఈ సందర్భంగా వంట నిర్వాహకులకు పలు సూచనలను ఎంఈఓ అందించారు.పాఠశాలలో విద్యార్థుల బోధన సామర్థ్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## గాయపడిన మహిళను సర్పంచ్ పరామర్శ



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 17 (మేజర్ న్యూస్):** మండలంలోని జెకె పాడు గ్రామానికి చెందిన ఎం.శోభ ఇటీవల బైక్ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగలడంతో మెరుగైన వైద్య చికిత్సకు విశాఖపట్నం శ్రీ శివాని హాస్పిటల్ లో తలకు ఆపరేషన్ నిర్వహించారు. ఈ మేరకు ఎల్విన్ పేట గ్రామ సర్పంచ్ ఆర్.చైతన్ ప్రవంతి విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న గిరిజన మహిళను గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిరిజనుల వైద్యానికి కూటమి ప్రభుత్వము నిధులు కేటాయించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమె కోరారు.

## అంబేద్కర్‌ని అవమానించిన దోషులను శిక్షించాలి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:** శంఖవరం గ్రామంలో భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నెల్లిమర్లలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున ఆయనను అవమానించేలా దుండగులు ప్రవర్తించారని ఆవేదన వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి సంఘటనలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని, నివారించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోందని రేగాన ధ్వజమెత్తారు. ఇప్పుడైనా స్పందించి, శంఖవరం ఘటనలో దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ రిజర్వేషన్లన వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం



**పాచిపెంట, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీలుగా వర్గీకరణకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై టీడీపీకి చెందిన ఎస్సీ సామాజిక వర్గీయులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రతెలుగుదేశం పార్టీ మంగళగిరి వారు ఆదేశాల మేరకు పాలకొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి ఆదేశాల మేరకు పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం పాలకొండ నగర పంచాయతీ రెండో వార్డ్ ఎస్సీ కౌన్సిలర్ ఆకుల మల్లేశ్వరి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ ఎస్సీ డైరెక్టర్లు అందరూ కలిసి ఆంధ్ర ప్రదేశ్ లో ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ లను ఏ బి సి డి లుగా వర్గీకరణ చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ క్యాబినెట్ ఆమోదం తెలియజేసి నందుకు, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కి కూటమి ప్రభుత్వం మంత్రులకు మొత్తం క్యాబినెట్ సభ్యులకు కృతజ్ఞతలు కూడిన ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల మల్లీశ్వరి మాట్లాడుతూ ఎస్సీల్లో ఉన్న ఉమ్మడి రిజర్వేషన్ల వలన ఎస్సీల్లో ఉన్న ఉప కులాలు వారికి విద్య, ఉద్యోగం ఉపాధి రాజకీయాల్లో సమానం అవకాశాలు పొందలేదు అనే అంశం గుర్తించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎస్సీల్లో ఉన్నవారందరికీ సమాన అవకాశాలు వారి జనాభా నిష్పత్తి ఆధారంగా ఉపాధి, విద్య ఉద్యోగాలతో రావాలని డిమాండ్ తో జరిగిన ప్రజా ఉద్యమాలనకు ఆనాడు నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఈ సమస్య పరిష్కారం కొరకు జస్టిస్ రామచంద్రరావు కమిషన్ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా 1997 సంవత్సరంలో ఎస్సీల్లో ఉమ్మడి రిజర్వేషన్లలో ఏబీసీలుగా విభజిస్తూ ఆనాడు ఎస్సీ వర్గీకరణకు పునాది వేసిన చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. మార్కెట్ కమిటీ డైరెక్టర్ యామల రత్నకుమారి మాట్లాడుతూ మాలమహానాడు వారు వారికి అన్యాయం జరిగిందని సుప్రీం కోర్టుకు ఆశ్రయించడం పిదప ఆ వర్గీకరణను రద్దు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేము తెలియజేస్తున్నాము. ఆ తర్వాత వచ్చిన ఏ పార్టీలు కూడాను వైసీపీ గానీ ఈ అంశాన్ని ముందుకు వెళ్లే పరిస్థితి లేనప్పుడు 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణకు మేము కట్టుబడి ఉన్నాము.. ఎస్సీల్లో ఉన్న ఉప కులాల వారికి మేము న్యాయం చేయడానికి మా వంతు మేం ప్రయత్నం చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి అలాగే సుప్రీం కోర్టు ధర్మాసనం ఏడుగురు సభ్యులతో కూడిన తీర్పును అనుసరించి ఉప కులాల వారికి న్యాయం జరిగిందని మేము భావిస్తున్నాం అని తెలియజేసిన తర్వాత ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని భారతదేశంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల్లో ఉన్న ఉప కులాలకు న్యాయం చేయడానికి మీ వంతు మీరు కృషి చేయవలసిన విధంగా ఇచ్చిన తీర్పును ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో సుప్రీం కోర్టు ఇచ్చిన అనుసరించి రిటైర్ట్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రాను కమిషన్ చైర్మన్‌గా వేస్తూ ఎస్సీల్లో ఉన్న ఉపకులాల వారిగా విద్య, ఉద్యోగం రంగాల్లో జరుగుతున్న వ్యత్యాసాలను తెలుసుకోవాలని కమిషన్ రిపోర్టు కోరింది.

టీడీపీ నాయకుడు సబ్బా నానాజీ మాట్లాడుతూ కమిషనర్ రిపోర్టు కోరిన నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి కమిషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఈ రోజు ఎస్సీల్లో ఉన్న ఉమ్మడి రిజర్వేషన్ 15 శాతాన్ని రెల్లి కులమునకు ఒక శాతం, మాదిగ ఉప కులాల వారికి 6.5 శాతం, మాలల ఉప కులాల వారికి 7.5 శాతం విభజిస్తూ ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ ఆమోదించి నందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. అలాగే అతి కొద్ది నెలల్లో రాబోయే డీఎస్సీ పరీక్షల్లో కూడా ఈ వర్గీకరణ నిర్ణయంతో ముందుకు వెళ్తుందని చంద్రబాబునాయుడుకు మరోసారి ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొప్పర సుభాషిణి, మోర మోహనరావు, రెండో వార్డు కౌన్సిలర్ ప్రతినిధి ఆకుల కుమార్, ఎస్సీ టీడీపీ నాయకులు మొయ్య శోభారాణి, మజ్జి వెంకటరావు, పర్వి పృద్వీరాం, గడసాన విజయ, తోట ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ట్రాక్టర్ ఢీ

## 10 మందికి గాయాలు



**సీతానగరం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** మండలంలో ట్రాక్టర్ ఆటో ఢీకొన్న సంఘటనలో పదిమందికి స్వల్ప గాయాలు తగినయి స్థానికులు అందించిన వివరాలు ప్రకారం రంగంపేట గ్రామానికి చెందిన యళ్ల అప్పల నరసమ్మ. యళ్ల సింహాచలమ్మ. గొర్జ జయమ్మ .బొంగు సరస్వతి. పెంట గౌరమ్మ .పొట్నూరు పైడితల్లి .వంగపండు సత్యవతి వీళ్లు చినబోగిలి గ్రామంలో ఉన్న గ్రామీణ వికాస్ బ్యాంక్ కి గ్రామంలో ఉన్న ఆటోలో వెళ్లి పని ముగించుకుని తిరిగి వస్తుండగా కాఖాపేట గ్రామానికి చెందిన నక్క భార్గవి కూడా చినబోగిలిలో ఆటో ఎక్కడం తో ఆటో డ్రైవర్ తో సహా మొత్తం 12 మంది ఆటోలో ప్రయాణిస్తుండగా కాసాపేట ఎస్ వి డి డాబా వద్ద ముందు వెళ్తున్న ట్రాక్టర్ సడన్ బ్రేక్ వేయడంతో వెనక నుండి వెళ్తున్న ఆటో అదుపుతప్పి ట్రాక్టర్ను డీ కొట్టడం జరిగింది . ఈ సంఘటనలో పదిమందికి గాయాలు తగిలాయి. స్థానికుల సహకారంతో బొబ్బిలి ప్రభుత్వ హాస్పిటలకు వైద్యం నిమిత్తం తరలించడం జరిగింది. భార్గవికి తీవ్ర గాయాలు తగిలాయని తెలుస్తుంది ఈ సంఘటనపై సీతానగరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రమాదం కి కారణమైన ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్కు పోలీసులు తరలించారు.

# పలు అభివృద్ధి పనులపై గ్రామ సభలో తీర్మానం



**సీతానగరం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** మండలం కొత్తవలస లో సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడు అధ్యక్షతన గురువారం గ్రామ నిర్వహించరు.నిర్వహించిన గ్రామసభ పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామసభలో ప్రతిఒక్కరూ పాల్గొని పంచాయతీ అభివృద్ధికి సలహాలు, సూచనాలు ఇవ్వాలని తెలిపారు.తమ గ్రామం ప్రజలు సమిష్టిగా స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దమన్నారు.ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి ఈ గ్రామసభలు ఎంతో ఉపయోగపడతాయని కదిరి సర్పంచ్ అన్నారు.2025 %-% 26 పనులకు సంబంధించిన ప్రణాళికను గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు, తాగునీరు, వ్యవసాయ అనుసంధానం చెరువుల్లో పూడికతీత పనులు తదితర వాటిని ప్రణాళికను సిద్ధం చేసి వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి పనులను గుర్తించారు.పంచాయతీల్లో రోడ్లు, పారిశుధ్యం, డ్రెయినేజీ, తదితర పనులకు తీర్మానాలు చేశారు.గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామసభలో చర్చించారు. ప్రణాళిక తయారు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 17,మేజర్ న్యూస్:** మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈమేరకు సుస్థిరమైన ఆర్థిక తోడ్పాటు నిమిత్తం జీవనోపాదుల కార్యక్రమము ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు సర్వే పూర్తి చేయడం జరిగిందని పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (డి.ఆర్.డి ఏ) ఎం సుధారాణి అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సమాఖ్య ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి వివో ఏలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన రుణాలు మంజూరు నిమిత్తం జీవనోపాదుల పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా స్త్రీ నిధి రుణాలు మంజూరుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాల్సి ఉందని ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి వెలుగు సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక అభివృద్ధికి సంబంధించి చేపట్టిన సర్వే మేరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్త్రీ నిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హేమలత, వెలుగు ఐబి సింహాచలం ఎఫ్ పి ఓ కె భారతి, మండల వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు,సి సి లు చందాన తిరుపతిరావు,బొంగు రామినాయు డు, వి లక్ష్మణరావు,తోయక చంద్ర మోహన్ , మరియదాసు, వివోఏలు వావిలపల్లి స్వాతి, ఇజ్జురోతు గౌరీ, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి,పిల్లి విజయ,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గ్రామీణ యువత రాణించాలి



**సీతంపేట ఏప్రిల్ 17మేజర్ న్యూస్ :** క్రీడల్లో గ్రామీణ యువత రాణించాలని జిల్లా ఎస్ పి మాధవ రెడ్డి హితవు పలికారు. గురువారం పోలీస్ ల ఆధ్వర్యంలో దోనుబాయ్ లో జరిగిన మెగా వాలీబాల్ ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..పోలీసులు ప్రజల్లో భాగమే నని, ఏదయినా సమస్య వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో ధైర్యంగా ఫిర్యాదు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. అలాగే యువత మత్తు పదార్థాలుకు బానిసలు కావొద్దని, హెల్మెట్ ధరించాలని యువత కు ఎస్పీ మాధవి రెడ్డి అన్నారు. అనంతరం వాలీ బాల్ పోటీల్లో ప్రథమ స్థానం పొందిన దుగ్గి జట్టుకు 5000రూపాయలు ప్రైజ్ మని, వాలీ బాల్ కిట్టు ఎస్పీ మాధవరెడ్డి అందించారు. ఈ కార్యక్రమం లో డి ఎస్ పి రాంబాబు, సి ఐ చెంద్రశేఖర్, దోనుబాయ్, సీతంపేట, బత్తిలి ఎస్ ఐ లు మస్తాన్, అమ్మన్న రావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడలో ఘనంగా పోషన్ పక్వాడి కార్యక్రమం



**సీతంపేట ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** సీతంపేట సి డి పి ఓ పరిధిలో గురువారం గాటి గుమ్మడిలో పోషన్ పక్వాడి పక్షోత్సవాలు కార్యక్రమం సిడిపి ఓ రంగ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.పోషన్ పక్వాడి పై అంగన్వాడీ కార్యకర్తలు తమ గ్రామాల్లో తల్లులకు చైతన్య పరచాలి అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బిడ్డక ప్రధాన్ సూపెర్వైజర్ జియా ఉన్నిస్ బేగం అంగన్వాడీ కార్యకర్త అంజలి తో పాటు సెక్టార్ పరిధిలో గల అంగన్వాడీ కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన కార్యక్రమాలు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పై తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో గురువారం అవగాహన కార్యక్రమాలను ప్రచార రథంపై ఏర్పాటు చేశారు. ఈ మేరకు తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బుద్దేశ్వర రావు మాట్లాడుతూ, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ప్రాణాంతకం కాకపోయినప్పటికీ తగు మేరకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలుషితమైన నీటిని త్రాగడం వలన, కుటుంబ సభ్యుల నుంచి వారసత్వంగా కూడా సంక్రమిస్తుందని అన్నారు. అయితే ఈ వ్యాధి పట్ల ప్రజలు, రోగులు ఎవరూ కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన ఏర్పాటు చేసేందుకు గాను ప్రచార రథాన్ని కూడా ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రజలు తగుమేరకు స్వచ్ఛమైన ఆహార పదార్థాలను, నీటిని త్రాగాలని, బయట దొరికే ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తినకుండా ఉండాలనీ కోరారు. అయితే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల తగుమేరకు మందులను సరఫరా చేస్తున్నామని ఈ మేరకు ఎవరికైనా ఈ వ్యాధి ఉన్నట్లయితే తక్షణమే అందుబాటులో ఉన్న వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ మేరకు తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పలు గ్రామాలలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో వసతి గృహాల్లోనూ గురువారం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు పి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేపరు బ్యాలెట్ లే ఎన్నికల నిర్వహణకు మేలు




**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** పారదర్శకతతో కూడుకున్న పేపర్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణకు మేలని కురుపాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చెన్నారావు సూచించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, భవిష్యత్తులో జరగబోవు అన్ని ఎన్నికలకు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు బాలెట్ పేపర్లతో కూడుకున్న ఎన్నికలే మేలని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ వియంలో పై చర్చ జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సంబంధిత అధికారుల సమక్షంలో కురుపాం నియోజకవర్గంలో గల అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పార్టీ ప్రతినిధులతో భేటీ నిర్వహించడం అయినదని అన్నారు. ఈ మేరకు ఓటింగ్ విషయంలో తప్పిదాలు, అవకతవకలు జరుగుతున్నాయని, ఈవీఎంలు ట్యాంపరింగ్ జరుగుతున్నాయని, దేశవ్యాప్తంగా ఇప్పటికే చాలా అనుమానాలు తలెత్తుతున్నాయని అన్నారు. అవన్నీ వాస్తవాలను దేశ విదేశాలకు చెందిన పలువురు ప్రతినిధులు అనుమానం వ్యక్తం చేశారని అన్నారు. ఈవీఎంలను సులువుగా హాక్ చేయొచ్చని, అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బర్డ్ స్పష్టికరించారని అన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై ఇటీవల టెస్లా, స్పేస్ ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ కూడా ఈవీఎం లను తొలగించాలని సూచించారని అన్నారు. సాంకేతికత ఏఐ ద్వారా ఈ విషయంలో హాక్ అయ్యేందుకు అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు, పారదర్శకతకు సంస్థ పూర్తిగా బాధ్యత వహించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు స్వస్తి పలకాలని తెలిపారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా జరగబోవు ఎన్నికలకు పేపర్ బ్యాలెట్ లను వినియోగించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 17 , మేజర్ న్యూస్:** అగ్నిమాపక వారోత్సవాలలో భాగముగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అగ్నిమాపక సంస్థ గుమ్మలక్ష్మీపురం ఎస్ఐ వారి బృందం అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగించారు. ఈ మేరకు అగ్నిమాపక కేంద్రం ఇన్చార్జ్ అగ్ని ప్రమాదాలు నుంచి ఏ విధముగా కాపాడుకోవాలో విద్యార్థులకు వివరించారు. గ్యాస్ సిలెండర్ మంటలు ఏ విధముగా ఆర్పాలో డెమో ఇచ్చారు. విద్యార్థులు కూడా డెమోలో ధైర్యముగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.టి. శ్రీవరం, ఎన్ ఎస్ ఎస్ పిఓలు రామయ్య, శ్రీవాణి, కృష్ణారావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీషిరిడి సాయిబాబాను దర్శించుకున్న డిఆర్డిఏ పిడి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబాను గురువారం పార్వతీ పురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి దర్శించుకున్నారు. ఈసందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి శ్రీషిరిడి సాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పూజా కార్యక్రమాలు అనం తరం ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనివాసరావు ప్రాజెక్టు డైరెక్టర్ కు ఆశీర్వచనములు అందజేశారు. అదే విధంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ప్రసాదమును అందజేశారు. ఈకార్య క్రమంలో మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, క్లస్టర్ కోఆర్డినేటర్ లు చందాన తిరుపతి రావు, బొంగు రామినాయుడు, తోయక చంద్రమోహన్, వి లక్ష్మణ రావు,కొప్పర రమేష్ ,ఉడమల శాంతికుమారి, తదితరులు పాల్గొన్నారు.




## వర్మీ కంపోస్టు తయారు జరగాలి: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :**పంచాయితీల్లో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రాల్లో తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసి వర్మీ కంపోస్టు తయారు జరగాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమావేశ మందిరం నుంచి తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఆర్డీఎస్ అధికారులతో స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్రా, డ్రై డే, వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నెలా మూడో శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో ఈ సారి "ఇ వేస్ట్" సేకరణ థీమ్ నిర్వహిస్తున్నందున యాక్షన్ ప్లాన్ ను నోడల్ అధికారులకు అందజేయాలని అన్నారు. ఇ వేస్ట్ సేకరణలో భాగంగా అన్ని శాఖలలో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలను సేకరించి నిల్వగదిలో ఉంచాలని సూచించారు. ఎంత మేర డిస్పోజల్ చేసింది, ఎన్ని కేజిల వరకు సేకరించింది వివరాలను అందించాలని ఆదేశించారు. పంచాయితీల్లో ఇంటింటికీ వెళ్లి చేకరించిన చెత్త ను తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్ట్ వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో నీటి వనరులు వృద్ధికి చెరువులు, బావులు, చెక్ డ్యామ్ లు, కాలువల అభివృద్ధికి గ్రామ సభలు నిర్వహించి పనులను గుర్తించాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పశుగ్రాస క్షేత్రాలు పెంపకం జిల్లాలో పది వేల ఎకరాల్లో సాగు లక్ష్యం కాగా మండలంలో వేయి ఎకరాల లక్ష్యంగా రైతులకు ప్రోత్సహించాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కాంపోనెంట్ లో వ్యవసాయ పంటల మార్పిడి చేసి అయిల్ ఫామ్, ఉద్యాన పంటలైన మామిడి, జీడి, అంతర పంటగా సింహాచలం పైనాపిల్ సాగుకు ఊతం ఇవ్వాలని అన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్, ఎక్కువ విస్తీర్ణంలోని ప్రభుత్వ భూముల్లో మొక్కలను పెద్ద ఎత్తున నాటేందుకు ప్రాంతాలను గుర్తించాలన్నారు. శక్తి యాప్, మన మిత్ర యాప్ లో ఏ ఏ సేవలు అందుబాటులో ఉన్నాయో విస్తృతంగా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, కె.ఆర్.సి.డిప్యూటీ కలక్టర్ ధర్మ చంద్ర రెడ్డి , జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామ చంద్ర రావు. జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకర్ రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.మన్మథ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధా రాణి , ముఖ్య జిల్లా ఉద్యాన వన అధికారి శ్యామల, జిల్లా పంచాయితీ అధికారి టి.కొండల రావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారిఎం.డి. గయాజుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్డీఏ పీడీ సుధారాణికి ఘన సన్మానం



**గరుగుబిల్లి,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వెలుగు కార్యా లయంలో గురువారం జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణికి వెలుగు వివోఏలు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య ప్రత్యేక సమావేశంకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి హాజరైన నేపథ్యంలో వెలుగు వివోఏలు ఘనంగా సన్మానిం చారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణికి వెలుగు వివోఏలు వావిలపల్లి స్వాతి, ఇజ్జురోతు గౌరీ, గొట్టాపు జ్యోతి, పిల్లి విజయ, తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి మాట్లాడుతూ గరుగుబిల్లి మండ లానికి సంబంధించి వెలుగు ఆధ్వ ర్యంలో పనిచేస్తున్న వివోఏలు స్త్రీనిధి, బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు, ఉన్నతి రుణాలు మంజూరుకు సంబంధించి ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో అధిగమిం చడం జరుగుతోందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో వెలుగు వివోఏలు పనిచేయాలని కోరారు. ఈకార్యక్ర మంలో మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, తోయక చంద్ర మోహన్, వి లక్ష్మణరావు, వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ మెగా టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 17, (మేజర్ న్యూస్):** గత వారం రోజుల నుంచి కురుపాంలో జరిగిన 'కురుపాం మెగా టోర్నమెంట్' విజేతలకు తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైరు చర్ల వీర చంద్ర బహుమతులను అందజేశారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన విజేతలకు విజేతలకు కురుపాం టీమ్ కు మరియు రన్నర్స్ కొండవాడ టీమ్ కు ట్రోఫీలను వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వీరేష్ చంద్రదేవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతకి చాలా ముఖ్యమని, యువకులందరూ చెడు వ్యసనాలకు లోనవ్వకుండా క్రీడలు ఆటలపై మక్కువ చూపాలని సూచించారు. మంచి అలవాట్లను చేసుకొని శరీర మరియు మానసిక వికాసాని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అందవరపు కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ రమణమూర్తి కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

# మరణించిన పోలీసు కుటుంబానికి అండగా నిలిచిన బ్యాచ్ మేట్స్

**విజయనగరం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేసి, ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన ఎఆర్ కానిస్టేబులు కుటుంబానికి సహోద్యోగులు ఆర్థికంగా అండగా నిలిచి, ఇతర బ్యాచ్ పోలీసులకు ఆదర్శంగా నిలిచారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 17న అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - పోలీసుశాఖలో పని చేస్తూ ఇటీవల అనారోగ్య కారణాలతో సిహెచ్.గోపాలరావు అనే ఆర్మ్ డ్ రిజర్వు కానిస్టేబులు మరణించారన్నారు. ఈ కానిస్టేబులు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని భావించిన 2000సం. కు చెందిన ఎపిఎస్పీ మరియు ప్రస్తుతం ఎఆర్ కన్వర్షన్ గా బదిలీపై వచ్చి, ఎఆర్ లో విధులు నిర్వహిస్తున్న మిలీనియం బ్యాచ్ పోలీసు కానిస్టేబుళ్ళు స్వచ్ఛందంగా రూ.3.60 లక్షలను ప్రోగు చేసారన్నారు. అర్ధంతరంగా తమ కుటుంబ యజమానిని కోల్పోయి, ఆర్థికంగా నష్టపోయిన సమయంలో వారికి ప్రభుత్వం నుండి బెనిఫిట్స్ అందేంత వరకు వారి కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొనేందుకు ఈ మొత్తం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందన్నారు. చక్కని ఆలోచనతో నగదు ప్రోగు చేసేందుకు



స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 2000 మిలీనియం బ్యాచ్ ఎఆర్, ఎపిఎస్పీ పోలీసు కానిస్టేబుళ్ళను జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం సకాలంలో కల్పించే విధంగా చర్యలు చేపడతామని, వెంటనే దరఖాస్తు చేయాలని, ఇతర ధృవీకరణ పత్రాలను జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. 2000సం.లో ఎపిఎస్పీ కానిస్టేబుళ్ళుగా ఎంపికై ఎపిఎస్పీలో పనిచేస్తున్న కానిస్టేబుళ్ళు రూ.2.50లక్షలు ప్రోగు చేయగా, ఆర్మ్డ్ రిజర్వుకు కన్వర్షనుగా వచ్చిన పోలీసు కానిస్టేబుళ్ళు రూ. 1.10 లక్షలను ప్రోగు చేసారన్నారు. ప్రోగు చేసిన రూ.3.60 లక్షల నగదును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబులు సిహెచ్.గోపాలరావు సతీమణి సిహెచ్.శారదకు జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాస రావు, మిలినీయం బ్యాచ్ పోలీసు కానిస్టేబుళ్ళు ఎన్. వెంకటేశ్వరరావు, ఉమా మహేశ్వరరావు, టీ.పైడితల్లి, కృష్ణ మోహన్, శేషగిరి, రమేష్, మోహన్, రమేష్, హరి శంకర్, చిట్టిబాబు, సీతారాం, చక్రధర్, ప్రసాద్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. విజయనగరం నియోజకవర్గంలో కొండకరకాంలో 12 ఎకరాల్లో, నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలం మోదవలసలో 19.8 ఎకరాల్లో, గజపతినగరం నియోజకవర్గం బొండపల్లి మండలం కొండకిండాంలో 57 ఎకరాల్లో, రాజాం నియోజకవర్గం రేగిడి ఆమదాలవలస మండలం సంకిలిలో 20 ఎకరాల్లో, బొబ్బిలి నియోజకవర్గం రామభద్రాపురం మండలం కొట్టక్కిలోని 100 ఎకరాల్లో, చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మండలం కుమరాంలోని 10 ఎకరాల్లో, ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస మండలం బలిఘట్టంలోని 57 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. విజయవాడ ఏపి సచివాలయంలోని సిఎస్ సమావేశ మందిరం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజి ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎంఈ సర్వే, నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర తదితర అంశాలపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి కలెక్టర్ అంబేద్కర్, జెసి ఎస్.సేతు మాధవన్, వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టర్ ఛాంబర్ నుంచి పాల్గొన్నారు.

## ధార్మిక కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:** గ్రామాలలో ధార్మిక కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేవిధంగా చర్యలు చేపట్టాలని ఎస్ఐ బి గణేష్ సూచించారు. నెల్లిమర్ల పోలీసుస్టేషన్ లో గురువారం మహిళ పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో మతపరమైన కట్టాడాలు పరిరక్షణలో భాగంగా దేవాలయాలు, చర్చిలు, మసీదులు వద్ద గ్రామ పెద్దలు, యువత సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని వెల్లడించారు. సీసీ కెమెరాలు నేర నియంత్రణకు దోహదపడతాయని చెప్పారు. గంజాయి విక్రయాలు, వినియోగంపై సర్వే క్యూఆర్ కోడ్ ప్రతి గ్రామంలో వాట్స్ ప్ గ్రూపుల్లో పోస్టు చేసి ప్రజలు నుంచి సమాచారం సేకరించాలని సూచించారు. అలాగే శక్తి యాప్ ఉపయోగాలపై మహిళలకు వివరించాలని చెప్పారు.

## నిరంభ్యంతర పోరంబోకు భూమిలో ఇళ్లు కట్టుకున్న పేదలకు ఇళ్లపట్టాలకై దరఖాస్తులు ఆహ్వానం



**లక్కవరపుకోట, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:** మండలములో అన్ని గ్రామాలలో ఎవరైతే నిజమైన పేదలు ఆయా గ్రామాలలో ఎవరైతే నిరభ్యన్తర ఫోరమ్ బోకు భూములలో ఇల్లు కట్టుకుని జీవిస్తున్నారో వారి భూములను ప్రభుత్వ జి ఓ ఎం ఎస్ నెంబర్ 30 ప్రకారము రెగ్యులర్ చేసి అర్హత వున్నవారికి పట్టాలు ఇవ్వడం జరుగుతుంది అని ఎల్ కోట తహసీల్దార్ ప్రసాద రావు తెలిపారు గురువారం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు వి ఆర్ ఓ లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం ఎటువంటి నివాస స్థలాలను రెగ్యులర్ చేయనుందో వివరాలు తెలియజేసారు 150 గజాలలోపు పక్కా ఇల్లు లేదా రేకుల షెడ్ లేదా పక్కా ఇల్లు నిర్మించుకున్న వారికీ ఎటువంటి రెజిస్ట్రేషన్ రుసుము లేకుండా పట్టా ఇస్తాము అని బి పీ ఎల్ కుటుంబానికి చెంది నెల ఆదాయం 10 వేలు లోపు వున్నవారికి ఆయా కుటుంబాలలో ప్రభుత్వ వుద్యోగస్తులు లేని వారికీ స్వంత నాల్గు చక్రాల వాహనాలు (టాక్సీ బోర్డ్ మినహాయింపు )లేని వారు అర్హులు అని ఆయా గ్రామము 150 నుంచి 450 గజాల నిరభ్యంతర ఫోరమ్ బోకు స్థలాలను ప్రభుత్వ రిజిస్ట్రేషన్ నిబంధనలు అనుసరించి రెగ్యులర్ చేసి పట్టా ఇస్తామని తహసీల్దార్ తెలిపారు అర్హత వున్నా పేదవారు దరకాస్తు చేసుకునేలా ప్రిత్సహించాలని వి ఆర్ ఓ లకు సూచించారు ఈ సమావేశం లో డి టి రమేష్ ఆర్ ఐ సన్యాసిరావు వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం




**బొబ్బిలి ఏప్రిల్ 17: మేజర్ న్యూస్:** పాత బొబ్బిలి 2 అంగన్వాడీ కేంద్రం లో గురువారం ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం తోనే చిన్నారులు ఎదుగుదల ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారమును అందిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా చిన్నారులు ఎదుగుదల ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహారం తీసుకోవడం ద్వారా చిన్నారులు బరువు ఎత్తు పెరుగుతారని అన్నారు మహిళలు తమ కడుపులో ఉన్న బిడ్డ నుంచి రెండు సంవత్సరాలు వయస్సు వరకు ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు తల్లులకు 1000 డేస్ కేర్ గురించి అంటే తల్లి గర్భం దాల్చిన నుంచి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారము గురించి ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు ఏఎన్ఎం మహిళా పోలీస్ తల్లులు అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్బం కోసమే వైసీపీ డ్రామాలు: నాగార్జున



**విజయనగరం బ్యూరో,ఏప్రిల్ 17: మేజర్ న్యూస్ :** కులమతాలు పేరుతో రెచ్చగొట్టే మనస్తత్వం వైసీపీ పార్టీదని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. ఆ పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019లో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి వైసిపి అధికారంలోకి వచ్చిందని,అధికారం లోకి వచ్చాక ఏ వర్గానికి మేలు చేయకపోవడంతో ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేసిన బుద్ధి రాలేదని విమర్శించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిని బూచిగా చూపించి మతాలు మధ్య విధ్వంసం సృష్టించాలని వైసిపి ప్రయత్నించిందని ఆరోపించారు. తిరుమల,తిరుపతి దేవస్థానంపై మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదన్నారు.తిరుమల దేవస్థానంపై,పాలకవర్గంపై బురదజల్లి హిందువుల మనోభావాలను దెబ్బతీయాలని వైసీపీ చూస్తుందని మండిపడ్డారు. తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీలు అన్ని మతాల మనోభావాలను గౌరవిస్తున్నాయని,వైసీపీకి హిందూ మతం అంటే గౌరవం ఉందాని ప్రశ్నించారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భార్య అన్నా లేజీనోవా తిరుపతి వెళ్తే దాన్ని వైసిపి రాద్ధాంతం చేస్తుందన్నారు. రష్యా నుంచి వచ్చిన ఆమె డిక్లరేషన్ పై సంతకం చేసి, తలనీలాలు సమర్పించి అన్నదానం చేశారని తెలిపారు. మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లలో మీ కుటుంబ సభ్యులు ఎవరైనా డిక్లరేషన్ పై సంతకం చేశారాని ప్రశ్నించారు.భూమన కరుణాకర్ రెడ్డి రెండుసార్లు టీటీడీ చైర్మన్ చేశారని, ఆయనెప్పుడైనా డిక్లరేషన్ పై సంతకం చేశారని నిలదీశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో కరుణాకర్ రెడ్డి తప్ప ఇంకా ఎవరైనా హిందువులు చైర్మన్గా నియమించడానికి దొరకలేదా అని ప్రశ్నించారు. హిందువులకు దైవంతో సమానమైన గోశాలపై భూమాన పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని,వైసిపి హయాంలో తిరుమల గోశాలలో ఆవులకు,దూడలకు ఇచ్చే మందులు నాసిరకం అని విజిలెన్స్ నివేదిక ఇచ్చిందని విషయాన్ని గుర్తు చేశారు.గోశాలకు కాలం చెల్లిన మందులను సరఫరా చేశారన్నారు.వైసీపీ హయాంలో తిరుమలలో దర్శన టికెట్లను బుకింగ్ ఓపెన్ కాగానే దళారులు బుక్ చేసి అధిక ధరలకు అమ్మేవారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 30 వేల మంది దళారులను బ్లాక్ లో పెట్టింది వాస్తవం కాదాని అన్నారు.తిరుమలలో భక్తులందరికీ ఉన్నతమైన సేవలు అందుతున్నాయి అన్న విషయం వాస్తవం కాదని చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో దేవాలయాలన్నింటిని సాంప్రదాయబద్ధంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కర్రోతు నరసింగారావు,అకిరి ప్రసాదరావు,అల్తి బంగారు బాబు, కలిదిండి పాణిరాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమయపాలనంతా రైలుబండి దయ...!



**పార్వతీపురం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో పనిచేస్తున్న అధిక శాతం ఉద్యోగుల సమయపాలనంత రైలు బండి దయ మీదే ఆధారపడి ఉందని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ బి సి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, ఓబీసీ నియోజకవర్గ చైర్మన్ సిరిసిపెల్లి సాయి శ్రీనివాస్, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు గురువారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు పార్వతీపురం పట్టణం లోని బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మండల కార్యాలయాలు, వార్డు, గ్రామ సచివాలయాల్లో ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు సముదాయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. తమ పరిశీలనలో రెండు మూడు కార్యాలయాల్లో జిల్లా స్థాయి అధికారులు 11 గంటలలోపు కార్యాలయానికి రావడం జరిగిందన్నారు. మిగతా కార్యాలయాల్లో దాదాపు జిల్లా స్థాయి అధికారులు రాలేదు అన్నారు. కొన్ని కార్యాలయాల్లో ఇద్దరు ముగ్గురు దిగు స్థాయి సిబ్బంది హాజరు కాగా, రెండు కార్యాలయాల్లో 80 శాతం వరకు సిబ్బంది హాజరయ్యారు అన్నారు. కొన్ని కార్యాలయాలు తలుపులు తెరుచుకోలేదన్నారు. దీనికి అంతటికీ కారణం పార్వతీపురం మన్యం జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ అదుపు తప్పిందని ఆరోపించారు. పాలనపై అవగాహన లేని పాలకులు, ఉన్నతాధికారుల అసమర్థత వలన ఈ పరిస్థితి నెలకొందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఉద్యోగుల్లో సుమారుగా 70 శాతం మంది విశాఖ, విజయనగరం తదితర ప్రాంతాల నుండి పార్వతీపురం జిల్లాకు రాకపోకలు సాగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

వారి రాకపోకలంతా కార్యాలయ సమయాలు అంతా రైలు బండి దయపైన ఆధారపడి ఉంటుందన్నారు. రైలు రాకపోకలు దాదాపు వారంలో కొన్ని రోజులు అటు ఇటుగా ఉంటున్నాయి. దీంతో ఉద్యోగులు కార్యాలయానికి సకాలంలో రాని రోజులు ఉంటున్నాయన్నారు. కొంతమంది ఉద్యోగులు విశాఖపట్నం కొరాపుట్ ప్యాసింజర్, కొంతమంది గుంటూరు రాయగడ, కొంతమంది సమతా రైళ్లకు వస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ రైలు బళ్ళు వచ్చిన సమయానికే కార్యాలయాలకు వస్తున్నట్లు తెలిసిందన్నారు. రైలు దిగేసరికి పార్వతీపురం రైల్వే స్టేషన్ కి ఆయా ఉద్యోగుల కోసం సిబ్బంది ప్రభుత్వ వాహనాలతో సిద్ధంగా ఉండి కార్యాలయాలకు తీసుకు వెళ్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పార్వతీపురం పట్టణంతోపాటు కురుపాం, గుమ్మలక్ష్మీపురం, కొమరాడ, గరుగుబిల్లి తదితర మండలాల్లో పనిచేసే కొంతమంది ఉద్యోగులు కూడా అదే రైలుకు వచ్చి దూరంగా ఉన్న ఆయా మండల కార్యాలయాలకు వెళుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇక వారు ఏ సమయానికి కార్యాలయానికి వెళతారో వారికే ఎరుక అన్నారు. సాయంత్రం రైలు టైం చూసుకుని కార్యాలయ సమయంతో సంబంధం లేకుండా కొంతమంది ఉద్యోగులు ముందుగానే ఇళ్లకు వెళుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రాయపూర్ - విశాఖపట్నం, రాయగడ-గుంటూరు తదితర రైళ్ళను ఆశ్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు. అధిక శాతం ప్రభుత్వ ఉద్యోగుల్లో సమయపాలన లేకపోతే జిల్లా అభివృద్ధి పథంలో ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలే కాకుండా, జిల్లాలోని మండల కేంద్రాల్లో ఉన్న కార్యాలయాలు, వార్డు, గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఎప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు దృష్టి సారించి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యం



**నెల్లిమర్ల, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:** దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యమని టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న తెలిపారు. నెల్లిమర్లలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ ఉప వర్గీకరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జనభా ప్రాతిపదికన చేపట్టారని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ మూడు గ్రూపులుగా చేపట్టారని తెలిపారు. రెల్లి 12 ఉపకులాలకు 1 శాతం, మాదిగ ఉపకులాలు 18 గాను 6.5 శాతం రిజర్వేషన్ కల్పించారు. అలాగే మాల ఉప కులాలు 29 గాను 7.5 శాతం రిజర్వేషన్ కల్పించారని చెప్పారు. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఉప వర్గీకరణ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ వర్గీకరణను అర్డినెన్స్ ద్వారా ప్రభుత్వం విద్య, ఉద్యోగాలకు అమలు చేయనున్నట్లు చెప్పారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని ఉపకులాలకు న్యాయం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దళితులు రుణపడి ఉంటారని చెప్పారు. విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ కింతాడ కళావతి, పొడుగు కృష్ణవేణి పాల్గొన్నారు.

## మూడో శనివారం స్వచ్ఛంద స్వచ్ఛభారత్ కార్యక్రమం



**సీతానగరం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛందర ఆంధ్ర స్వచ్ఛభారతి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపీడీవో పి త్రివిక్రమారావు అన్నారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ వీసీ అనంతరము పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎలక్ట్రికల్స్ వేస్టే వేస్టేజ్ మీద అవగాహన కల్పించి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించాలన్నారు అలాగే దండోరాల వేయించాలన్నారు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో కేకే కుమార్ వర్మ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలన



**సీతానగరం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:** మండలంలోని నిడగల్లు .చెల్లమ్మ నాయుడు వలస గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో పి త్రివిక్రమారావు గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు ప్రభుత్వం నిర్ణయించిన కొలతలు ప్రకారం పని చేస్తే వేతనాలు వస్తాయన్నారు కనీస వేతనం కోసం ప్రతి వేతన దారుడు నిర్మిత సమయముల చేయాలన్నారు ఫారం పండు పనులు చేయాలన్నారు జాబు కార్డు ప్రతి పేదదారులకు పని కల్పించడం జరుగుతుందన్నారు అలాగే వేతలదారుల మస్తులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ అసిస్టెంట్ కూలీలు పాల్గొన్నారు

## టెన్త్ విద్యార్థులకు కెరీర్, మెంటల్ హెల్త్‌పై అవగాహన



పాచిపెంట, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పాచిపెంట స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో గురువారం 10వ తరగతి విద్యార్థులకు కేరర్ మరియు మెంటల్ హెల్త్ పై అవగాహన సదస్సును పార్వతీపురం మన్యం జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ తేజస్వరావు ఆదేశాల మేరకు జిసిడిఓ మధు సమక్షంలో నిర్వహించడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా కేరర్ మరియు మెంటల్ హెల్త్ కౌన్సిలర్ బి రమేష్ మరియు జి గౌరీ శంకర్ మాట్లాడుతూ సాలూరు, మక్కువ, పాచిపెంట మండలాల్లో ఉన్నటువంటి కేజీబీవీ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు మరియు వారి యొక్క తల్లిదండ్రులకు కెరీర్ మరియు మెంటల్ హెల్త్ గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ లో భాగంగా 10వ తరగతి పరీక్షలలో పోయినంత మాత్రాన జీవితం లేదు అనుకోవడం ఆత్మహత్యలకు పాల్పడడం వంటి సంఘటనలకు దూరంగా ఉండాలని అలాగే ధైర్యంగా జీవిస్తూ సమాజంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఆత్మహత్యలకు పాల్పడకుండా విద్యార్థినులకు మోటివేషన్ కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ నజియా మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రావుపల్లిలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు



గరుగుబిల్లి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం గర్భిణీలకు సామూహిక సీమంతాలు కార్య క్రమమును నిర్వహించారు. సామూహిక సీమంతాలు కార్య క్రమంను కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి, పెదగుడబ ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు.ఈసం దర్భంగా గర్భిణీలకు గాజులు, జాకెట్టు ముక్కలు, పళ్ళు, స్వీట్లు, అందజేశా రు. అనంతరం అంగ న్వాడి వర్కర్ ఎం సావిత్రి మాట్లా డుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పోషకాహారలోపం మరియు రక్తహీనతతో బాధపడకుండా అంగ న్వాడీ కేంద్రాల ద్వారా పోషకాలతో కూడిన బలవర్ధకమైన పోషకాహార మును అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏ ఎన్ ఎం గొట్టాపు జానక పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో వైద్యాధికారిణికి గాయాలు



మక్కువ, ఏప్రిల్ 17,(మేజర్ న్యూస్) : తమ ద్విచక్ర వాహనంపై విధులకు వస్తున్న వైద్యాధికారునికి రోడ్డుపై ఒక ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన అనధికారికంగా స్పీడ్ బ్రేకర్ల కారణంగా ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై గాయాల పాలైన సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం డి ఎం హెచ్ఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మామిడి సాహితి మక్కువ మండలం శంబర పీహెచ్సీలో గత కొన్ని రోజులుగా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారు . ఇందులో భాగంగా డాక్టర్ మామిడి సాహితి గురువారం ఉదయం తమ ద్విచక్ర వాహనంపై పార్వతీపురం నుండి మార్కొండ పుట్టి మీదుగా శంబర పీహెచ్సీకి వస్తున్నారు. ఈ క్రమంలో తెలగడ వలస వద్ద ఒక వ్యక్తికి చెందిన ఇంటి సమీపంలో రోడ్డుపై అనధికారంగా పెద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ఉన్నాయి. ఈ స్పీడ్ బ్రేకర్ పై ప్రయాణిస్తున్న వైద్యాధికారిని ఎం సాహితి ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ప్రమాదానికి గురైయ్యారు. ఈ ప్రమాదంలో డాక్టర్ ఎం సాహితికి గాయాలయ్యాయి. ఆమె ను 108 వాహనంలో మక్కువ పిహెచ్సికి తరలించారు. అక్కడ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ ప్రథమ చికిత్స అందించారు. తదుపరి వైద్యాధికారిని కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఆమెను తమ స్వగ్రామమైన విజయనగరం తరలించారు. ఏది ఏమైనా రోడ్లపై అనాధికారిక స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ విధమైన స్పీడ్ బ్రేకర్లపై సంబంధిత పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# దళితుల, బహుజనుల అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడతాం: విజయ్ చంద్ర



పార్వతీపురం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ : దళితుల, బహుజనుల అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడతామని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉన్నారని, ప్రతి దళిత కులానికి సామాజిక న్యాయం జరుగుతుందని, అందుకోసం ముఖ్యమంత్రి ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ఎన్డీఏ కూటమి వచ్చిన తర్వాత దళితులకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. గతంలో ఎస్సీ ఏ,బి, సి, డి అనే గ్రూపులో ఉండేవి అని, ఇప్పుడు ఏ, బి, సి గ్రూపులుగా విభజించడం జరిగిందని, అందులో ఏ-గ్రూపులో మా సోదరులు రెల్లి కులస్తులను చేర్చడం జరిగిందని, బి గ్రూపులో మాదిగ సోదరులు తోపాటు వారి ఉపకులాలను చేర్చడం జరిగిందని, సి- గ్రూపులో మా సోదరులు మాల, వారి ఉపకులాలను చేర్చడం జరిగిందని అన్నారు. ఇవన్నీ 2011వ సంవత్సరం జనాభా ప్రాతిపదికన విభజించడం జరిగిందన్నారు. రెల్లి కులస్తులకు ఎంతో ప్రాధాన్యత కల్పించాలని ఉద్దేశంతో ఈ అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. రెల్లి కులస్తులకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమన్నారు. రెల్లి కుల సంక్షేమ సంఘం మన్యం జిల్లా నాయకులు పాలకొండ రాజశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీసుకురావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఎస్సీ-ఏ క్యాటగిరిలో రెల్లి కులస్తులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. రెల్లి కులస్తుల్లో కేవలం మహిళల్లో ఒకరికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం కాకుండా పురుషులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో దళిత సంఘం రాష్ట్ర నాయకురాలు జొన్నాడ శ్రీదేవి, దళిత కౌన్సిల్ సభ్యులు బొచ్చ ఆనందరావు, పొట్నూరు జయంతి, దివ్య, తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

# హౌసింగ్ నిర్మాణాలు వేగవంతం చేయాలి

## నగర పంచాయతీ ప్రత్యేక అధికారి జి.చిన్నబాబు



పాలకొండ ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: నగర పంచాయతీలో జరుగుతున్న హౌసింగ్ నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని పాలకొండ నగర పంచాయతీ ప్రత్యేకాధికారి జి.చిన్నబాబు అన్నారు. గురువారం ఆయన పాలకొండ నగర పంచాయతీలో జరుగుతున్న హౌసింగ్ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ నిర్మాణాలలో నిర్దేశించిన లక్ష్యాలను అందుకోవాలని హౌసింగ్ ఏఈకు, వార్డు ఏమినిటీ సెక్రటరీలకు ఆదేశించారు. హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన కల్పించి పనులను వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓనిగెడ్డ నీటి సరఫరా వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్, హౌసింగ్ ఏఈ, వార్డు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచి జీవన విధానమే ఆరోగ్యవంతమైన జీవితానికి నాంది.!



మెరకముడిదాం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: మంచి జీవన విధానమే ఆరోగ్యవంతమైన జీవితాను ఇస్తుందని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు టి.శ్రీదేవి అన్నారు. పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలో గల చెల్లాపురం పంచాయితీలో చెల్లాపురం, చినరవ్వాం, పెదరవ్వాం, విశ్వనాథపురం లో గల గర్భిణీలకు, తల్లులకు సూపర్ వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం నేత, సర్పంచ్ ప్రతినిధి మాజీ సర్పంచ్ రెడ్డి. వరం మాట్లాడుతూ ప్రభుత్వం మాతా శిశువుల సంరక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెడుతుందని వీటిని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు వెయ్యి రోజుల సంరక్షణ అనే కార్యక్రమంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పలు సూచనలు సలహాలు చేస్తుందని వీటిని సద్వినియోగ పరచుకోవాలి అన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగ పరచుకొని క్రమం తప్పకుండా అందిస్తున్న పౌష్టికాహారం ను తీసుకొని ఇంటి వద్ద కూడా సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకుంటే చిన్నారులను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు చేయవచ్చని ఆయన అన్నారు. ఆయా అంగన్వాడి పరిధిలో ఉన్న ఏ ఎన్ ఎమ్, ఆశాలు, గర్భిణీలు, బాలింతలకు ఇంటింటికీ వెళ్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై గర్భిణీలకు, బాలింతలకు పలు సూచనలు, సలహాలను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గెద్ద. సంతోష్ కుమార్, పాఠశాల హెచ్ ఎం ముత్యాల నాయుడు, ఏ ఎన్ ఎమ్ వెంకట రమణ, అంగన్వాడి కార్యకర్తలు కర్రోతు.జయమ్మ, బి. ఆదిలక్ష్మి , బి.లక్ష్మి, డి.సింహాచలం, అయా నాగమణి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, తల్లులు, గర్భిణీలు, ఆషా బి. శ్రీదేవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే ప్రగతి ఫలాలు



పూసపాటిరేగ,ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: ఉత్తమ ఫలితాలతో పాటు మౌలిక సదుపాయాలు కార్పొరేట్ పాఠశాల కంటే తమ పాఠశాలలోనే మెండుగా ఉన్నాయని,తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తే మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధనే లక్ష్యంగా పనిచేస్తామంటూ మండలంలోని గోవిందపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజారని,ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి గోవిందపురం పరిసర గ్రామాల్లో విసృత భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి గ్రామ పురవీధుల్లో ర్యాలీగా వెళ్లి గోవిందపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 500 కు పైగా మార్కులు వచ్చిన వారి ప్రగతిని వివరిస్తూనే జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాల కల్పన ఏ కార్పోరేట్ పాఠశాలలోనూ ఉండదని ర్యాలీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించే ప్రయత్నాన్ని నిర్వహించారు.పాఠశాలలో శుద్ధ జలాలతో పాటు మధ్యాహ్న భోజన పథకానికి కావలసిన డైనింగ్ రూమ్, సువిశాలమైన క్రీడాస్థలం, అధునాతన గ్రంథాలయం, కంప్యూటర్ విద్య, ఆంగ్ల మాధ్యమం, విద్యార్థినీ విద్యార్థులకు కావలసిన టాయిలెట్స్ సౌకర్యం వంటి వన్నింటిని ర్యాలీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రచారాన్ని నిర్వహించారు.

## 'తెప్పల'కు కళాభారతి పురస్కారం.




పలాస,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్.
స్థానిక జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు డా తెప్పల కృష్ణమూర్తికి కళాభారతి పురస్కారం లభించింది.విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ కళాభారతి 20 వ వార్షిక రాష్ట్ర ఆహ్వాన నాటికల పోటీల ముగింపోత్సవం మరియు తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పలాస జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా తెప్పల కృష్ణ మూర్తి ని కళాభారతి ప్రోగ్రామ్ కమిటీ అధ్యక్షులు మంతెన.సత్యానారాయణ రాజు,ప్రధాన కార్యదర్శి డా జి.ఆర్.కె.ప్రసాద్,మహారాజ పోషకులు విశాఖ పైడా విద్యాసంస్థల చైర్మన్ పైడా కృష్ణ ప్రసాద్ తదితరుల చేతుల మీదుగా సత్కరించారు.సుమారు రెండు దశాబ్దాలుగా కృష్ణమూర్తి క్రమం తప్పకుండా కార్యక్రమాలకు హాజరగుతూ ఉత్తమ సంగీత కళాకారునిగా ఎంపికైన కళాకారునకు వ్యక్తిగత నగదు పారితోషికాన్ని అందిస్తు వస్తున్నారు.ఈ సారి ఎంపికైన సంగీత కళాకారుడు శ్రీకారం కు చెందిన పి.లీలామోహన్ కు బహూకరించారు.

## జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

### పలాస జూనియర్ సివిల్ జడ్జి యు మాధురి.



పలాస,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్.
జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి కోరారు.పలాస కోర్టు ప్రాంగణంలో పలాస మండల న్యాయ సేవా సంఘం మరియు జూనియర్ సివిల్ జడ్జ్ యు మాధురి గురువారం న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది,ఎక్సైజ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న మే నెల 10వ తేదీన పలాస కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ రాష్ట్ర జిల్లా న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలపై నిర్వహించబోతున్నామని ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు,అన్ని సివిల్ కేసులు,భార్య భర్తల కేసులు,వరకట్న నిషేధ కేసులు,మనోవర్తి కేసులు అదే విధంగా చెక్ బౌన్స్ కేసులు కూడా రాజీ చేస్తామని న్యాయమూర్తి తెలిపారు.ఈ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ చేసే విధంగా ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టాలని న్యాయమూర్తి తెలిపారు.పలాస వజ్రపుకొత్తూరు ప్రాంతాలలో గల కక్షిదారులు వారికి పెండింగ్ లో ఉన్న కేసులను ఎక్కువ సంఖ్యలో రాజీ చేసుకొని ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి సూచించారు.పలాస న్యాయవాదులు వారికి రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను సివిల్ కేసులను మనోవర్తి కేసులను అదేవిధంగా చెక్ బౌన్స్ కేసులను ముందుగానే గుర్తించి కోర్టు వారికి తెలిపిన యెడల వారందరికీ కూడా ముందుగానే ప్రీ లోక్ అదాలత్ (ముందస్తు లోక్ అదాలత్) లో చర్చలు జరిపి ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ చేయగలుగుతామని న్యాయమూర్తి మాధురి తెలిపారు.పోలీసు అధికారులు,సిబ్బందితో న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు అన్నిటిని కూడా ముందుగానే గుర్తించాలని పార్టీలందరికీ కూడా నోటీసులను అందజేసి వారు కూడా ముందుగానే ముందస్తు లోక్ అదాలత్ లకు హాజరై,చర్చలు జరిపి కేసులను రాజీ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎక్సైజ్ సిబ్బందికి కూడా రాజీ పడదగ్గ ఎక్సైజ్ కేసులను సత్వరమే గుర్తించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలాస ఎపిపి రమేష్,పలాస న్యాయవాద సంఘ న్యాయవాదులు బికెఆర్ పట్నాయక్,బి.కాళిదాసు,సిహెచ్ ఎర్రన్న,జి. ప్రభాకర రావు,కె.రజని కుమార్,బి.రవి,తెప్ప. శ్యాంసుందర్, జిఎం ఎస్ అనిల్ రాజు,పలాస ఎక్సైజ్ సిఐ కె.మల్లిఖార్జునరావు,కాశీబుగ్గ ఎస్ ఐ ఎం.చంద్రరావు,వజ్రపుకొత్తూరు ఏఎస్ ఐ కె.జిన్నారావు,కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

### సిఐటియు ఆధ్వర్యంలో భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ధర్నా



భీమునిపట్నం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ : సీఐటీయూ ఆధ్వర్యంలో భీమిలి జోనల్ కార్యాల యం వద్ద మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ధర్నా. ఈ ధర్నా ఉద్దేశించి మాట్లాడిన సిఐటియు నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మున్సిపల్ పరిశుద్ధ కార్మికులు ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, కనీస వేతనం అమలు చేయడం లేదని, గత ప్రభుత్వం కార్మికులకు ఆఫ్కాస్ ప్రవేశపెట్టిందని ఇప్పటి ప్రభుత్వం దాన్ని రద్దు చేయాలని చూస్తుందని, రద్దు నిర్ణయాన్ని విరమించాలని, ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని, కార్మికులకు జీవో నెంబర్ ఎంఎస్ 36 ప్రకారం కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఖాళీ పోస్టులలో కార్మికులు బిడ్డలకు ఆప్కాస్ ఉపాధి కల్పించాలని జీవీఎంసీ మినిట్ స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీవీఎంసీలు పారిశుద్ధ, మలేరియా, చెత్త తరలించే ఎం ఎస్ ఎఫ్ డ్రైవర్లు, నీటి సరఫరా యు జీడి కార్మికులు డేటా ఎంటర్ ఆపరేటర్లు నీ పర్మినెంట్ చేయాలని, జనాభా ఆధారంగా సిబ్బందిని పెంచాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలుగా నిర్ణయించాలని, అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని క్లాస్ ఫోర్ ఎంప్లాయ్ గా గుర్తించాలని తదితర డిమాండ్లతో జోనల్ కార్యాలయంలో ధర్నా జరిగింది. సమస్యలన్నీ పరిష్కారం చేయాలని లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులురాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్. అప్పలనాయుడు, రవ్వ నర్సింగరావు, జి సురేష్, ఎం.చిన్న బాబు, ఎం. శ్రీను, ఎర్న్ బాబు జగన్నాథం, జీవీఎంసీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## అన్ని అనర్థాలు ఆహారపు కల్తీ తోనే..

### - యువత కల్తీ ఆహారం పై దృష్టి సారించాలి.
### - ప్రముఖ వైద్యులు డాక్టర్ పొన్నాడ గణేష్..




నరసన్నపేట ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: విపరీతవు ఆహారపు కల్తీ వల్ల ప్రజారోగ్యం కుంటుపడుతుందని , రెస్టారెంట్లు, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్స్ సెంటర్లు, రోడ్ సైడ్ ఫుడ్ సెంటర్లో విపరీతవు ఆహార కల్తీ జరుగుతుందని ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ఏబివైఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, యువత కల్తీ ఆహారంపై దృష్టి సారించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ పొన్నాడ గణేష్, ఆహార కల్తీ నిరోధక జిల్లా అధికారి రత్నం పిలుపునిచ్చారు. ఏబివైఎఫ్ 17వ జాతీయ మహాసభల సందర్భంగా నరసన్నపేట స్థానిక ప్రైవేట్ ఐటిఐ కళాశాల నందు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ అధ్యక్షతన ఆహారపు కల్తీ అనర్థాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య వక్తలు మాట్లాడుతూ ఆహార ధాన్యాలనుండి పప్పు దినుసుల వరకు ప్రతి చోటా కల్తీ జరుగుతుందని దీనిపై శ్రద్ధ వహించాలని అన్నారు. రోడ్డు మీద అమ్మే నానారకాల ఫుడ్ పై ఆలోచన కలిగి కల్తీకి దారి తీసే ఆహారాలపై దృష్టి సారించాలని కోరారు. ఫ్రూట్ షాపుల్లో అనేకమైన పండ్ల పై రసాయనాలు చల్లి త్వరగా పండే విధంగా కొనుగోలుదారులు ఆలోచన కలిగి ఉన్నారని, కాబట్టి ఫ్రూట్స్ కొనేటప్పుడు శుభ్రంగా కడిగి వాటిని తీసుకోవాలని అన్నారు. ఈరోజు పెద్ద మొత్తంలో యువత అంతా కూడా రోడ్డు మీద దొరికే ఆహార పదార్థాలకు అలవాటయ్యారని , వాటిని తినడం ద్వారా అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకోవడానికి నిదర్శన మని అన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత అంతా కూడా కూల్ డ్రింక్స్, ఫాస్ట్ ఫుడ్స్ కు అలవాటై వారి ఆరోగ్య సమస్యలకు వారే కారణం అవుతున్నారని, అదేవిధంగా జిల్లాలో ఉన్న అనేక హోటల్స్ లో కనీసం ఫుడ్ క్వాలిటీ పాటించకుండా నిల్వ ఉన్న ఆహార పదార్థాలను కస్టమర్లకు పంపిణీ చేస్తూ పెద్ద మొత్తంలో సొమ్మును దోచుకుంటున్నారని వాటిని వెంటనే ప్రభుత్వ ఉన్నతాధికారులు నిలువరించాలని కోరారు. రాజా వేణుగోపాల్ ఐటిఐ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచన కలిగి కల్తీ ఆహారం కు దూరంగా ఉండి అనేకమందికి కల్తీ ఆహారం వలన జరిగే అనారోగ్య సమస్యలు తెలియజేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, వాసు, క్రాంతి, వేణు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో జ్వలించే కాంక్ష ఉండాలి

### - వ్యక్తిత్వ వికాస నిపుణుడు జాయి బి హాన్స్



నరసన్నపేట ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:
విద్యార్థుల్లో నిరంతరం జ్వలించే కాంక్ష , సాధించాలనే సంకల్పం ఉంటే అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం సులభతరమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు జాయి బి హాన్స్ అన్నారు . గురువారం స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలలో కెరీర్ కౌన్సిలింగ్ లో భాగంగా విద్యార్థులతో మాటాడుతూవిద్యా విజ్ఞానంతో పాటు సామర్థ్యం, నైపుణ్యాలను పెంపొందించుకున్నపుడే యువతకు ఉజ్వల భవిత సుసాధ్యమన్నారు.జీవితాలను విచ్ఛిన్నం చేసే డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల యువత జాగ్రత్త వహించి, మానవీయతా దృక్పథంతో తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూఎంతో శ్రమతో బిడ్డల ఉన్నతిని ఆకాంక్షించే తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా యువతీ యువకులు ముందడుగు వేసి ఉత్తములుగా ఎదగి సమాజ శ్రేయస్సులో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో మెండ మోహన దాస్, డీన్ ఎస్ రామకృష్ణ పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్ విద్య నికేతన్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు



భీమునిపట్నం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ : అగ్నిమాపక వారోత్సవములలో భాగంగా కాపులుప్పాడలో గల శ్రీ ప్రకాష్ విద్యనికేతన్ నందు విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సులు, మరియు డెమో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాల్లో ఫైర్ ఆఫీసర్ జి. శ్రీనివాసరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ ఆపద సమయం లో పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ సతీమణి మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస మండలం, సరుబుజ్జిలి మండలాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఆమదాలవలస మండలం తోటాడకు చెందిన బూడుమూరు ఈశ్వరమ్మ కుటుంబానికి రూ. 77 వేలు, తురకపేట గ్రామానికి చెందిన మొయ్యి మీనాక్షి కుటుంబానికి రూ. 6 లక్షలు, సరుబుజ్జిలి మండలం తెలికిపెంట గ్రామానికి చెందిన చెంచల లక్ష్మి కుటుంబానికి రూ. 4.50 లక్షల చెక్కులను అందజేశారు. ఆపదలో ఉన్న బాధితులకు సీఎం నిధి ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హనుమంతు బాలకృష్ణ, తమ్మినేని నాని, కూన అమ్మాజీ, శెట్టి పద్మ, నందివాడ గోవిందరావు, పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానం తో ప్రభుత్వ బడులు అస్తవ్యస్తం.

## యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామమూర్తి.

పలాస,ఏప్రిల్ 17,మేజర్ న్యూస్.జాతీయ విద్యా విధానం తో ప్రభుత్వ బడులు అస్తవ్యస్తం గా మారుతోందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి.శ్రీరామమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాటం చేయడమే కాకుండా ఉపాధ్యాయుల హక్కులు,బాధ్యతల కోసం కూడా పనిచేస్తున్న సంఘం యుటిఎఫ్ అని జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి అన్నారు.కాశీబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి కె.రమేష్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రాంతీయ సమావేశంలో పలాస,మందస,వజ్రపుకొత్తూరు మండలాల ఉపాధ్యాయులు సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం పై ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రయోగాల వల్ల నానాటికి విద్యావ్యవస్థ దిగజారే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.కరోనా సమయంలో నాలుగు లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే నేడు 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలను విడిచిపెట్టి వెళ్లిపోయారని దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ విధానాలే అని జిల్లా అధ్యక్షులు లండ బాబురావు అన్నారు.ఒకే మీడియం పాఠశాలలను నిర్వహించడం, 3,4,5 తరగతులు హైస్కూల్ లో కలపడం



నేటి ప్రభుత్వం పరిసర ప్రాంత పాఠశాలలని విలీనం చెయ్యడం,ఇవన్నీ కూడా పాఠశాలలు మూత వేయడానికి ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు.కనుక ప్రభుత్వం వెంటనే విద్యారంగంపై ప్రయోగాలు చేయవద్దని ప్రతి గ్రామంలో కూడా ఒకటి నుంచి ఐదు వరకు ప్రాథమిక పాఠశాలలు ఉండాలని,యూపీ స్కూల్లు కొనసాగించడం,హైస్కూల్ 6 నుంచి పది వరకు నడపాలని,రెండు మీడియంలో కూడా పాఠశాలలు నిర్వహించాలని సమావేశం తీర్మానించింది.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గున్న రమేష్, అకడమిక్ సెల్ కన్వీనర్ ఎల్ వి చలం,పలాస అధ్యక్షుడు తమ్మినాన జయరాం,ప్రధాన కార్యదర్శి సిద్దు,డి.జనార్ధనరావు,పి.సంజయ్ కుమార్,టి. అప్పారావు తోపాటు పలాస,వజ్రపుకొత్తూరు,మందస యూటీఎఫ్ నాయకులు హాజరయ్యారు.

## మోడల్ ప్రాథమిక పాఠశాలలలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పోస్టులు మంజూరు చేయాలి

**117 రద్దు తర్వాత ప్రైమరీ తరగతులను ఉన్నత పాఠశాలల లో కొనసాగించాలనుకోవడం సరికాదు.**

**ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి రమణ**




శ్రీకాకుళం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ :

ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన 7500 మోడల్ ప్రాథమిక పాఠశాలలలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పోస్టును మంజూరు చేసి ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించాలని దీనివల్ల ఐదుగురు టీచర్లు ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలలలో ఒక సీనియర్ టీచర్ హెడ్మాస్టర్ గా ఉండటం వల్ల నాణ్యమైన బోధన విద్యార్థులకు అందుతుందని అలాగే పాఠశాలలపై మంచి పర్యవేక్షణ ఉండి విద్యార్థులు ప్రగతికి దోహదపడుతుందని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి రమణ అన్నారు. నేడు శ్రీకాకుళంలో యన్ఆర్ దాసరి క్రాంతి భవన్ నందు ఎస్ టి యు నాయకులు ఒక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల కాని వాటి విషయంలో కూడా ప్రభుత్వం పూర్తి దృష్టి సారించి తెలంగాణ రాష్ట్రంలో వలె రోల్ 11 వద్ద రెండో ఎస్జీటీ పోస్టు కేటాయించాలని ఏకోపాధ్యాయ పాఠశాలల్లో కూడా విద్యా వాలంటీర్లు నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 117 రద్దుతో కూడిన సవరణలు అమలు చేస్తున్న సందర్భంలో కూడా అన్ని చోట్ల పూర్తిగా మూడు నాలుగు తరగతులను ఉన్నత పాఠశాలల నుండి తిరిగి సమీప ప్రైమరీ పాఠశాలకు తీసుకురాకుండా అక్కడే ఉంచి స్కూల్ అసిస్టెంట్లతో కొన్నాళ్లపాటు బోధన చేయించాలని అధికారులు ఆలోచన చేస్తున్నారని ఇటువంటి పాఠశాలలు రాష్ట్రంలో మొత్తం 900 వరకూ ఉన్నాయని ఆ పాఠశాలల్లో ఒకటి రెండు తరగతులకు కూడా ప్రవేశాలు కల్పిస్తామని గత శుక్రవారం ఉన్నతాధికారుల సమావేశంలో వెల్లడించారని ఇటువంటి పాఠశాలలో ఒకటి రెండు తరగతులకు కూడా స్కూల్ అసిస్టెంట్లతో బోధన చేయిస్తారా? లేదా సదరు ఉన్నత పాఠశాలలలో ఎస్జీటి పోస్టును మంజూరు చేస్తారా?అని అసలు ప్రైమరీ తరగతులు బోధించే వారికి బిఈడి అర్హత కాదని %చీజుజు% నిబంధనలు చెబుతున్నప్పటికీ ఇక్కడ ప్రభుత్వాలు నిబంధనలు గాలికి వదిలేసి తమ ఇష్టం వచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటున్నారని అధికారులు తీరును తప్పు పట్టారు. ఈ తొమ్మిది వందల పాఠశాలల నుండి మూడు,నాలుగు,ఐదు తరగతుల విద్యార్థులను ప్రైమరీ పాఠశాలలోనే చేర్పించి సరిపడినన్ని ఎస్జీటీ పోస్టులు మంజూరు చేసి నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, చింతల రామారావు,కూన శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు,యన్. లక్ష్మణరావు, ఎం.మురళీధర్,చౌదరి జగన్, ఎం తేజ,జి.తిరుమల రావు,డీవీయన్ పట్నాయక్ పలు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

## ప్రజల ప్రాణాలతో చలగాటమా....

- ప్రమాదకరంగా మారుతున్న గ్యాస్ వెల్డింగ్
- జీవీఎంసీ అధికారులు కు భారీగా ముడుపులు అందిస్తున్న వెల్డింగ్ కృష్ణ



ఆరిలోవ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్

జీవీఎంసీ 9వ వార్డు, సంజయ్ గాంధీ కాలనీ పోలమాంబ అమ్మవారి ఆలయ సమీపంలో కృష్ణ అనే ఓ వ్యక్తి విచ్చలవిడిగా ఫుట్ పాత్, రోడ్డు ను ఆక్రమించి గ్యాస్ వెల్డింగ్ షాపు ను నడుపుతున్నాడు. ఇనుప గేట్లు, కమర్షియల్ బడ్డీలు, తదితర ఇనుముకు సంబంధించిన వస్తువులు అక్కడే తయారుచేస్తూ ఉన్నారు. స్కూలుకు వెళ్లే విద్యార్థులు చిన్నపిల్లలు, చుట్టుపక్కల ప్రజలు రోడ్డుమీద కు నడుచుకుని వెళ్లే వారికి ఇబ్బందులు కలిగిస్తు, రోడ్డుపై కట్ చేసిన రేకు ముక్కలు కాళ్లకు తగులుకొని రక్తం కారుతు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారుల చక్రాలు పంచర్లు పడుతున్నాయి. ఇది ఇలా ఉండగా గ్యాస్ వెల్డింగ్ చేసేటప్పుడు దాని నుంచి వచ్చే పో గా ఇళ్లల్లోకి వెళ్లడంతో అనారోగ్యాలకు గురవుతున్నారు. కొంతమంది గ్రామస్తులు గతంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం లేకపోయింది. 34 వ సచివాలయం కార్యదర్శి కు జీవీఎంసీ అధికారులకు నెల నెలకు పెద్ద మొత్తంలో ముడుపులు అందుతున్నట్లు సమాచారం. వెల్డింగ్ చేసేటప్పుడు సౌండ్ , పొగ వల్ల అనారోగ్య పాలవుతున్నారని దీనిపై కమిషనర్ కు స్పందనలో కంప్లైంట్లు చేసినట్లు స్థానిక ప్రజలు వాపోయారు . ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు, ట్రాఫి ఎస్పై దీనిపై దృష్టి సారించి అక్కడ చేస్తున్న వ్యాపారాన్ని తొలగించి, ప్రజల ప్రాణాలపై చలగాటమాడుతున్న వీరిపై కఠిన చర్యలు చేపట్టాలని పలువురు కోరారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్

ఆపద సమయంలో పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ సతీమణి మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస మండలం, సరుబుజ్జిలి మండలాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఆమదాలవలస మండలం తోటాడకు చెందిన బూడుమూరు ఈశ్వరమ్మ కుటుంబానికి రూ. 77 వేలు, తురకపేట గ్రామానికి చెందిన మొయ్యి మీనాక్షి కుటుంబానికి రూ. 6 లక్షలు, సరుబుజ్జిలి మండలం తెలికిపెంట గ్రామానికి చెందిన చెంచల లక్ష్మి కుటుంబానికి రూ. 4.50 లక్షల చెక్కులను అందజేశారు. ఆపదలో ఉన్న బాధితలకు సీఎం నిధి ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదం హర్షణీయం



ఆమదాలవలస, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్

ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోనెల అప్పారావు, జిల్లా విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ మెంబర్ తోట రాములు అన్నారు. ఆమదాలవలస పట్టణ టీడీపీ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి సీఎం చంద్రబాబునాయుడు రుజువు చేసి చూపించారన్నారు. గతంలో రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించిందని, వీటి ప్రకారం 200 పాయింట్ల రోస్టర్ అమలుకు నిర్ణయించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ కింద గ్రూప్%-%1లో 12 ఉప కులాలకు 1 శాతం, గ్రూపు%-%2లో 18 ఉప కులాలకు 6.5 శాతం, గ్రూపు%-%3లో 29 ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా ఆమోదం తెలిపిందన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలు దళిత సంఘాల నాయకులు, టీడీపీ దళిత కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ‘పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం’



టెక్కలి మేజర్ న్యూస్:17

ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో గురు వారం పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార విశిష్టతపై గర్భిణీ లకు,బాలింతలకు అవగాహన కల్పించారు. కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు వంటి పౌష్టికాహారం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఎంపీడీఓ సీహెచ్.లక్ష్మీభాయి, ఐసీడీఎస్ పీఓ పీ.శోభారాణి అన్నారు.అనంతరం గర్భిణీలకు సీమంతాలు కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీ సిబ్బంది ఉన్నారు.

# టెక్కలిలో అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన చేసిన అచ్చెన్న

## "ఆకలే ఒక్కటే అర్హత.. రూ.5కే అన్నం అందిస్తాం' మంత్రి అచ్చెన్నాయుడు




టెక్కలి మేజర్ న్యూస్:17 "పేదధనిక తేడా లేదు.ఆకలే ఒక్కటే అర్హత. అల్పాహారం గానీ, భోజనం గానీ రూ. 5కే అందిస్తాం" అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి పట్టణ కేంద్రంలో రూ. 61 లక్షలతో నిర్మించనున్న అన్న క్యాంటీన్ నూతన భవనానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "ఆకలి తీర్చే ఆలయాలుగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను అభివృద్ధి చేస్తున్నాం. పేదల కడుపు నింపాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. టెక్కలిలోని క్యాంటీన్‌ను మోడల్ క్యాంటీన్‌గా తీర్చిదిద్దుతాం. నాణ్యతతో ఆహారం అందిస్తాం. ఎవ్వరూ ఆకలితో ఉండకుండా చూడటమే మా బాధ్యత" అన్నారు.అన్న క్యాంటీన్ భవనం పూర్తి స్థాయి వసతులతో ఉంటుంది. వంటశాల, భోజనాల గది, నిల్వ గదులు, పరిశుభ్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి.ఈ కార్యక్రమంలో టెక్కలి మండలం అధ్యక్షులు బగాది శేషగిరిరావు, పలువురు పార్టీ నాయకులు, కోటబొమ్మాళి మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టెక్కలి నియోజకవర్గం నుండి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి హుండీలు లెక్కింపు



పెదవాల్తేరు:శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో హుండీలు లెక్కింపు జరిగినది.హుండీల ద్వారా 20 రోజులకు గాను 9,63,511/- నగదు వచ్చినట్లుగా గాయత్రి గారు తెలిపియున్నారు. ఈ కార్యక్రమంలో పెదవాల్తేరు గ్రామ సేవ సంఘం సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, 3టౌన్ పోలీస్ వారు,శ్రీహరి సేవ సభ్యులు, రెవెన్యూ సిబ్బంది ,దేవదాయ శాఖ పర్యవేక్షణ అధికారి పి.శేఖర్ బాబు గారు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాముల తనిఖీ

### భద్రతపై ఈవీఎం నోడల్ అధికారి సంతృప్తి



శ్రీకాకుళం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లపై మాసాంతపు తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదామును రాష్ట్ర ఈవీఎం నోడల్ అధికారి కె. విశ్వేశ్వరరావు (ఉప ముఖ్య కార్యనిర్వాహక అధికారి, ప్రభుత్వ ఉప కార్యదర్శి) పరిశీలించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు ఈ తనిఖీ నిర్వహించారుఈ సందర్భంగా గోదాములో అమలులో ఉన్న ట్రిపుల్ లాక్ విధానం, 24 గంటల సీసీటీవీ పర్యవేక్షణ, భద్రతా వ్యవస్థలను, సిబ్బంది విధులు, హాజరును ఆయన సమీక్షించారు. ఈవీఎంల భద్రత, రికార్డు నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారుఈ తనిఖీలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియ పట్ల నమ్మకం కలిగేందుకు ఇటువంటి తనిఖీలు అవసరమని వారు అభిప్రాయపడ్డారు. తనిఖీ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి యం.వెంకటేశ్వరరావు, ఎన్నికల విభాగపు అధికారులు, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన సిబ్బంది పాల్గొన్నారు

## పల్లె నిద్రకు అనూహ్య స్పందన



శ్రీకాకుళం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:

ఎమ్మెల్యే గొండు శంకర్ చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమానికి స్పందన లభిస్తోంది. బుధవారం నగరంలోని సీపన్నాయుడుపేట కమ్యూనిటీ హాల్లో రాత్రి పల్లె నిద్ర చేసిన ఎమ్మెల్యే శంకర్ గురువారం ఉదయం స్థానికంగా ఉండే సమస్యలపై చర్చించి గ్రామంలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు పూర్తయిందని అయినప్పటికీ ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకుని వారిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వివరించారు. హైవే ప్రక్కన గల మురుగునీటి సమస్యను గుర్తించి అధికారులకు తక్షణమే పరిష్కరించమని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీని ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## శిశు సంక్షేమ కార్యాలయంలో ఘనంగా ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలు.



నర్సీపట్నం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: నర్సీపట్నం శిశు సంక్షేమ కార్యాలయంలో 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు . ఏప్రిల్ 8 నుండి 22 వరకు ప్రభుత్వం నిబంధనలు అనుసరించి నిర్వహిస్తున్నామని సిడిపిఓ మేరీ సువార్త తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జడ్పిటిసి సుకల రమణమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు చాలా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా మంచి పౌష్టికాహారం తీసుకుంటూ పండంటి బిడ్డలను ప్రసవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉష శ్రీ. డాక్టర్ యశోద. సిబ్బంది ప్రసాదు అంగన్వాడి సూపర్వైజర్లు వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ వేగవంతం చేయాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: 2025బి26 సంవత్సరానికి సంబందించి మండలంలో 27 రైతు సేవా కేంద్రాల నుంచి 1667 మట్టి నమూనాలను సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు అన్నారు. ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా మండలం చిట్టవలస పంచాయతీలో ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. మండలంలో సేకరించిన మట్టి నమునాలను ఆముదాలవలస భూసార పరీక్షా కేంద్రంకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టేవలస వీఏఏ టి. శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపిక



కోటబొమ్మాళి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: గురువారం స్థానిక జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన మండల స్థాయి చిత్రలేఖనం పోటీలలో నలుగురు విద్యార్థులు విజయం సాధించి జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికయ్యారని మండల విద్యాశాఖాధికారి ఎల్వీ. ప్రతాప్ తెలిపారు. ఆలివ్ రిడ్ లే తాబేళ్ళ సంరక్షణ పై అవగాహన నిమిత్తం నిర్వహించిన ఈ పోటీలలో మండలం నీలంపేట జిల్లా పరిషత్ పాఠశాల నుండి అన్నెపు ర%ఝ%్ల్సీ, కోటబొమ్మాళి జడ్పీ ఉన్నత పాఠశాల నుండి నందిగాం నవ్య, కోటబొమ్మాళి జడ్పీ బాలికోన్నత పాఠశాల నుండి ఆర్. రమ్య , మరియు యంజెపీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ నుండి బి. భగవాన్ లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, ఉపాధ్యాయులు జి. పాపారావు, కె.భాస్కర్‌లు ఉన్నారు.

## బిడ్డ పుట్టిన తర్వాత వెయ్యి రోజులు పెంపకం కీలకం

### కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విమల బీర



రావికమతం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ : బిడ్డ పుట్టిన తర్వాత వెయ్యి రోజులు పెంపకం కీలకమని కొండంపూడి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ విమల బీర తెలిపారు. మండలంలో మేడివాడ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్షోత్సవాలు భాగంగా గురువారం బాలింతలకు గర్భిణీలకు చిరుధాన్యాలు ఉపయోగించి పోషకాహారం తయారీ, పోషక పదార్థాలు ఎక్కువగా ఉన్న కూరగాయలు పై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటి వెయ్యి రోజులు తల్లి తీసుకునే ఆహారం పైనే బిడ్డ పెరుగుదల ఆధారపడి ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ వజ్రపు వెంకట నరసింహమూర్తి, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యతో విద్యార్థి సమగ్ర అభివృద్ధి..

## : మేజర్ పంచాయతీ సర్పంచ్ శంకర్

నరసన్నపేట ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ : నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని తమ్మయ్యపేట పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు గురువారం సాయంత్రం పురుషోత్తమ నగర్, సంతపేట ప్రాంతాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మేజర్ పంచాయితీ సర్పంచ్ బూరల్లి శంకర్ పాల్గొని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ విద్యతోనే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి బీజాలు పడతాయని, శిక్షణ పొందిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన విద్యార్థుల సామాజిక పరివర్తనకు ప్రేరణ కలిగిస్తుందని, విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రు అనుమతితో విద్యార్థుల ప్రవేశ దరఖాస్తులు ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతము చేసేందుకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజు



ఇంటింట ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని, మండలంలోని అన్ని పాఠశాలలలో ప్రత్యేక అడ్మిషన్ డ్రైవర్ నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థి సమగ్ర అభివృద్ధికి అవసరమైన విద్యా బోధన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో అందించడం జరుగుతుంది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి శాంతారావు విజ్ఞప్తి చేశారు. ఈ స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ లో యుటిఎఫ్ నాయకులు కే ఆదినారాయణ, తమ్మయ్య పేట పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాధ నివారణ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన



కోటబొమ్మాళి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: ఆగ్నిమాపక వారోత్సవాలు భాగంగా గురువారం స్థానిక వంశధార విద్య సంస్థలలో ఆగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు అగ్ని ప్రమాధాలుపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాధ నివారణ పద్దతులు పాటించటంలో గల మెలుకవులు తెలుసుకోవాలని స్థానిక అగ్నిమాపక ఆధికారి పీఆర్ రెడ్డి అన్నారు. ప్రస్తుత విదానాలు ప్రకారం విద్య సంస్థల్లో అగ్నిమాపక నివారణ పరికరాలు ఉండాలని, అవసరమైన పరిస్థితిల్లో వాటిని ఎలా ఉపయోగించాలో తెలసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అగ్ని ప్రమాధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కె. రామారావు, విద్యా సంస్థల వ్యవస్థాపకుడు చింతాడ అనిరుద్రుడు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు




శ్రీకాకుళం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:

వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. నగరంలోని డే అండ్ నైట్ జంక్షన్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, టౌన్ హాల్ రోడ్డులో ఉన్న చలివేంద్రం ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి అధికంగా ఉండడంతో ప్రజలు అత్యవసరమైతే తప్ప పగటి వేళల్లో బయటకు రావద్దని సూచించారు. బయటకు వచ్చే వారు తలపై టోపీని తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతీరోజూ అధికంగా మజ్జిగ, మంచినీరును తీసుకోవాలని తెలిపారు. చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## ఫైర్ సేఫ్టీ పై అవగాహన అవసరం..



నరసన్నపేట ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుకోకుండా అగ్ని ప్రమాదాల సంభవిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదం సంభవించినప్పుడు ధైర్యంతో ఎదుర్కొనే విధానాన్ని కళ్లకు కట్టినట్లు డెమోతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బందితోపాటు, శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల యాజమాన్య సభ్యులు వెలమల భాస్కర రావు, బోర రామారావు, తర్ర సత్యనారాయణ,పాగోటి లక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఖరీఫ్‌లో రైతులకు

## ఇబ్బంది లేకుండా చూడాలి

- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:

రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులందరూ సహకరించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. నగరంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే గొండు శంకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సరఫరాను సకాలంలో అందజేయాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఎరువులు, పురుగు మందులను రైతు లకు సకాలంలో అందించాలని, ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా చూడాలన్నారు. గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని చెప్పారు. నియోజకవర్గంలో మొక్కజొన్న పంట విస్తీర్ణం ఎలా పెరిగేలా అధికారులకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న పనిముట్లను సకాలంలో రైతులకు అందజేసి అధునాతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే సెరీ కల్చర్, హార్టి కల్చర్ పంటలు సైతం విస్తరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయశాఖ అనుబంధ శాఖలైన మత్స్యశాఖ, పశుసంవర్థకశాఖ, మైక్రో ఇరిగేషన్ శాఖలతో కలసి సమన్వయం చేసుకొని రైతులకు అందుబాటులో ఉంటూ ఖరీఫ్ సీజన్ లాభదాయకంగా ఉండేలా సహకరించాలని చెప్పారు. రైతుసేవా కేంద్రం ఇన్‌చార్జ్‌లకు అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులు నిర్వహించాలని అన్నారు. నియోజకవర్గంలో రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## ఇంటర్మీడియట్ లో సత్తాచాటిన రాంబాబు



కంచిలి ఏప్రిల్ 12( మేజర్ న్యూస్ )

కంచిలి మండలం సాలిన పుట్టుగ గ్రామానికి చెందిన డొక్కర రాంబాబు చిన్నతనం నుంచి చదువు పై మక్కువ తో వుండేవాడు .తన చిన్న తనంలో నాన్న ను కొల్పేయాడు.తన తాత గారి ఇంట్లో వుండి 1 వ తరగతి నుంచి 10వ తరగతి చదువుకున్నాడు.ఇంటర్మీడియట్ విశాఖపట్నం లో గల ఒక ప్రైవేటు కళాశాలలో చదవుతూ శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పలితాల్లో 1000 మార్కలకు గాను 983 సాదించి తన చత్తా చాటుకున్నాడు .నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఈయన కు గ్రామస్థులు అభినందనలు తెలియజేసారు.

### ప్రభుత్వ బడుల్లోనే

## విద్యార్థులను చేర్పిద్దాం..




జలుమూరు ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ :

మండలంలోని శ్రీముఖలింగములో మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు అధ్యక్షతన"" ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పిద్దాం"" అనే నినాదంతో శ్రీముఖలింగం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మీనా కేతన్ దాస్ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ జరిపారు. దీనికి నిదర్శనం ఒకే రోజు ఆరవ తరగతికి 42 అడ్మిషన్లు జరిగినట్లు హెచ్ఎం తెలిపారు. ఈ విధముగా అడ్మిషన్స్ జరగడానికి ప్రధాన కారణం పాఠశాల అభివృద్ధితో పాటు, మెరుగైన పరీక్ష ఫలితాలను సాధించడంలో పాఠశాల ఉపాధ్యాయులు చేసిన కృషికి ఒక తార్కానుముగా చెప్పవచ్చునని పలువురు అంటున్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడంలో ప్రధానోపాధ్యాయుని పాత్ర ఎంతైనా ఉన్నదని చెప్పవచ్చును తల్లిదండ్రులు అంటున్నారు. బుధవారం వరకు మండలంలో ఒకటో తరగతి వరకు 172 అడ్మిషన్లు జరిగినట్లు ఎంఈఓ బమ్మిడి మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 ఎం వి ఆర్ ఎస్ ప్రసాద్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## ఆలివ్ రీడ్ల (తాబేలు) సంరక్షణపై చిత్రలేఖన పోటీలు...



జలుమూరు ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ :జిల్లా విద్యాశాఖ, శ్రీకాకుళం,ఆలివ్ రీడ్లే తాబేల్ల సంరక్షణపై అవగాహన- చిత్రలేఖన పోటీలను జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారము మండల స్థాయిలో శ్రీముఖలింగం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో గురువారం నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవ తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన రావాడ భాగ్యశ్రీ జడ్.పి.హెచ్.ఎస్ శ్రీముఖలింగం, వాన జిల్లా స్థాయిలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీకాకుళం 10 గంటలకు బహుమతి ప్రధానోత్సవం మరియు తాబేళ్లను సముద్రంలో విడిచే కార్యక్రమము కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పు డర్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య, అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గుందూరు.

# తాడి గ్రామం సమస్య పరిష్కారానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

పరవాడ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: జెఏన్ ఫార్మసిటీ సమీపంలో ఉన్న తాడి గ్రామం సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. గురువారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో ప్రధాన సమస్యలైనా తాడి తరలింపు మరియు పెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్ భూ సమస్యపై గురువారం పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్ భూ బాధితులు మరియు తాడి నాయకులతో సమావేశం నిర్వహించారు. తాడి గ్రామం, పెదముసిడివాడ నిర్వాసితుల సమస్యల పరిష్కారం గూర్చి గతంలో తీసుకున్న చర్యలను శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మరియు ధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ 20 ఏళ్లుగా తమ గ్రామం తరలించాలంటూ తాడి ప్రజల చేస్తున్న పోరాటం తనకు తెలుసునని, కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎయిర్ పోర్ట్ లో నిర్వహించిన సమావేశంలో తాడి తరలింపు పై నివేదిక తయారు చేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. తాను కూడా 2024 ఎన్నికల్లో గెలిచిన వెంటనే తాడి గ్రామాన్ని తరలిస్తానని హామీ ఇచ్చానని, ఇప్పటికే అసెంబ్లీలో ఈ విషయంపై మాట్లాడనని తెలిపారు. అయితే అనుకున్న సమయంలో తాడి తరలింపు జరగకపోయినా ఇప్పటికైనా గ్రామ తరలింపు విషయంలో స్పీడు పెంచాలని కలెక్టర్ ని కోరారు. నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ నేరుగా సమావేశం ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ గతంలో గ్రామ తరలింపు పై జరిగిన సర్వేలో తేల్చిన



లబ్ధిదారుల జాబితాను ప్రస్తుత పరిస్థితిలకు అనుగుణంగా నివేదికలు తయారు చేయాలని, అదేవిధంగా ఈ 20 ఏళ్లలో లబ్ధిదారులు కూడా పెరిగారని, తాడి తరలింపుకు కేటాయించిన స్థలానికి సంబంధించి కూడా నివేదిక తయారు తయారుచేసి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని, దీనిపై మరల పూర్తి సర్వే చేసి అతి తొందరలో గ్రామ తరలింపు జరిగే విధంగా కృషి చేస్తారని అన్నారు. అదేవిధంగా పెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్ రైతులతో జరిపిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అతి తొందరలో పెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్ లబ్ధిదారుల విషయంలో నిజమైన హక్కుదారుల కు త్వరగా న్యాయం జరిగేటట్టు కృషి చేస్తానని, ఆక్రమణదారుల విషయంలో విజిలెన్స్ విచారణ నడుస్తున్నందున ఎంక్వయిరీ రిపోర్ట్ అనంతరం సమస్య పరిష్కారం కు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రిఈ కార్యక్రమంలో ఏపీఐఐసి హెచ్ డి సి అనిత , అనకాపల్లి జిల్లా ఆర్డీవో షేక్ అయేషా , పరవాడ తాసిల్దార్ అంబేద్కర్ , మండల పార్టీ అధ్యక్షులు,బొద్దపు శ్రీనివాస్ ,తాడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లిఅప్పారావు, గనిరెడ్డి కనకరాజు, గొల్లవిల్లి అచ్చిబాబు, తదితరులు పెదముసిడి వాడ పంచాయతీ నుండి బలిరెడ్డి అప్పారావు. కరణంనర్సింగరావు, అర్శి అప్పారావు, బొండ అచ్చిబాబు,రావడ నాయుడు,శివశంకర్, కనకనాగేశ్వరావు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారంలో

# కీలకంగా వ్యవహరించాలి

### ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం



అరకులోయ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :

ప్రజా సమస్యల పరిష్కారంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు కీలకంగా వ్యవహరించాలని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం సూచించారు.అరకు లోయ నియోజకవర్గం పరిధిలోని హుకుంపేట మండల కేంద్రంలో గల గ్రామ సచివాలయ కార్యాలయాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఎమ్మెల్యేను గ్రామ సచివాలయ సిబ్బంది సాధారంగా స్వాగతించి బొక్కలను అందజేసి రికార్డుల తనిఖీకి సహకరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలకు చెందిన గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలతో మమేకమై పని చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారం పై దృష్టి సారిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా గ్రామ సచివాలయ కార్యాలయాల తలుపులు తెరవడంలోనూ, విధినిర్వహణలోనూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి తీరాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి అవలంబించవద్దని శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం అన్నారు.ఈ కార్యక్రమంలో హుకుంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కుమారి సమిడి వెంకట పూర్ణిమ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు పాంగి.అనిల్, గ్రామపంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ,ఉపసర్పంచ్ గోవిందు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిటీజీ గిరిజనులకు పాదరక్షల పంపిణీ.



దంబ్రిగుడ, ఏప్రిల్17, మేజర్ న్యూస్:-

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 7న మండలంలోని పోతంగి పంచాయతీ పీవిటీజీ పెదపాడులో పర్యటించారు. ఆ గ్రామస్థులతో ముఖాముఖీ కార్యక్రమంతో మమేకమయ్యారు. సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన పాదరక్షలు లేకుండా అక్కడి గిరిజనులు ఉండడంపై చలించిపోయారు. ఆ కార్యక్రమంలో ఘనంగా స్వాగతించి చెప్పులు లేకుండా నేరుగా ఆయనతో పొంగి మిత్తు అనే గిరిజన వృద్ధురాలు పాదరక్షలు లేకుండా నడుస్తూ మమేకమయ్యారు. గిరిజనుల వినతితో గ్రామాభివృద్ధికి అన్ని పరిష్కరిస్తామని హామినిచ్చారు. దీనిలో భాగంగానే ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం యంత్రాంగం నుంచి చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎంతమంది ఉన్నారు. ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. వారికి ఏ సైజులో చెప్పులు ఆవరసమో సర్వేను చేయించారు. సర్వేను పూర్తి చేసిన యంత్రాంగం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆ యన కార్యాలయ సిబ్బందితో గురువారం పాదరక్షలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు, వార్డు సభ్యుడు రామునాయుడు సమక్షంలో పాదరక్షులు పంపిణీ చేశారు.87 కుటుంబాలు నుంచి 345 మంది గిరిజనులకు పాదరక్షులు పంపిణీ చేశారు. ఏపీఎం దొరబాబు, షీల్డ్ అసిస్టెంట్ శాంతకుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# త్రిబుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు- ఎస్సై పి ప్రసాద్ రావు



మునగపాక ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ మండలంలో నాగవరం రోడ్లో అర్ధరాత్రి యువకులు త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారిని పట్టుకొని స్టేషన్ వద్దకు తీసుకువచ్చి యువతకి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేయించి, ఫైన్ విధించినట్లు ఎస్సై పి ప్రసాదరావు తెలిపారు, మండల పరిధిలో గ్రామాలలో ఎవరైనా రాత్రిపూట రోడ్లమీద తిరుగునట్లు, ఆకతాయి పనులునిర్వహించిన, మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి ప్రసాదరావు అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు రామకృష్ణ, మన్మధరావు, దొర, పోలీస్ సిబ్బంది రమణ, కాకి శ్రీను, శివ, ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు

## మాత, శిశు మరణాలపై జిల్లా

# వైద్యాధికారుల సమీక్షా సమావేశం.



అనకాపల్లి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం మాత, శిశు మరణాలపై సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎమ్.శాంతి ప్రభ గడచిన జనవరి నుండి మార్చి 2025 సంభవించిన మరణ కారణములను వాటికీ దారి తీసిన పరిస్థితులపై సంబంధిత శ్రీరాంపురం, తురకలపూడి, మాకవరపాలెం తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమాక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భస్థ నమోదు, క్రమానుగత తనిఖీలు, పోషణ, ఆసుపత్రి ప్రసవాలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని అలక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాఆసుపత్రుల సమన్వయ్యకర్త డాక్టర్ శ్రీనివాస్, వివిధ ప్రోగ్రాం అధికార్లు డాక్టర్ బాలాజీ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రశాంతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ దేవ్, డి.పి. హెచ్. ఎన్. ఓ నాగమణి, గణాంక అధికారి రామచంద్రరావు తదితరులు పాల్గన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

కశింకోట ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: కశింకోట మండ లం లోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి నరసింగపల్లి సబ్ స్టేషన్ 11 కె.వి తాళ్లపాలెం ఫీడర్ పి.ఎమ్.ఐ పనులు కారణంగా 18/04/2025 ఉదయం 08:00 నుండి 02:00 వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె తుని, ఎన్ జి పాలెం, త్రిపురువానిపాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదలపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని,జి భీమవరం, సింగవరం, అచ్చెర్ల,కోత అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నాదని,తాళ్లపాలెం ఎ.జి.ఎల్ ఫీడర్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ వినియోగదారులకు విద్యుత్ వేళలు మార్పులు ఉదయం 4గంటల నుండి ఉదయం 8గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ ఇవ్వబడుతుందాని ఎస్. రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలియజేసారు.

# టెక్కలికి అభివృద్ధి జల్లు

## వైద్యం, విద్యకు బాసటగా కూటమి ప్రభుత్వం మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభోత్సవాలు



టెక్కలి మేజర్ న్యూస్ 17: గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, ప్రతి పల్లెకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టెక్కలి నియోజకవర్గం పరిధిలోని లింగాలవలస, టెక్కలి ప్రాంతాల్లో గురువారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. లింగాలవలసలో రూ. 2.30 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అదే గ్రామంలో రూ. 18.60 లక్షలతో నిర్మించిన జిల్లా పరిషత్ పాఠశాల ప్రహరీ గోడ, రూ. 6 లక్షలతో చేపట్టిన సీసీ రహదారిలను ప్రారంభించారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కోటబొమ్మాళి మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పార్టీ నాయుడు, అధికారులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బాక బాబురావు



అరకులోయ మేజర్ న్యూస్ 17:మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బాక. బాబురావు నియమితులయ్యారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్ పరిధిలోని అల్లూరి సీతారా మరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు శతక. బుల్లిబాబు బాక. బాబురావు అను పేరుగల చురుకైన యువ రక్తాన్ని మండలశాఖ అధ్యక్షుడిగా నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న బాక. బాబురావు సేవలను గుర్తించి పార్టీ పగ్గాలు అప్పగిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శతక. బుల్లిబాబు నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియమితులైన బాక. బాబురావును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన నాయకుడు శెట్టి. గంగాధర స్వామి, మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

## ప్రమాదల నివారణకు అవగాహన అవసరం.



అనకాపల్లి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీలో బుధవారం విద్యుత్ ప్రమాదల నివారణకు అనకాపల్లి సర్కిల్ పరిధిలోని ఏపీఈపీడీసీఎల్ సిబ్బంది, కాంట్రాక్టర్లకు విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సూపరింటెండెంట్ ఇంజనీర్ జి ప్రసాద్, కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ, అనకాపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్, నర్సీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, కసింకోట ప్రాజెక్ట్ ఇంజనీర్ ప్రసాదరావు పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారులకు సరఫరాలో అసౌకర్యం కలుగకుండా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. అలాగే సిబ్బంది విద్యుత్ ప్రమాదలపై అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా విద్యుత్ పనులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పై మూడు డివిజన్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది, సాధారణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద పాఠశాల రెండవ వార్షికోత్సవం

ఆనందపురం ఏప్రిల్17 మేజర్ న్యూస్ ఆనందపురం మండలం నీళ్లకుండీలలో శ్రీ సాయి స్వామి వివేకానంద పాఠశాలలో రెండవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ ఎన్విరాన్మెంటల్ స్టడీస్ హెచ్ఓడి ప్రొఫెసర్ సాల్మన్ రాజు, హూటగాలజీ డైరెక్టర్ ఎలిపి బంగ్రరాజు, విజయ భాను కోటె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో పాఠశాల సాధిస్తున్న పురోగతి అభినందనీయం అన్నారు. విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. విద్య తో పాటు పిల్లల అభివృద్ధికి తగ్గ శారీరక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు పాఠశాల డైరెక్టర్స్ పాఠశాల అభివృద్ధి, గత రెండేళ్లలో విద్యార్థులు సాధించిన విజయం గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, గీతాలు, నాటికలు, యోగాసన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మార్షల్ ఆర్ట్స్, చిన్నారులు బైక్ పై చేసిన విన్యాసాలు పలువురు ఆకట్టుకున్నాయి. చిన్నారుల డ్రిల్, జాతీయ గీతాల ఆలాపన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వివిధ పోటీలలో




విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలు విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడంలో ఒక మైలురాయిగా నిలుస్తాయని పాఠశాల డైరెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలడైరెక్టర్స్ కే శర్మ సిహెచ్ .వీరబాబు, వి. సురేష్, లెంక సురేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పై అవగాహన



అనంతపురం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్

ఆనందపురం మండలం ఆఫీసులో హాల్ లో మండల లెవెల్ పోషణ పక్వడా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతులు, అన్నప్రాసనలు, బరువు తక్కువగా ఉన్న పిల్లలల తల్లులకు పౌష్టికాహారం గుర్చి పరిశుభ్రత ఫుడ్ క్వాలిటీ %ద% క్వాంటిటీ గుర్చి అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించి తద్వారా పిల్లలు బరువు పెరిగి నార్మల్ కి వచ్చిన వారికీ 9 మందికి గిఫ్ట్ ఇవ్వడమైంది. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలు %ద% పిల్లలకు ఇచ్చే ఫుడ్ ద్వారా ఏయే ఐటీమ్స్ ఎలా చేసుకోవాలి, అన్నవి తల్లులకు అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించి ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమములో ఆనందపురం ఎం.లో పీ.డీ.ఓ., వి జానకి , మాట్లాడుతూ 1000డేస్ కేర్ (గర్భస్థ దశ నుండి బిడ్డకు 2సం.,) గుర్చి వివరించితిరి. సీ.డీ.పీ.ఓ., యం.శ్రీదేవి మాట్లాడుతూ పోషణ ట్రాకర్ అప్ లో లబ్ధిదారులు నమోదు ఎలా చేయవలెనో విషయం వివరించితిరి. డీ.టీ ఎల్గా. చేతన్ కుమార్. సూపర్వైజర్ పి.వి.వి. రత్నం, మరియు జె.రేఖవాణి మాట్లాడుతూ పిల్లలలో పౌష్టికారలోపం ఏవిధంగా నివారించవలనో తెలిపిరి. సి.హి.ఓ., శ్రీనివాసరావు , పార్వతమ్మ మాట్లాడుతూ పిల్లలో ఊబకాయం తగ్గించి ఆరోగ్యకరమైన విషయాలు వివరించిరి. ఐ.కే.పి. ఏ.పి.యం. రేణుకా , యస్. ఆదినారాయణ. వి.ఓలు. 40 మంది, అంగన్వాడీ కార్యకర్తలు 70మంది, మదర్స్ పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్ వారి కార్యాలయం, కింగ్ జార్జ్ హాస్పిటల్,



విశాఖపట్నం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్

కే.జీ.హెచ్ పిల్లల వైద్య విభాగం కు ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ వారు , బజాజ్ ఎలాక్ట్రానిక్స్ వారు కలిసి సుమారు నాలుగు లక్షల రూపాయల విలువ కలిగిన నవజాతి శిశువుల వైద్య పరికరాలు కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ శివానాండ్ గారి ద్వారా అందజేసారు. ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్, తరపున, ఆంధ్రమెడికల్ కాలేజి పూర్వ విద్యార్థి ప్రముఖ నియోనాటలిజిస్ట్ సతీష్ గారు, మాట్లాడుతూ ఈ పరికరాలు నవజాత శిశువులకు ముఖ్యంగా వెంటిలేటర్ అవసరమైన శిశువులకు ఎంతో సహాయకారి గా ఉంటాయన్నారు ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ కార్యదర్శి నటాష గారు కే.జీ.హెచ్ పిల్లల విభాగం మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ పరికారాలు అందజేయడం జరిగిందన్నారు కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ శ్రీ శివానంద్ గారు మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఏడాది లో ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ వారు మన పిల్లల వార్డు విభాగానికి తొమ్మిది లక్షల రూపాయల పరికారాలు అందజేసారని, ఈ పరికరాలు ఎంతో విలువైనవి, అమూల్యమైనవనీ, వీటితో ఎన్నో శిశుమరణాలు నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భం గా ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ కు ముఖ్యంగా నటాష గారికి, డా సత్యవాణి గారి కి ,బజాజ్ ఎలాక్ట్రానిక్స్ వారికి, డా: సతీష్ కుమార్ గారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ హెచ్ ఓ డీ డా బీ ఎస్ చక్రవర్తి గారు , ప్రొఫెసర్ డా: రత్నకుమారి గారు , అసోసియేట్ ప్రొఫెసర్ డా సత్యకుమారి గారు, ...పాల్గొన్నారు

# గూగుల్ అభినందించిన ఉపాధ్యాయుడుకు డీఈవో సత్కారం

రావికమతం ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: గూగుల్ సంస్థ అభినందించిన ఉపాధ్యాయుడు బొడ్డు మహాలక్ష్మినాయుడు ను జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు సన్మానించారు. గురువారం జిల్లా సహిత విద్య విభాగం ఆధ్వర్యంలో చోడవరంలో ఉచిత ఉపకరణల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడివాడ హైస్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మినాయుడును డీఈవో అప్పారావు నాయుడు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ దివ్యంగా విద్యార్థులు రోజువారి కార్యక్రమాలు సులువుగా చేసుకునేందుకు గూగుల్ సంస్థ ప్రత్యేక డిజిటల్ యాప్ ను రూపొందించిందన్నారు. దీనిపై రాష్ట్రంలో అన్ని జిల్లాలలో దివ్యాంగ విద్యార్థులకు విద్యాభ్యాసం చెపుతున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు మహాలక్ష్మి నాయుడు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు వారి పరిధిలోని దివ్యాంగులకు గూగుల్ రూపొందించిన ప్రత్యేక యాప్ ఉపయోగించడం పై అవగాహన కల్పించారన్నారు ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక దివ్యాంగ విద్యార్థులు ఈ యాప్ ఉపయోగిస్తున్నట్టు గూగుల్ సంస్థ గుర్తించింది. దీనికి కారణమైన ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడును అభినందిస్తూ అవార్డును కూడ



ఇచ్చిందన్నారు. ఈ ఖ్యాతిని దక్కించుకున్న ఉపాధ్యాయుడు అనకాపల్లి జిల్లాకు చెందిన వారు అయి ఉండడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో మహాలక్ష్మి నాయుడు దివ్యాంగులకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త బి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# ఒకవైపు వలసలు... మరో వైపు విద్యుత్ ఛార్జీల బాదుడు:

## జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు




చీపురుపల్లి ఏప్రిల్ 17 మేజర్ న్యూస్: గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు నివారించాల్సిన ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల బాదుడికి సిద్ధమవుతోందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మండి పడ్డారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శాఖల వారీగా అధికారులను ప్రశ్నిస్తూ ఉపాధి హామీ అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామాలు వారిగా వలసలను నివారిస్తూ ప్రతి ఒక్కరికి పని కల్పించి ఉపాధి కూలీ అందజేయాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన జాతీయ ఉపాధి హామీ పథకం చట్టానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. సకాలంలో పనులు కల్పించలేక, బిల్లులు చెల్లించకపోవడంతో పాటు శ్రమకు తగ్గ వేతనం చెల్లించక వేతనదారులంతా వలస బాట పడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో 100 రోజుల పని కల్పనతో పాటు ప్రతి వేతనదారుడికి గిట్టుబాటు కూలీ లభించేదని ప్రస్తుత ప్రభుత్వంలో రూ.307 కూలీ కల్పిస్తామంటూ ప్రకటన చేస్తున్నప్పటికీ ఏ ఒక్కరికి రూ.100 లేదా రూ.150 కంటే రోజు కూలి అందడం లేదని ఆయన అన్నారు. చాలీచాలని కూలి డబ్బులతో గ్రామాలలో పేదలు ఏ విధంగా బతుకుతారని ఆయన ప్రశ్నించారు. కూలీలకు కనీస వేతనం కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. గతంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి పని కల్పించే విధానాన్ని కొనసాగించామన్నారు. ప్రస్తుత కూటమి పాలనలో ఉపాధి పథకంలో కూడా గ్రామాల వారీగా రాజకీయాలు చేస్తూ మేట్లను తొలగించడం సబబు కాదన్నారు. గతంలో 100 మందికి ఒక మేటు పనిచేస్తున్నప్పటికీ ప్రస్తుతానికి 50 మందికి ఒక మేట్ నియమించడానికి అవకాశం ఉన్నందున పాత మేట్లను ఎందుకు తొలగిస్తున్నారని ఆయన ఉపాధి అధికారులను ప్రశ్నించారు. కొత్తవారిని నియమించుకోండి పాతవారిని తొలగించడానికి మీ వద్ద ఏమైనా ఆదేశాలు ఉన్నాయా అంటూ ఉపాధి హామీ అధికారులను ఆయన ప్రశ్నించారు. వలసలను నివారిస్తూ గ్రామాల వారీగా పెండింగ్ పనులను ఉపాధి పథకం ద్వారా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. వేసవిలో గ్రామాల వారీగా త్రాగునీటి సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జడ్పీ చైర్మన్ ఆదేశించారు. గొల్లల ములగాం గ్రామానికి సంబంధించి నూతనంగా ఏర్పాటు చేయవలసిన కొళాయి కనెక్షన్ తో పాటు కెల్లపాలెంలో గల త్రాగునీటి సమస్యను కూడా అధికారులు పర్యవేక్షించి పరిశీలించాలన్నారు. త్రాగునీటి వసతులకు సంబంధించి ప్రభుత్వ ఆస్తులను ఎవరైనా నిర్వీర్యం చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకునే విధంగా అధికారులు చూడాలన్నారు. అదేవిధంగా గ్రామాల వారీగా త్రాగునీటి ఎద్దడి నివారణతో పాటు మూగజీవాలకు అవసరమైన నీటి తొట్టెలను కూడా నిర్మాణం చేయాలని ఆయన సూచించారు. చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వడం లేదంటూ కొంతమంది సర్పంచులు సమావేశంలో ఫిర్యాదు చేయడంతో జడ్పీ చైర్మన్ స్పందిస్తూ ప్రజాప్రతినిధులు సంప్రదించే సమయంలో సంబంధిత వైద్య సిబ్బంది, అధికారులు వారికి ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ప్రతి చిన్న కేసును కూడా రిఫరల్ పేరుతో తరలించడం సరికాదని ఆయన సూచించారు. మండలంలోని కర్లాం గ్రామంలో త్వరలో జరగనున్న గ్రామ దేవత పండగకు సంబంధించి విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్, సంబంధిత శాఖల అధికారులు పండగ ఏర్పాట్లకు సహకరించాలని జడ్పీ చైర్మన్ సూచించారు. ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో చెల్లిస్తున్న బిల్లులు సక్రమంగా రావడం లేదంటూ దీనిపైన అధికారులు దృష్టి సారించాలంటూ ఆమె కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి వలి రెడ్డి శిరీష, మండల ఉపాధ్యక్షురాలు కరిమజ్జి వెంకటమ్మ, డి ఎల్ డి వో హేమ్ సుందర్రావు, ఎంపీడీవో ఇప్పలవలస సురేష్, ఎమ్మార్వో ఎన్ రాజారావు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు

## ఓటర్లు తమ ధరఖాస్తు

# స్థితిని తెలుసుకోవచ్చు

### జిల్లాలో ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 15,68,048

### జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి



విజయనగరం బ్యూరో, ఏప్రెల్ 17 , మేజర్ న్యూస్ : ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణ, ఇతర క్లెయిములకు సంబంధించిన అంశాలపై చేసిన ధరఖాస్తుల స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొనే అవకాశాన్ని భారత ఎన్నికల కమిషన్ కల్పించిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. సీఈఓఆంధ్రా.ఎన్ఐసి.ఇన వెబ్‌సైట్‌లో వివరాలు ఉంటాయని చెప్పారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ తమ ఛాంబర్‌లో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెలలో వచ్చిన క్లెయిములు, వాటి స్థితిగతులను వివరించారు. జిల్లాలో సవరణ అనంతరం జనవరి 6న ప్రచురించిన ఓటర్ల జాబితా ప్రకారం 15,68,048 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. నియోజకవర్గాలవారీగా ఓటర్ల జాబితాను వివరించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, ఓటర్ల రేషనలైజేషన్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు. దీనికోసం ముందుగానే ఆయా పార్టీలు తమ ఏజెంట్ల ద్వారా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, వివరాలను సేకరించి సన్నద్ధంగా ఉంటే ప్రక్రియను సులువుగా పూర్తి చేయవచ్చునని డిఆర్ఓ సూచించారు ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటిండెంట్ భాస్కర్రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుంచి కుటుంబరావు, వైకాపా నుంచి శ్రీనివాసరెడ్డి, భాజాపా నుంచి అప్పారావు, బిఎస్పి నుంచి సోములు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే

# విద్యార్థుల నమోదుకు కృషి చేయాలి

### -డిప్యూటీ డీఈవో మోహనరావు



రామభద్రపురం, ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని డిప్యూటీ డీఈవో మోహనరావు కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులను నమోదు చేసుకోవడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలు తదితర వాటిని గ్రామాల్లోని విద్యార్థుల ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పనితీరు, అర్హతలను వివరించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఈఏపీ అనే కొత్తయాప్ ప్రారంభిం చిందని విద్యార్థుల, ఉపాధ్యాయుల వివరాలతోపాటు అనేక పాలనాంశాలు ఇందులో పొందుపరిచామన్నారు. ప్రజల భాగస్వామ్యం, దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలాగే మండలంలో ఉన్న కేజీబీవీ మోడల్ పాఠశాలలు వంటి నూతన పాఠశాలల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ వేసవికాలంలో నిర్వహించే ప్రత్యేక విద్యా కార్య క్రమాలకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని, వివరాలు ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈవోలు తిరుమల ప్రసాద్, పెంటయ్య పాల్గొన్

## నిరభ్యన్తర పోరంబోకు భూమిలో ఇళ్లు కట్టుకున్న పేదలకు ఇళ్లపట్టాలకై దరఖాస్తు ఆహ్వానం



లక్కవరపుకోట ఏప్రిల్ ) మండలములో అన్ని గ్రామాలలో ఎవరైతే నిజమైన పేదలు ఆయా గ్రామాలలో ఎవరైతే నిరభ్యన్తర ఫోరమ్ బోకు భూములలో ఇల్లు కట్టుకుని జీవిస్తున్నారో వారి భూములను ప్రభుత్వ జి ఓ ఎం ఎస్ నెంబర్ 30 ప్రకారము రెగ్యులర్ చేసి అర్హత వున్నవారికి పట్టాలు ఇవ్వడం జరుగుతుంది అని ఎల్ కోట తహసీల్దార్ ప్రసాద రావు తెలిపారు గురువారం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు వి ఆర్ ఓ లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం ఎటువంటి నివాస స్థలాలను రెగ్యులర్ చేయనుందో వివరాలు తెలియజేసారు 150 గజాలలోపు పక్కా ఇల్లు లేదా రేకుల షెడ్ లేదా పక్కా ఇల్లు నిర్మించుకున్న వారికీ ఎటువంటి రెజిస్ట్రేషన్ రుసుము లేకుండా పట్టా ఇస్తాము అని బి పీ ఎల్ కుటుంబానికి చెంది నెల ఆదాయం 10 వేలు లోపు వున్నవారికి ఆయా కుటుంబాలలో ప్రభుత్వ వుద్యోగస్తులు లేని వారికీ స్వంత నాల్గు చక్రాల వాహనాలు (టాక్సీ బోర్డ్ మినహాయింపు )లేని వారు అర్హులు అని ఆయా గ్రామల్లో 2019 ఏడాదికి ముందు నుంచి ప్రభుత్వ పోరంబోకు భూములలో 150 నుంచి నుంచి 450 గజాల నిరభ్యంతర ఫోరమ్ బోకు స్థలాలను ప్రభుత్వ రిజిస్ట్రేషన్ నిబంధనలు అనుసరించి రెగ్యులర్ చేసి పట్టా ఇస్తామని తహసీల్దార్ తెలిపారు అర్హత వున్నా పేదవారు దరకాస్తు చేసుకునేలా ప్రిత్సహించాలని వి ఆర్ ఓ లకు సూచించారు ఈ సమావేశం లో డి టి రమేష్ ఆర్ ఐ సన్యాసిరావు వి ఆర్ ఓ లు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదంపై హర్షం వ్యక్తం మాదిగ దళిత నాయకులు:



బొబ్బిలి ఏప్రిల్ 16: మేజర్ న్యూస్:బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాదిగ దళిత సీనియర్ టీడీపీ నాయకులు గురువారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేశారు.దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు రుజువు చేశారని అన్నారు. దళితులు, గిరిజనులను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యుల్డ్ తెగలుగా గుర్తించి సమాన అవకాశాలను అందిచే లక్ష్యంతో రాజ్యాంగం ఆర్టికల్ 16(4)తో రిజర్వేషన్లు తీసుకొచ్చిందని అన్నారు.ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో వర్గీకరణ ఉద్యమం ఉప్పెనలా సాగడంతో షెడ్యూల్డ్ కులాల మధ్య నెలకొన్న సామాజిక అసమానతలను అధ్యయనం చేసేందుకు 1996 సెప్టెంబర్ 10న రామచంద్రరాజు కమిషన్ ను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ?1997 మే లో ఈ కమిషన్ తన నివేదికను సమర్పించిందని తెలిపారునాటి ప్రభుత్వ జీవో ను వ్యతిరేకిస్తూ మా సోదరులు (మాల మహానాడు) హై కోర్టులో కేసు వేయడంతో హై కోర్టు నిలుపుదల చేస్తూ తీర్పు ఇచ్చిందని అన్నారు.ఎన్నో ఏళ్ళ ఈ కలను ఆమోదించిన కూటమి ప్రభుత్వానికి, లిముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, గౌరవ ఉప-ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి, బొబ్బిలి నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)లికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో శ్రీ బొద్దాన అప్పారావు గారు, శ్రీ రిజేటి బుజ్జి గారు, శ్రీ కాగాన సునీల్ గారు, శ్రీ అలజంగి గోపి గారు పాల్గొన్నారు.!!

## పూడి వీధి యూత్ ఆధ్వర్యంలో
# మహా రక్త దాన కార్యక్రమం.




రామభద్రపురం. మేజరు. న్యూస్ )ఏప్రిల్ 17. స్థానిక పూడివీధి పాఠశాలలో పూడి సత్యనారాయణ జ్ఞాపకార్థం సందర్భంగా గురువారంవందే భారత్ బ్లడ్ సెంటర్ వారిచే మహా రక్తదాన కార్యక్రమం పూడి వీధి యూత్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి చింతల రామకృష్ణ హాజరై ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం యువకులలో ఉత్తేజం కలిగిందన్నారు. యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటుకు ముందుండడం, ఎంత గర్వకారణమన్నారు. ఈ రక్తాన్ని శిబిరంలో 79 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు,తాసిల్దార్ ఆకుల సులోచన రాణి, ఎంపీడీవో రత్నం, ఎస్సై వెలమల ప్రసాద్, ఎంఈఓ తిరుమల ప్రసాద్, పూడి వీధి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ విజయ




అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో భాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కేసుల ధర్యాప్తు పూర్తిచేసి నిర్ధేశించిన సమయంలోపు చార్జిషీటు ధాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. దర్యాప్తులో పూర్తి ఆధారాలు సేకరించి సకాలంలో ఛార్జిషీటు ఫైల్ చేయాలన్నారు. రానున్న సమావేశం నాటికి నిర్ధేశించిన సమయంలోపు ఛార్జిషీటు ధాఖలు చేయని ఏ ఒక్క కేసు పెండింగ్ లో ఉండ కూడదన్నారు, కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్ లకు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మెలగాలని పోలీస్ అధికారులకు సూచించారు . ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి రాయితీ రుణాలు సత్వరమే అందించడం జరుగుతోందని, వారికి మంజూరైన యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకు తప్పనిసరిగా ఒకసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు విన్నవించిన సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2025 జనవరి నెల నుంచి మార్చి నెల వరకు 25 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయాయ్యని. ఇందులో 23 కేసులకు సంబంధించి రూ. 34.25 లక్షలు పరిహారం మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన 3 కేసులకు సంబందించి పరిహారం మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నమ్మన్నారు. నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్లు వేసి బాధితులకు సత్వరమె న్యాయం జరిగేలా చూస్తామన్నారు. జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు సూచించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు .ఈ సమావేశంలో డి ఆర్ ఓ వై సత్యన్నారాయణ రావు, అనకపల్లి, నర్సీపట్నం ఆర్డీఓలు షేక్ అయిషా, వి వి రమణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి శిరీషా రాణి, ఇతర జిల్లా అధికారులు, డీఎస్పీ లు, కమిటీ సభ్యులు ఆర్ మధు బాబు, గంగాధర్ మరియమ్మ, బి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తోనే ఆరోగ్యం
# తహసీల్దారు సులోచన రాణి .



రామభద్రపురం మేజర్ న్యూస్. మండల కేంద్రం లో బాడింగి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో రామభద్రపురం సెంటర్ లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ . రాజ్య లక్ష్మి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ పై నిర్వహించినట్లు సూపర్ వైజర్స్ కృష్ణ కుమారి తహసీల్దారు సులోచన రాణి మాటలు ఆడుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం తోనే పిల్లలు కి, గర్భిణీ లకి మంచి ఆరోగ్యం అని తెలిపారు. 1000 రోజులు పిల్లలు సంరక్షణ ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు కి అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందిస్తున్న సేవలు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిహారం పై అవగాహనా కల్పించారు బాలింతలకి, 7నెలలు నుండి 3 సంవత్సరాల పిల్లలు , 3 సంవత్సరాలనుండి 6 సంవత్సరాలవరకు గల పిల్లలు అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికహారం అందించినట్లు తెలిపారు. పిల్లలు కి వయస్సు కి తగ్గ బరువు, ఎత్తు ఉండాలని, ప్రతీ నెలా బరువులు, ఎత్తులు చూసి గ్రోత్ చార్ట్ లో నమోదు చేస్తామని, %బూావీ, హీూవీ%, అండర్ వెయిట్ ఉన్న పిల్లలు ని గుర్తించి జిల్లాలో రెహబిలిటేషన్ సెంటర్ కి రిఫర్రల్ చేస్తామని తెలిపారు. పి ఓ రాజ్య లక్ష్మి మాట్లాడుతూ పిల్లలు లో ఉబకాయం తగ్గించడానికి ఆరోగ్య కరమైన జీవన శై లి, అలవాట్లు చేస్తే శరీరక, మానసిక పెరుగుదల ఉంటుందని తెలిపారు. అనంతరం పౌష్టికాహర స్టాల్ ఏర్పాటు చేసి గర్భిణీ లకు సీమంతం చేశారు . ఈ కార్యక్రమం లో మ్ ఈ ఓ 2 పెంటయ్య , , . , క్లస్టర్ అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## డార్జిలింగ్ లో ఎంపీ సి.ఎం రమేష్ అధ్యక్షతన రైల్వే స్టాండింగ్ కమిటీ స్టడీ విజిట్




అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:

రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్టడీ విజిట్ గురువారం డార్జిలింగ్ లో ఈశాన్య సరిహద్దు రైల్వే ఐ ఆర్ సి టి సి మరియు ఐ ఆర్ సి ఓ ఎన్ సమక్షంలో రైల్వే బోర్డు కమిటీ సభ్యులు మరియు రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించినట్లు స్థానిక ఎంపీ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు..ఈ సందర్భంగా స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీ.ఎం రమేష్ మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్టులు పర్యవేక్షణ మరియు సమన్వయం కోసం కమిటీ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది అని పేర్కొన్నారు.కమిటీ సభ్యులు తో సమావేశానంతరం రైల్వే పనితీరును మెరుగుపరచడానికి పలుమార్గాలను కమిటీ సభ్యులు మరియు ఉన్నత అధికారుల నుంచి స్వీకరించి నివేదిక తయారు చేసి రైల్వే మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేస్తామని తెలియజేశారు.

## సి సి రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజిఆర్ .



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 17:మారుమూల గ్రామాలు అభివృద్ధే ద్యేయంగా పనిచేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం నేడు పాతపట్నం మండలం,గంగువాడ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 10 లక్షల రూపాయిల నిధులతో పూర్తి చేసిన సి.సి రోడ్డును ప్రారంభించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు%ఎ%ఈ కార్యక్రమంలో అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గున్నారు.

## ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ యువత వినియోగించుకోవాలి



అనకాపల్లి ప్రతినిధి,ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ కార్పోరేట్ అఫ్ఫైర్స్ అధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పి ఎమ్ ఐ ఎస్) ను అనకాపల్లి జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ పిలుపు నిచ్చారు. గత సంవత్సర బడ్జెట్ సమావేశాలలో ప్రకటించిన (పి ఎమ్ ఐ ఎస్) ద్వారా కార్పోరేట్ వాతావరణంలో ప్రముఖ కంపెనీల అధ్వర్యంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించే లక్ష్యంగా పెట్టుకుంది. 21-24 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత కోసం 1.25 లక్షల ఇంటర్న్‌షిప్‌లను అందించాలనే లక్ష్యంతో 'పైలట్ ప్రాజెక్ట్' ప్రారంభమైంది. పథకం యొక్క వివరాలు పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేకమైన యాప్ డౌన్లోడ్ చేసుకుని యువత తమ పేరును నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రక్రియ 22 ఏప్రిల్ 2025 వరకు కొనసాగుతుంది. ఈ ఇంటర్న్‌షిప్ కు ఎంపికైన ప్రతి ఒక్కరికీ నెలవారీ భత్యంగా 5000 రూపాయలు, వన్-టైమ్ గ్రాంట్‌గా రూ.6000 లతో పాటు, బీమా కవరేజీ కూడా అందించబడుతుంది. వికసిత్ భారత్ లో భాగంగా ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో ఈ పథక లక్ష్యం. కనుక అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం లోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీ బంగారు భవిష్యత్తుకు బాటను సుగమం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాని, అనకాపల్లి జిల్లా లోని సంబంధిత శాఖ అధికారులు కూడా ఈ పథకంపై జిల్లాలోని యువతకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నానని, ఎంపీ సి.ఎం. రమేష్ తెలిపారు.

## ఆలివ్ రిడ్లీ తాబేళ్ల సంరక్షణపై మండల స్థాయి చిత్రలేఖన పోటీలు.

పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 17:ఆలివ్ రిడ్లీ సముద్ర తాబేళ్ళ సంరక్షణ అంశంపై మండల స్థాయి చిత్రలేఖన పోటీలు మండలకేంద్రంలో ఈ దినం నిర్వహించడం జరిగింది. ఈ చిత్రలేఖన పోటీలలో మండలం లోని వివిధ ఉన్నత పాఠశాలలో నుండి 32 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు నిలిచిన విద్యార్థులు జరుగు జిల్లాస్థాయి పోటీలకు ఎల్ సుకీర్తి, 9వ తరగతి గవర్నమెంట్ హై స్కూల్ పాతపట్నం మరియు ఎల్ చాందిని, ఏడవ తరగతి జడ్పీ హైస్కూల్ రొంపివలస వరుసగా ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించి జిల్లా స్తాయి కి అర్హత సాధించారు.విజేతలకు మండల విద్యాశాఖ అధికారి తిరుమల రావు బహుమతులు అందించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిహెచ్ తిరుమల రావు, రొంపి వలస జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కుమార్ స్వామి, ఉపాధ్యాయులు అప్పలరాజు, నల్ల తారక రామారావు, డి శ్రీనివాసరావు సిఆర్పిలు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ ఆమోదానికి టిడిపి దళిత నాయకులమంతా కట్టుబడి ఉంటాం

### టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ.




పాయకరావుపేట, ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ :
రాష్ట్రంలోని దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రుజువు చేశారని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై విలియం కేరీ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విధి విధానాలకు అనుగుణంగా తమ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళితులకు సమ న్యాయం చేసే విధంగా సముచిత నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలోని దళితులంతా కట్టుబడి ఉంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేసే డి ఎస్ సి నోటిఫికేషన్ ద్వారా దళితులందరికీ రిజర్వేషన్ ఫలాలు అందేవిధంగా ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విలియం కేరీ తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంపల చినరాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితులను ప్రయోజకులను చేసేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సమయంలో రాష్ట్రంలోని దళితులంతా ఐకమత్యంతో మెలగి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏడిద సురేష్ , పార్టీ సీనియర్ నాయకులు గంపల సుబ్బారావు, సలికె చిన వెంకటరమణ, బోడపాటి శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్, ఇందుగపల్లి తాతబ్బాయి, సలికె గోవిందరావు, శీకోలు కొండబాబు, ఎమ్మిలి దుర్గ ప్రసాద్, బంగారి లక్ష్మణ్, కూండ్రపు రాజు, కుంచె ప్రసాద్, గంపల రాంబాబు, బొడ్డపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం
# ఆరోగ్య పోషణ పై అవగాహన.



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 17:పాతపట్నం మండలంలోని మెట్టిపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ఆరోగ్య పోషణ కార్యక్రమాల్లో విభాగంగా ఫార్మర్ న్యూట్రిషన్ స్కూల్ నిర్వహించడం జరిగింది. గ్రామములో ఉన్నటువంటి రైతులు, మహిళలు కి ఆహార వైవిధ్యత గురించి వివరించి వారు తినే రోజు వారి ఆహారం లో కనీసం 5 బి 7 రకాలు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యం గా ఉంటారని వివరించడం జరిగింది. ఇంటికి కావలసిన కూరగాయలు ఆకుకూరలు వారి ఇంటి వద్ద పండించుకోవాలని సూచించడం జరిగింది. పెరటి తోట నుండి పండించుకున్న ఆహార పదార్థాలు తో వాళ్లకి కిచిడీ తయారు చేసుకోవడం నేర్పించడం జరిగింది. స్కూల్ పిల్లలతో, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులతో పరిసరాల పరిశుభ్రత, చిరుధాన్యాల ప్రాముఖ్యత, పెరటి తోటల ప్రాముఖ్యత గురించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ నుండి ఆరోగ్య పోషణ విభాగంలో ఎన్ ఎఫ్ఏ (యోగిత), హెచ్ ఎన్ ఎస్ ఆర్ (పి రాజేశ్వరి), హెచ్ ఎన్ ఎన్ ఎఫ్ ఎఫ్ (రేణుక), కమ్యూనికేషన్ (శ్రావ్య, ఐసిర్పి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో దళితులకు మేలు-నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్



నక్కపల్లి :ఎస్సీ కులాల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో దళిత నాయకులు సమావేశమై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేసారు.ఈ సందర్భంగా మండల ఎస్సి సెల్ కన్వీనర్ ఏడిద సత్యనారాయణ,కాండ్రకోట రాజారావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియచేసారు.దళితుల పట్ల సీఎం చంద్రబాబుకి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని,ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ విజయానికి హోం మంత్రి అనితమ్మ,మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో దళితులు ఐక్యతతో కష్టపడి పనిచేసి రుణం తీర్చికుంటామన్నారు.ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్ ను రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ఎస్సీ నాయకులతో కలిసి ఆయన హర్షం వ్యక్తం చేశారు.షెడ్యూల్డ్ కులాల్లోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాలు,వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.ఇందుకు సంబంధించి గతంలో నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక,సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్స్ ను సిద్ధం చేసారని తెలిపారు.ఈ వర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు ఆయన తెలిపారు.గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం,గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు.విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.ఎస్సీ ఉపకులాల ఏకీకృత,సమానమైన పురోగతి కోసం ఎస్సీ వర్గీకరణ ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలరని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వై.లోవరాజు,పి.లోవరాజు,డి.లోవరాజు,పి.ఈశ్వరావు,ఆర్.నూకరాజు,వి.రాజేష్,టి.నాని,వి బందేరావు,సి హెచ్ జి రాజు,పి.సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ సర్వేపల్లి
# రాధాకృష్ణన్ 50వ వర్ధంతి.



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 17:భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ 50 వర్ధంతి కార్యక్రమం, జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుల అవార్డు గ్రహీత దోకిపర్తి షణ్ముఖరావు12వ వర్ధంతి కార్యక్రమం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెంబూరు లో ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాథం అధ్యక్షతన, పాతపట్నంకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ గ్రేడ్ వన్ తెలుగు పండితులు బందన శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ-డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప ఉపాధ్యాయుడు, రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, పండితుడు, వక్త .ఆయన భారతీయ విద్య, రాజకీయాలపై తనదైన ముద్రవేశారు. ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా , ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా, వివిధ విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్ గా ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. రామరాజు మాట్లాడుతూ-షణ్ముఖ రావుఆంగ్ల ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు.పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఆంగ్ల ప్రతిభ పరీక్షలో విజేతలకు ట్రస్ట్ తరపున జ్ఞాపికలు ప్రదానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి .మల్లేసు, జి .భాస్కర్ రావు , ఎస్. రామారావు,పి. రామస్వామి, వై. శ్రీదేవి, ఎన్. మన్మధరావు, బి. మాధవరావు, పి .ఇందిరా, జి. సోమేశ్వరరావు, డి. లక్ష్మీనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వారికి ఇవ్వరాదనిసొంత నిధులతోనే అభివృద్ధి చేయాలి



విశాఖపట్నం ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:
హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలని వేలాది మంది కార్మికుల సంతకాలతో కూడిన మెమొరండం పోర్ట్ చైర్మన్ కి ఇవ్వడం జరిగిందిఈరోజు(గురువారం) విశాఖపట్నం పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ కు సంబంధించిబీ హాస్పటల్ ను ప్రైవేటు వారికి ఇవ్వరాదనిసొంత నిధులతోనే అభివృద్ధి చేయాలని,నిపుణులైన డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని,టెండర్లు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో పోర్ట్ అండ్ డాక్ కార్మికులు, ఉద్యోగులు, పెన్షనర్ల, ఫ్యామిలీ పెన్షనర్లు నుండి తెలుగులో పోర్టు చైర్మన్ గారి పేర వేలాది సంతకాల సేకరణ చేసి పోర్టు చైర్మన్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగిందిదీనిపై పోర్టు చైర్మన్ గారు సానుకూలంగా స్పందిస్తూ మీరు సంతకాలు సేకరణ చేసి ఇచ్చిన మెమొరాండం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, తాత్కాలికంగా నిపుణులైన డాక్టర్లను నియమించడానికి, సాధ్యమైనంత వరకు అందరికీ న్యాయం చేయడానికి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే, షిప్పింగ్ అండ్ వాటర్ వేస్ కార్యదర్శి పేర ఆంగ్లంలో వేలాది సంతకాలు సేకరణ చేసిన మరో సెట్ పోర్టు షిప్పింగ్ అండ్ వాటర్ వేస్, ప్రభుత్వ కార్యదర్శి గారికి కొరియర్ ద్వారా పంపించడం జరిగింది. యునైటెడ్ పోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కామ్రేడ్ వి ఎస్ పద్మనాభ రాజు, జనరల్ సెక్రెటరీ కె సత్యనారాయణబీ వర్కింగ్ ప్రెసిడెంట్ చట్టి త్రినాథ రావవీడిఎల్బి %ఈ% డాక్ వర్కర్స్ యూనియన్, ప్రెసిడెంట్ జక్కాన సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ, బి లక్ష్మణరావు తదితరులు కలిసి చైర్మన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# ప్రేమ పేరుతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు...

**ఫోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని యువతకు సూచన, స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్టుగా పెట్టేందుకు యోచన**

విశాఖపట్టణం, ఏప్రిల్ 17 : తెలిసీ తెలియని వయసులో ప్రేమ ఉచ్చులో పడి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని, లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దాని సాధన కోసం నిరంతరం శ్రమించాలని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత హితవు పలికారు. ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని, ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పోక్సో కేసుల్లో 60 శాతం మంది 18–20 ఏళ్ల లోపు వారే ఉండటం శోచనీయమని పేర్కొన్నారు. విశాఖపట్టణంలో ఉడా చిల్డ్రన్ ఎరీనా వేదికగా విశాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "మహిళా రక్షణకు కలిసికట్టుగా" అనే రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించిన





హెూం మంత్రి యువతను ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళ రక్షణకు కలిసికట్టుగా అనే కార్యక్రమానికి విశాఖ నుంచి శ్రీకారం చుట్టామని, మహిళల రక్షణకు, ధైర్యానికి ఇదొక చక్కని వేదిక అవుతుందని మంత్రి పేర్కొన్నారు. యువత వంద సంవత్సరాల జీవితం కోసం ఆలోచించాలని, లక్ష్యాలను నిర్దేశించుకొని సాధన కోసం తపించాలని సూచించారు. ఇతర భ్రమల్లో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు చేసుకోవాన్నారు. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలని సూచించారు. ఫోక్సో కేసుల్లో 60 శాతం మంది నిందితులు 18–20 సంవత్సరాలు లోపే వారే ఉండటం బాధాకరమని, ఇటీవల సెంట్రల్ జైల్ తనిఖీలో గంజాయి కేసుల్లో వచ్చిన వారిలో చాలా మంది చిన్నవయసు వారే ఉన్నారని ఈ సందర్బంగా మంత్రి గుర్తు చేశారు. చట్టాలపై అవగాహన లేకపోవటం వల్లనే ఇదంతా జరుగుతుందని, పోక్సో, ఇతర చట్టాలపై యువతకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గంజాయి యువత భవిష్యత్ ను నాశనం చేస్తుందని, దానికి యువత దూరంగా ఉండాలని సూచించారు.ఏయూలో చదవటం అదృష్టంగా భావించాలి..ఏయూలాంటి విద్యా సంస్థలో చదవటం అదృష్టంగా భావించాలని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి విద్యా వ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపడుతున్నామని, దానిలో భాగంగా రాజకీయాలకు అతీతంగా వీసీని నియమించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎవరినీ హౌస్ అరెస్టులు చేయలేదని గుర్తు చేశారు. తిరుపతిలో ఎవరిని నిర్బంధించలేదని సమావేశంలో భాగంగా పేర్కొన్నారువిశాఖ సీపీ శంఖబ్రత బాగ్చీ, ఏయూ వీసీ రాజశేఖర్ యువతకు పలు అంశాలపై ఉపదేశం చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, ఇతర విద్యా సంస్థల విద్యార్థులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఖర్చులకు డబ్బుల కోసం తల్లిదండ్రులపై కుమారుడు హత్యాయత్నం.

అనకాపల్లి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: జులాయిగా తిరిగే కుమారుడు తన ఖర్చుల కోసం తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వలేదని హత్యాయత్నంకు తెగబడిన ఘటన అనకాపల్లి పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని గాంధీనగరం అంజయ్య కాలనీలో నివాసం వుంటున్న యిల్లపు నూకేశ్వర రావు, యిల్లపు లక్ష్మి దంపతుల చిన్న కుమారుడైన యిల్లపు ప్రతాప్ సాయి ఉరప్ ప్రతాప్ (28) గత పది సం., రాల నుండి చదువు మానేసి ఎటువంటి పని లేకుండా ఇంటి దగ్గర ఖాళీగా వుంటూ, తన స్నేహితులతో జల్సాలకి అలవాటై, తన ఖర్చుల నిమిత్తం డబ్బుల కోసం, తల్లిదండ్రులతో గొడవలు పడుతూ ఎల్లప్పుడు వేదిస్తూ ఉండేవాడు. ఎప్పటిలాగే బుధవారం ఉదయం 08.30 గంటలకి టిఫిన్ కోసమై తనకు డబ్బులు ఇవ్వాలంటూ తల్లిదండ్రులతో గొడవపడ్డాడు. వారిని కడతేర్చి, అడ్డు తొలగించుకొంటే, స్వేచ్ఛగా, ఆస్తులును అనుభవించవచ్చు అనే దురుద్దేశంతో ఇంటిలో వున్న ఐరన్ రాడ్డుతో తన తల్లిదండ్రులను చంపడానికి దాడి చేసాడు. తల్లిదండ్రులు కేకలు వేయడంతో ఇరుగు పొరుగు వారి రాకను చూసి, అక్కడ నుండి ప్రతాప్ పరారయ్యాడు. జరిగిన విషయమై యిల్లపు లక్ష్మి ఫిర్యాదు చేయగా అనకాపల్లి టౌన్ సీఐ టీ.వీ.విజయకుమార్ కేసు నమోదు చేసి ఎస్ఐ ఈశ్వరరావుకు దర్యాప్తు బాధ్యతను అప్పగించారు. దర్యాప్తులో బాగంగా సదరు హత్య ప్రయత్నం చేసిన యిల్లపు ప్రతాప్ సాయిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ కి తరలించినట్లు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## హనుమాన్ శోభాయాత్ర హారతికు శారదా ఘాట్ సిద్ధం చేయండి.

అనకాపల్లి, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు సుంకర మెట్ట సత్యనారాయణ స్వామి దేవాలయం జంక్షన్ నుండి కొత్తూరు జంక్షన్ వద్ద హనుమాన్ దేవాలయం వరకు వేల సంఖ్యలో హిందువులు జైశ్రీరామ్ అనే నామస్మరణతో అనకాపల్లి జిల్లా నలుమూలల నుంచి ఈ యాత్రలో పాల్గొని ఆరు గంటలకి శారదా నది వద్ద గల వినాయక ఘాట్ వద్ద నుంచి హనుమాన్ హారతితో ఈ కార్యక్రమం ముగుస్తుందని కావున ఫోర్ రోడ్ జంక్షన్ (నెహ్రూ చౌక్) దగ్గర నుంచి శారదా నది వద్ద ఉన్న వినాయక ఘాట్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, చక్కగా బ్లీచింగ్ తో ఆ ప్రాంతాలన్నీ ఎంతో శుభ్రంగా ఉండాలని, అతి ముఖ్యంగా వినాయక ఘాట్ పూర్తిగా శుభ్రం చేయాలని, శారదా నది ఒడ్డు ప్రాంతంలో ఆ చివర నుంచి ఈ చివరి వరకు నదిలో మట్టిని, చెత్తను ఆ ప్రాంతమంతా మూడు అడుగుల లోపు ఎంతో ప్రశాంతంగా నీరు కనపడే విధముగా ఏర్పాటు చేయాలని, శారదా నది వద్ద వినాయక ఘాట్ ప్రాంతాలను శుభ్రం చేసి హనుమాన్ హారతికి వేల సంఖ్యలో భక్తులు వచ్చి పాల్గొనే విధంగా ఏర్పాట్లు చూడాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్రీయ స్వయంసేవక్, వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ, బజరంగ్ దళ్ హిందూ సంస్థల ప్రతినిధులు ఆడారి కుమారస్వామి, మాఊరి జెపి కొండలరావు, హనుమాన్ శోభాయాత్ర ప్రతినిధుల ఆధ్వర్యంలో జీవీఎంసీ సూపరింటిండెంట్ కూండ్రపు రమణకు వినతి పత్రాన్ని అందజేసారు. దీనిపై స్పందించిన సూపరింటిండెంట్రమణ తక్షణమే శానిటరీ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని, ఏ ఆటంకం లేకుండా పనులు పూర్తి చేస్తామని, జోనల్ కమిషనర్ కూడా ఈ సమాచారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.



అక్కడి నుంచి వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి జోనల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి విషయాన్ని పూర్తిగా తెలియపరిచారు. హనుమాన్ శోభాయాత్ర అనంతరం శారదా నది వినాయక ఘాట్ ప్రాంతం నుంచి హనుమాన్ హారతి కార్యక్రమంలో సుమారు 5000 మంది పాల్గొంటారని, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ తో ఆధ్యాత్మిక నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి, మాఊరి జె.పి.కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సంస్థల నేతలు పూజ్యం నాగబాబు విహెచ్పీ, అంతర్వేది బాబు ఆడారి రాజు వీహెచ్పి, కరణం నూకు నాయుడు, కర్రీ లీలా నాయుడు, రేబాక మధు, ఏ నాగేశ్వరావు, కర్రీ భరత్, కొణతాల హరినాథ్ బాబు, పెంటకోట వరప్రసాద్, పి సోమశేఖర్ పట్నాయక్ తదితర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బి.ఎన్ రోడ్డు గొంతులపై వైసీపీ వినుత రీతిలో నిరసన

బుచ్చయ్యపేట, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్ :- మండలంలో గురువారం వడ్డాది జంక్షన్లో రోడ్లు గుంతలు పడిపోవడంతో రోడ్లు మరమ్మతులు చేసి కొత్త రోడ్లు వేయాలని వడ్డాది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు దొండ నారాయణమూర్తి ఆధ్వర్యంలో ధర్నా చేసి వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వడ్డాది భీమునిపట్నం రోడ్డు ఈ రోడ్డుపై సుమారు 60 గ్రామాల నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని విశాఖపట్నం నర్సీపట్నం పాడేరు ఈ రోడ్డుపైనే ప్రధాన రహదారిగా ప్రజలు వాహనదారులు ప్రయాణం సాగిస్తున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడి



దాదాపు 11 నెలలు కావస్తుందని ఇప్పటికీ కూడా రోడ్లు బాగు చేయలేదని రగదారులు చాలా అధ్వానంగా ఉన్నాయని ఈ రోడ్లపై రాకపోకలు సాగించినందుకు ప్రయాణికులు చాలా ఇబ్బంది గురవుతున్నారని ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నయని ఇన్ని జరుగుతున్న సరే రోడ్లు బాగు చేయడంలో ప్రభుత్వం పూర్తి విఫ్లమైందని ఈ రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం నిమ్మకి నీరు ఎత్తినట్టు వ్యవహా వివరించడం దుర్మార్గమని ఈ ఈ రోడ్లపై గోతులు కాదు నూతులు మారాయని వర్షం పడితే ఈ రోడ్లు చెరువులు నదులు తలపిస్తున్నాయని రోడ్లు ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది దృష్టియా వడ్డాది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ ధర్నా చేపట్టిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ప్రజల గొంతుకు గా ఉంటుందని తక్షణమే రోడ్లు పై గుంతలు పూడ్చి కొత్త రోడ్లు వెయ్యాలని లేనిపక్షంలో ప్రజలు పక్షాన పోరాడుతామని తక్షణమే రోడ్లు మరమ్మ చేయకపోతే విడతల వారిగా ఆందోళన చేపడుతామని అలాగే వడ్డాది. విజయరామరాజుపేట వంతెన లు నిర్మించాలని గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వడ్డాది వంతెన కూలిపోయిన మూడు నెలల్లో కోటి పది లక్షలతో డైవర్షన్ వంతెన నిర్మించమని. వడ్డాది జంక్షన్ లో వర్షం



పడితే డ్రైనేజీ వ్యవస్థ లేక నీరు నిలిచిపోతే 90 లక్షలతో రోడ్డు ఎత్తి చేసి జంక్షన్ ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి నిర్మించి 40 సంవత్సరాల డ్రైనేజీ సమస్యను పరిష్కరించామని దొండ నారాయణ మూర్తి తెలిపారు అనంతరం రోడ్డుపై వలవేసి చాపలు పట్టారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి మాజీ డిసిసిబి డైరెక్టర్ కోవెల జనార్దన్ రావు ఎంపీటీసీ సభ్యుడు కోరుకొండ రమణ వార్డు సభ్యులు గుమ్మిడి ప్రసాద్ అడప వరహాలు బాబు భూపాసన మురళి స్కూల్ కమిటీ చైర్మన్ తురాయి మనోహర్ నాయకులు. చింతల శంకర్రావు. అధత్రావు రాజా. సుంకర నాగేష్ రావు. బొబ్బరి నానాజీ ప్రగతి శ్రీనివాసరావు కళాసి సంఘం సభ్యులు వర్తక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు